RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 22 Issue No. 02 Monthly February 2025 ISSN No. 2456-4702 Rs. : 15/-



## వట్టికోట ఆళ్వారుస్వామి


MALINENI LAKSHMAIAH
WOMENS ENGINEERING COLLEGE
Dr. Malinenei Perumallu
Chairman
Pulladigunta, Vatticherukuru, Prakasam - 522017, Andhra Pradesh, India.


Dr. Kanna Master
Director
KANNA EDUCATIONAL INSTITUTIONS
Railpet, GUNTUR.


Mrs. Kavitha
Secretary & Correspondent
THE BRIGADE EM HIGH SCHOOL
BRIGADE
MACHILIPATNAM

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# భావవీణ

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)



# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522 034.
Mail : bhavaveena2024@gmail.com
Cell : 99499 29674, 79890 88274.

**BHAVAVEENA**
(MONTHLY MAGAZINE)
Journal - Arts, Literature, Culture and Language Study

ISSN No. : 2456-4702
RNI No. : APTEL/2003/12253

| | | |
|---|---|---|
| ముద్రణ | : | **ఫిబ్రవరి - 2025** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | **రూ. 15/-** |
| కాపీలకు | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్ గుంటూరు జిల్లా, సెల్ : 94 94 660 509.** |




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

***Founder :***
Kolla Sri Krishnarao (Late)

***E-mail :***
bhavaveena2024@gmail.com

7989781963
9949929674
7989088274

# 135-14-716, Dwaraka Nagar,
12th Lane, Nagaralu, Guntur - 522034.

**Vol. 22 - Issue. 02 - February 2025 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**



## EDITORIAL BOARD

*Honourable Editor*
**Dr. PITTA SANTHI**
*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),Ph.D.*

*Chief Editor*
**Dr. PAYARDA NAGAIAH**
*M.A.(Tel), M.A(Pol-Sci).,M.Ed.,Ph.D.*
# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

## ADVISORY COMMITTEE

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
   Vice Chancellor,
   Dravidian University, Kuppam, A.P.
2. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
   Dept. of Telugu,
   Andhra University, Visakhapatnam.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Hyderabad Central University, Hydetabad, Telangana.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
   Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
   Associate Professor, Dept. of Telugu &
   Chairman, BOS Philothrophy & Religion Studies,
   Andhra University, Visakhapatnam, A.P.
7. **Prof. T. Rama Prasad Reddy**
   Dean, Faculty of Arts & Education,
   Yogi Vemana University, Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swarupa Rani,** M.Sc., M.Ed., M. Phil., Ph.D.
   Principal,
   St.Joseph's College of Education for Women,
   Sambasivapet, Guntur, Andhra Pradesh.

## ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor,
   Dept. of Telugu & Comparative Literature,
   Sri Krishna Deva Raya University,
   Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
   HOD, Dept. of Telugu,
   Madras University,
   CHENNAI,
   Tamilnadu.

3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46,
Hyderabad, Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University,
Mahabobnagar, Telangana.

**LEGAL ADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narasapur.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur - 2. Cell : 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed and Published by Dr. P. Nagaiah, #135-14-716, Dwaraka Nagar, 12th Lane,
Nagaralu, GUNTUR - 522 034. Andhra Pradesh. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com. Printed at : GLS Enterprises, Guntur - 2. Ph. 94 94 660 509.

# వట్టికోట ఆళ్వారు స్వామి

(జననం : 1 నవంబర్ 1915 - మరణం : 5 ఫిబ్రవరి 1961)

తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషి చేసిన తెలుగు సాహిత్యవేత్త, రచయిత, ఉద్యమకారుడు, ప్రచురణ రచనకర్త, పాత్రికేయుడు, కమ్యూనిస్టు నేత మరియు గ్రంథాల ఉద్యమ నాయకుడు వట్టికోట ఆళ్వారు స్వామి. 1915 నవంబర్ 1వ తేదీన నల్గొండ జిల్లా నకిరేకల్ సమీపంలోని చెరువు మాదారంలో సింహాద్రమ్మ, రామచంద్రాచార్యులకు జన్మించాడు. తండ్రి చిన్నతనములో చనిపోవడంతో సీతారామారావు అనే ఉపాధ్యాయుడికి పరిచర్యలు చేస్తూ ఉర్దూ, తెలుగు ఇంగ్లీష్‌ను స్వయంగా నేర్చుకున్నాడు. తెలంగాణ ప్రజా సాహిత్యానికి పాదులు వేసి ప్రాణం పోశాడు. ఆయన ఉద్యమకర్త కమ్యూనిస్టు నేత, పాత్రికేయుడు భాషా సాహిత్యాలను దగ్గర నుంచి పౌర హక్కుల దాకా వట్టికోట అన్ని ఉద్యమాల్లో పాలుపంచుకున్నాడు. తెలుగులో రాజకీయ నవలలకు ఆద్యుడు తెలంగాణ ప్రాంతంలో గ్రంథాల ఉద్యమం నడిపించి ప్రజలను తమ అక్షరానికి ఏదైనా పెట్టి చైతన్యపరిచాడు.

ఆళ్వారు స్వామి బాల్యంలో హొటల్ కార్మికుడిగా జీవితం ప్రారంభించి తర్వాత స్వయంగా చదువు నేర్చుకుని రచయితగాను ప్రచురణకర్తగాను హొటల్ సర్వర్ గాను ఆయన ఎన్నో నిందలు అవమానాలు భరించారు. ఆయన పొందిన అవమానాలు ఆయనను ప్రజల మనిషిగా నిలబెట్టింది. అంతేకాకుండా ప్రజా చైతన్యం కోసం ప్రారంభమైన గ్రంథాలయ ఉద్యమం చివరకు నిజం వ్యతిరేక ఉద్యమం దాకా ఆయన నడిపించింది. ఆంధ్ర మహాసభ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగాను, కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా గాను ప్రజా చైతన్యాన్ని రేకెత్తించి నిజం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాలకు నాయకత్వం వహించాడు. అదేవిధంగా మీర్జాన్ పత్రికలో తన వ్యాసాల ద్వారా నిజాం ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసిన గొప్ప ధైర్యశాలి.

వట్టికోట ఆళ్వార్ స్వామి 1941 నుండి రచన వ్యాసంగాన్ని చేపట్టాడు. తన రచనల ద్వారా తెలంగాణ సమాజాన్ని మేల్కొలిపాడు. వారి రచనలు గోల్కొండ, మీర్జాన్, ఆంధ్ర కేసరి, గుమస్తా స్రవంతి వంటి పత్రికల్లో నిరంతరం ప్రచురితమయ్యేవి. తెలంగాణ ప్రజా జీవిత చైతన్య నేపథ్యంతో 1952వ సంవత్సరంలో 'ప్రజల మనిషి' అనే నవలలను రచించాడు. కనువింపు నాటికతో పాటు 14 ఏకాంత రచించాడు. అంతేకాకుండా కథలు నవలలు నాటికలు కవిత్వం మొదలు అనేక ప్రక్రియలలో ఆయన విశిష్ట కృషి చేశాను. 'అంతా ఏకమైతే' (1982), ఆలుకూలీ (1953), గాలిపటం

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

(1956) , పతితుని హృదయం (1982), కాపిర్లు (2002), పరిగే (1985), పరిసరాలు (1954), చిన్నప్పుడే కథ, గిర్ధా, రాజకీయ బాధితులు, నాడు - నేడు, భర్త కోసం మొదలగు రచించారు. 1940-1945 మధ్యకాలంలో రాజకీయ,సాంఘిక ప్రజా ఉద్యమాల నేపథ్యంతో 'గంగు' నవల రచించాడు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో 'దేశోద్ధారక గ్రంథమాల' స్థాపించాడు.

దాశరథి, వట్టికోట వారు కలిసి మూడు నెలల పాటు నిజామాబాద్ జైల్లో ఉన్నారు. ఆ మూడు నెలలు వారికి మూడు రోజులుగా గడిచాయి. విన్న కోట కల్మషం తెలియని మంచి మనసున్న వ్యక్తి, అనురాగమూర్తి, పేద జనులకు ఆత్మీయ మూర్తి, అని దశరధి విన్న కోట గురించి చాలా గొప్పగా ప్రశంసించాడు. స్వాతంత్ర ఉద్యమకాలంలో స్వాతంత్ర సమపార్థన కోసం 1937లో నిజాంబాద్‌లో జరిగిన ఆంధ్ర మహాసభలు పాల్గొన్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో కాంగ్రెస్ నాయకుడిగా సత్యాగ్రహం చేశాడు. ఇందుకు ప్రతిఫలంగా ఆయనకు సికింద్రాబాద్‌లో ఒక సంవత్సరం జైలు శిక్ష కూడా అనుభవించాడు. తెలంగాణ కాంగ్రెస్ నాయకుడిగా, ఆర్య సమాజం ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీలకు నాయకత్వం ఉంచారు అభ్యుదయ రచయితల సంఘం తెలంగాణ రచయితల సంఘం, వంటి సామాజిక, రాజకీయ సాహిత్య సంస్థల్లో కార్యకర్తగా నాయకుడిగా పని చేశాడు. హైదరాబాద్ ట్రైన్ యూనియన్ కాంగ్రెస్ నాయకుడిగాను, 1944లో కొగుమాస్తాల సంఘం, రిక్షా కార్మికుల సంఘం, యూనియన్ కాంగ్రెస్ నాయకుడిగాను, 1944లో కొగుమాస్తాల సంఘం, రిక్షా కార్మికుల సంఘం, రైల్వే ఉద్యోగుల కార్మిక ఉద్యోగుల సంఘానికి నాయకత్వం నాయకత్వం వహించాడు. చేనేత ఉద్యమకారుడిగా రచన కర్త పాత్రికేయులు కమ్యూనిస్టు పార్టీ నేత గ్రంధాల ఉద్యమ నాయకుడు అంతకుమించి తెలుగు సాహితీవేత్తగా విశిష్ట కృషి చేసిన గొప్ప సాహితీవేత్త విన్నికోట తెలుగు సాహితీ చరిత్రలో జరగని ముద్ర వేసుకున్నారు. ఫిబ్రవరి 5, 1961 వారు మరణించారు. వట్టికోట వారి మరణం తెలుగు సాహిత్యానికి తీరని లోటు అని చెప్పవచ్చును.

- చీఫ్ ఎడిటర్

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | రాసాని కథల్లో బతుకు పోరాటం | - డా॥. మహేందర్ బర్ల | 8 |
| 2. | తెలంగాణ అస్తిత్వ పోరాటంలో నవలా సాహిత్యం | - డా॥. ఎన్. మల్లిఖార్జున | 11 |
| 3. | తెలంగాణ గిరిజన కథా ప్రక్రియ - సామాజిక దృక్పథం | - బి. ప్రవల్లిక | 15 |
| 4. | గూడ అంజయ్య - పొలిమేర నవల ఒక పరిశీలన | - పుల్ల కుమారస్వామి | 20 |
| 5. | ఆధునిక సాహిత్యంలో పత్రికల భాష | - వి. ఎల్. నరసింహారావు | 23 |
| 6. | పోతన భాగవత కథలు - భక్తి వైశిష్ట్యం | - ప్రసన్న లక్ష్మి మాదిరాజు | 27 |
| 7. | తెలంగాణ శతక సాహిత్యం - ఆవిర్భావం - వికాసం | - రెబ్బ మల్లిఖార్జున్ | 31 |
| 8. | ఈ దోపిడి విశ్వజననీయం | - ఎ. మల్లేష్ | 34 |
| 9. | విషాద సారంగధరము నాటకం - ఇతివృత్త విశ్లేషణ | - యం. గాయత్రీదేవి | 38 |
| 10. | వేమన పద్యాలు - సామాజిక దృక్పథం | - మంకముతక శ్రీనివాసులు | 42 |
| 11. | తెలుగులో స్త్రీవాద కథలు - సాహిత్య ధోరణులు | - డా॥. కె. చిదానంద | 46 |
| 11. | Do We Need More Reforms in Administration of Criminal Justice System? | - Dr.P.K.V.S. Rama Rao | 49 |
| 12. | The Psychology of Passing: Identity Suppression Among Dalits in Urban India – Insights | - Chettupally Anvesh | 58 |

# రాసాని కథల్లో బతుకు పోరాటం

– డా॥. మహేందర్ బర్ల, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.

భారతదేశంలో వృత్తులకు, కులాలకు విడదీయలేని అవినాభావ సంబంధం ఉంటుంది. ఏ వృత్తులు అయితే చేస్తారో ఆయా కులాలుగా గుర్తింపబడుతున్నారు. ప్రధానంగా చేతి వృత్తుల వారు వెనుకబడిన కులాలుగా పిలువబడుతున్నారు. ప్రపంచీకరణ కారణంగా ఈ వెనుకబడిన కులాలు కురుమ, గొల్ల, కుమ్మరి, కమ్మరి, వండ్రంగి కంసాలి, కంచరి, చాకలి, మంగలి, ముదిరాజ్, గౌడ్, పద్మశాలి, దూదేకుల మొదలైన కులాలు కుల వృత్తులు ధ్వంసం అయిపోయి పొట్టచేత పట్టుకొని జీవనోపాధిని వెతుక్కోవలసిన పరిస్థితి వచ్చింది. ఇట్లాంటి బహుజన కులాల జీవితాలను అక్షరరూపం దాల్చిన రచయిత వి.ఆర్. రాసాని.

ఆధునిక తెలుగు సాహిత్యంలో పేద ప్రజల జీవితాలను, సమస్యలను, నమ్మకాలను, సంస్కృతిని, ఆచారాలను కథలుగా, నవలలుగా, నాటకాలుగా ప్రపంచానికి తెలియజేసిన రచయిత వి.ఆర్ రాసాని. తెలుగు సాహిత్య ప్రక్రియలన్నింటిలో చెయ్యితిరిగిన రచయిత. చీకటి రాజ్యం, మట్టిబతుకులు, ముద్ర, బతుకాట, పరస, చీకటిముడులు, వలస, వక్రగీత, స్వప్నజీవి, ఆది యోధుడు, కపిరి అని తెలుగు ప్రాంతాలలో గొప్పగా గుర్తింపు పొందిన నవలలు రాశారు. గిరిజన, సంచార తెగల జీవితాలను విషప్పురుగు అనే కథ సంకలనం వేశారు. బసవి ఆచారాలను చిత్రిస్తూ పసుపుచీర అనే నాటకం కూడా రాశారు. కవిగా, విమర్శకునిగా కాల మిస్టుగా తెలుగు సాహిత్యంలో విశేషంగా కృషిచేశారు. ఈయన రచనలు ఏ ప్రక్రియ తీసుకున్న బహుజన తాత్విక నేపథ్యంలోనే ఉంటాయి. రాసాని రచనలపై వివిధ విశ్వవిద్యయాలలో పది పిహెచ్.డిలు, ఎనిమిది ఎంఫిల్ పరిశోధనలు జరిగాయి.

బహుజన దృక్పథంతో రాసినటువంటి బండి నారాయణస్వామి, జి.వెంకటకృష్ణ, శాంతినారాయణ, పెద్దింటి అశోక్, కాలువ మల్లయ్య, బి.ఎస్. రాములు, శిరంశెట్టి కాంతారావు, సత్యాగ్నీ వంటి రచయితలు ఉన్నారు. కానీ ఎవరు చూడనటువంటి కోణాన్ని అట్టడుగు వర్గాల జీవితాలపై రచనలు చేసిన అరుదైన రచయిత వి.ఆర్ రాసాని. మెరవణి, పయనం, మా వూరికథలు, విషప్పురుగు కథ సంకలనాలు కూడా వేశారు. రాసాని రాయలసీమ ప్రజల జీవితంలో యధార్థంగా జరిగిన ఎతలనే కథలుగా, నవలలుగా, నాటకాలుగా రాసిన రచయిత. రాసాని రాసే ప్రతి రచనలో బహుజన జీవితం, రాయలసీమ భాష, యాస కనబడుతుంది. రాసాని విభిన్న కోణాల్లో నూటఅరవైకి పైగా కథలు రాశారు. ఈ వ్యాస పరిమితి మేరకు పది కథలను మాత్రమే ఎంచుకున్నాను.

మనదేశంలో శూద్రులు ప్రాచీనకాలం నుండి వారు నమ్ముకున్న దైవాల దగ్గర వారే పూజలు చేసేవారు. కానీ క్రమక్రమంగా బ్రాహ్మణులు వారి పూజారితనాన్ని, జీవనాధారాన్ని కూడా లాక్కుంటున్నారు. ప్రభుత్వాలు సైతం వారినే ప్రోత్సహిస్తున్నాయి. అటువంటి విషయాలను, కురుమ గొరవయ్యల పూజారి సంబంధిత విషయాలను 'మల్లేశు కుక్క' కథలో చిత్రించాడు రాసాని.

మన దేశంలో కులాలు వారిని ఆశ్రయించి జీవించే ఉపకులాలు ఉంటాయి. వారి జీవన విధానానికి సంబంధించిన కథ 'నాలుగో నాటకం'. ఈ కథ 'విషప్పురుగు' గిరిజన సంచార తెగలు అనే కథా సంకలనంలో రాసాని రాశారు. ఇందులో సంచరిస్తూ, వారి కళా నైపుణ్యం ప్రదర్శిస్తూ జీవనం సాగించే ఆశ్రిత కులాల జీవన చిత్రాన్ని కళ్ళముందుచారు రాసాని. ఈ కథలో సంచార కళాకారులు జీవన విధానం చెప్తూనే, అభివృద్ధి పేరిట కళలు, వెనుకబడిన ప్రజలు బలౌతున్న విధానాన్ని నాలుగో నాటకం కథలో ఆవిష్కరించారు.

"ఇంత పెద్ద పట్నంలో పదిరోజుల్నుంచి వొగ నా కొడుకూ సావలేదే! యట్లబ్బా జీవనం గడిసేది!! సాలీ

సాలని బతుకులాయే!" (రాసాని, వి.ఆర్. మెరవణి. 65) అంటూ చావుకూడు కథ మొదలవుతుంది. ఈ కథలో ప్రధాన పాత్ర మునిదాసప్ప. ఈయన శవసంస్కారాలు చేస్తూ జీవనం సాదస్తుంటాడు. ఈ మునిదాసప్పకు ఆరుగురు ఆడపిల్లలు, నలుగురు మగ పిల్లలు మొత్తం పదిమంది పిల్లలుంటారు పట్నంలో ఎవరైనా చస్తేగని పూట గడువదు. పట్నంలో ఎవరు చావక పదిరోజుల వుతుంది. పిల్లలు రెండు రోజులనుండి పస్తులుండి ఆకలికి ఏడుస్తుంటారు. మునిదాసప్ప కొడుకు బయటికి వెళ్లి బొద్దలగడ్డ దగ్గర ఎవరో పిండం పెడిపే అక్కడికి వెళ్ళీ పిండం పెట్టిన అన్నాన్ని గుడ్డలో తీసుకొని ఇంటికి వస్తాడు. మునిదాసప్ప అరె ఏంటిదిరా అది అని అడుగుతాడు. శివదాసప్ప భయంభయంగా చేతులు వెనుకకు పెట్టుకుంటాడు. ఒరే కొడుకా అడుగుతాంటే నీకు కాదంట్రా అని అతని చేతుల్లోంచి లాక్కుంటాడు. ఏంటిదిరా ఇది గట్టిగా అడుగుతాడు.

"ఎవరో సచ్చిపోయుంటే ఈ దినం పిండం బెట్నారు. నిన్నట్నుంచీ సెల్లి బువ్వే దిన్లా. ఆ యమ్మికిద్దామని దెచ్చినా అని వణికిపోతూ చెప్పాడు శివదాసప్ప" (రాసాని, వి.ఆర్. మెరవణి. 66) మునిదాసప్ప గుండె ఆగినంత పని అయితది. ఆ గుడ్డ ఇప్పగానే పిల్లలు ఆ పిండా కూడుకు కాకులు ఎగబడ్డట్టూ పిల్లలు ఎగబడుతారు. మునిదాసప్ప ప్రసాదం పెట్టినట్టు అందరికి పంచుతాడు. స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏళ్లు అయినా ఆధునిక కాలంలో కూడా ఇట్లాంటి పరిస్థితులు ఉండడం దురదుష్టకరం అని రాసాని చెప్పకనే చెప్పిండు.

అగ్రకులాలు వెనుకబడిన వర్గాల ప్రజలను మోసం చేసి ఎట్లా హతమారస్తారో తెలిపే కథ ఎన్‌కౌంటర్. గ్రామ పొలిమెర్లలో ఈత, తాటి కమ్మలతో గుడిసెలు వేసుకొని పూసలు, పిన్నీసులు, బొట్టుబిళ్లలు అమ్ముకొని బతికే వాళ్ళు వాళ్ళు నక్కలోళ్ళు. మగవాళ్ళు నాటుతుపాకులతో వేటకు కూడా వెళుతుంటారు. వీళ్ళకు స్థిర ఆస్తులు ఏమి ఉండవు. ఈ కథలో ప్రభుత్వం భూమిలేని వారికి భూమి పంచే పథకంలో భాగంగా గంగజ్జ, వెంకజ్జ అనే ఇద్దరికి మీగతా నక్కలోళ్ళకు కూడా కుటుంబానికి ఎకరం భూమి ఇస్తుంది. కాని వీళ్లకు ఎడ్లు నాగలి ఉండవు. దానికితోడు వీళ్ళకు వ్యవసాయం చేయడం కూడా రాదు.

నక్కలోళ్ళకు భూములు రావడాన్ని జీర్ణించుకోని గ్రామ సర్పంచ్ చౌదరి వాళ్ళ భూములను ఎట్లైనా దక్కించు కోవాలని పథకం వేసుకుంటాడు. వారికి వ్యవసాయం రాదని వాళ్ళ భూములను కౌలుకు తీసుకొని చదువురాని నక్కలోళ్ళ భూములను సబ్సిడి వస్తుందని చెప్పి వేలిముద్రలు వేయించుకొని అక్రమంగా రికార్డులు మార్పించుకుంటారు. మా భూములు మాకు కావాలని ప్రశ్నించినందుకు చౌదరి అనే సర్పంచ్ కుట్రచేసి గంగజ్జకు నక్సలైట్ అనే ముద్రవేసి ఎన్‌కౌంటర్ చేయిస్తాడు. తెలుగునేలపై భూమికోసం పోరాటాలు చేసి ఎన్‌కౌంటర్ అయినా సంఘటల్ని చిత్రించిన కథ ఎన్ కౌంటర్.

'పయనం' అనే మరో కథలో నక్కలోళ్ల జీవితాలను చిత్రిస్తాడు. నక్కలోళ్ళు అడవులలో గుడిసెలు వేసుకొని ఉంటారు. నక్కలోళ్ళు ఉండే ప్రాంతాన్ని గేరి అంటారు. అడవిలో కుందేళ్ళు, నక్కలు, తోడెళ్ళు, పక్షులు, జీవ రాసులను వేటాడి జీవనం కొనసాగిస్తుంటారు. పూట గడవడమే కష్టమవుతున్న సమయంలో పారెస్టోల్లు వారిని అడవి నుండి వాళ్ళను వెళ్ళగొడుతారు. లేదంటే వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని బెదిరిస్తారు. పారెస్టధికారులు ఆడవాళ్ళను లైంగికంగా వేధిస్తారు. అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతుంటారు. ఈ విధంగా నక్కలోళ్ళు రోడ్డుపాలవుతారు. ఇలాంటి అనేక సజీవ జీవన చిత్రణలు రాసాని కథలలో కన్పిస్తాయి.

బతుకు పోరాటంలో దొమ్మరోల్లు పడుతున్న బాధలు, కష్టాలను మన కళ్ళముందట 'అదృశ్య విధ్వంస్వం' కథలో చూపిస్తారు రచయిత. మనం చిన్నప్పుడు చూసే ఉంటాం మన గ్రామ పంచాయతీ దగ్గరనో, చౌరస్తలలోనో, పట్టణా లలో సినిమా టాకీల్‌ల దగ్గరనో, సంతల దగ్గరనో దొమ్మ రోల్లు ఆటలాడుతూ అడుక్కునేవారు. సినిమాలు, టీవీలు రావడం వలన వాళ్ల ఆటలు చూసేవారు కరువవుతారు. పూట గడవటం కష్టమవుతుంది. ఈ కథలో జయ అనే అమ్మాయి అన్నం తినక రెండు రోజులు అవుతుంది.

భావవీణ
ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

అన్నం తినాలంటే మళ్లీ ఆట ఆడాల్సిందే. మల్లయ్య డోలు వాయిస్తుంటాడు. జయ నీరసంగా ఉన్న ఆట మొదలు పెడుతారు.

తీగపై నడవడం, ఇనుక కడ్డీని నోటితో వంచటం, ఇనుప రింగుల నుండి ఇద్దరు ఇద్దరు ఈగటం, బండ రాళ్లను చాతిపై పెట్టుకొని పగులకొడుతారు. ఆట ముగిసే సరికి జయ మూర్ఛపోయి పడిపోతుంది. ప్రేక్షకులందరు ఏమైందని దగ్గరికొచ్చి అడుగుతారు. ముఖంపై నీళ్లు చల్లుతారు. జయ మెల్లగా కళ్లు తెరుస్తుంది. వెంకటస్వామి ఏమైంది తల్లీ అని అడుగుతాడు జయ ఆకలి అంటూ కథముగుస్తుంది. ఇట్లాంటి హృదయవిధారక సంఘటనను 'అదృశ్య విధ్వసం' కథను కండ్ల ముందుంచాడు రాసాని.

మేకలు కాస్తున్నప్పుడు భూముల యజమానులు ఏ విధంగా ఇబ్బంది పెడుతారో తెలిపే కథ నేలరాలిన వసంతం. కోకిలన్న అసలు పేరు తిమ్మగాడు మేకలను మేపుతుండగా పక్కనే ఉన్న పొలాల్లో పంటను మేస్తాయి. అది గమనించిన యజమాని పచ్చి భూతులు తిడుతూ కాపరిని కొడుతాడు, కాళ్లతో తన్నుతాడు. మేకలన్నింటినీ గుంపుగా తోలుకెళ్లి బంజరుదొడ్లో తోలాడు. గత్యంతరం లేక అతని తండ్రి మేకకు రెండు రూపాయలు చొప్పున అపరాధం కట్టి మేకల్ని విడిపించుకుంటాడు. ఇది మచ్చుకు ఒక ఉదాహరణ మాత్రమే. యజమానులు మేకలను ఎత్తుకెళ్ళిన సంఘటనలు కూడా అనేకం గ్రామాలలో మనకు కన్పిస్తాయి.

కమ్మరి కులవృత్తికి సంబంధించిన కథ కొలిమి. ఈ కథలో బొజ్జయ్య రైతులకు కావాల్సిన పనిముట్లు నాగలి కర్రు, పలుగు, పార, కొడవలి, గొడ్డలి మొదలైన వస్తువులు చేస్తుంటాడు. రైతులకు వ్యవసాయ పనిముట్లు చేసు కుంటు జీవనం కొనసాగిస్తుంటారు. ఆ ఊర్లో ఉన్న రెడ్డకు నాయుడులకు వ్యవసాయ పనిముట్లను చేయించి ఇస్తుంటారు. ఆ ఊర్లో ఉన్న నాయుడుగారి అల్లుడు కోటప్ప పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తు వ్యవసాయం చేస్తుంటాడు. కొలిమికి వచ్చిన ప్రతిసారి ఏదోఒక వస్తువును ఉచితంగా తీసుకొని వెళ్తాడు. కోటయ్య మళ్లీ ఒకరోజు ఏదో ఒక పనిముట్టు కోసం వస్తాడు. కోటయ్య అడిగిన వస్తువు బొజ్జయ్య దగ్గర ఉండదు. కావాలనే ఇస్తలేడు అనే ఉద్దేశ్యంతో కోటయ్య రైలు పట్టాల తీసుకొచ్చి బొజ్జయ్య పొలంలో దాసిపెడుతాడు. కొలిమిలో రైలు పట్టాలు తీసుకొచ్చి పనిముట్లు తయారు చేస్తుండని దొంగతనం కేసు మోపి పోలీసులకు పట్టిస్తాడు. తనకు కావల్సిన వస్తువులను ఇవ్వకపోతే పోలీసులు, దొరలు సామాన్య ప్రజలను ఎట్లా కేసులల్లో ఇరికిస్తారో తెలిపే కథ కొలిమి.

బహుజన జీవితాలలో ఉండే కన్నీళ్లను కష్టాలను, సాంస్కృతిక నేపథ్యంలో కథలుగా రాసిన ప్రత్యేక పాత్ర రాసానికి ఉంది. సంచార జీవితం, కులవృత్తులకు సంబంధించిన కష్టాలు రాసాని కథలలో ఎక్కువగా చిత్రించబడినాయి. రాసాని సాహిత్యాన్ని చదివి బహుజన సమాజం చైతన్య కావల్సిన అవసరం ఉంది. రాసాని జీవితం, కథలు, నవలలు, నాటకాలు ఇతర రచనలపై విభిన్న కోణాలలో ఇంకా పరిశోధనలు జరుగాల్సిన అవసరం ఉంది.

**ఆధార గ్రంథాలు :**

1. రాసాని, వి.ఆర్. మెరవణి. 2005. తిరుపతి: స్వీయ ప్రచురణ.
2. రాసాని, వి.ఆర్. విషప్పురుగు (గిరిజన సంచారతెగల కథలు). 2017. విజయవాడ. ప్రజాశక్తి బుక్ హౌజ్.
3. రాసాని, వి.ఆర్. పయనం. 2007. హైదరాబాద్ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌజ్.
4. నాగరాజు, పాపని. కుల వ్యవస్థ బిసి సమస్య. 2016. హైదరాబాద్: జాబిలి ప్రచురణలు.
5. మహేందర్, బర్ల. శ్రీనివాస్, సంగిశెట్టి (సం.పా). గొంగడి. 2024. హైదరాబాద్: ఫోరమ్ ఫర్ కన్సర్న్డ్ బీసీస్.

★★★

# తెలంగాణ అస్తిత్వ పోరాటంలో నవలా సాహిత్యం

- డా॥. ఎన్. మల్లిఖార్జున, అసోసియేట్ ప్రొఫెసర్, జి.డి.సి., ఫలక్‌నుమా, హైదరాబాద్.

సాహిత్యమంటేనే హితముతో కూడినది తెలుగు సాహిత్యం కాలానుగుణంగా సందర్భం, సన్నివేశం, పరిస్థితుల కారణంగా అనేక రూపాలను సంతరించు కొన్నది. ఈ రూపాలనే మనం ప్రక్రియలుగా పేర్కొం టున్నాం. సమాజములోని పరిస్థితులను అందరికంటే ముందుగా అర్థం చేసుకొని సమాజాన్ని మేల్కొలిపే వైతాళికుడు కవి, రచయిత మాత్రమే. అలా మేల్కొలిపే క్రమంలో ఆ కవి లేక రచయిత ఒక్కొక్క ప్రక్రియను ఎంచుకోవడం జరిగింది. స్వాతంత్ర్యం పూర్వం, స్వాతంత్ర్య అనంతరం కొంతకాలం వరకు తెలంగాణలోని పరిస్థితులకు స్పందించిన అనేకమంది మహానుభావులు ప్రజా చైతన్యం తీసుకురావడంలో తమ వంతు పాత్రను పోషించారు అందుకు సాహిత్యంలో వారికీ నచ్చిన ప్రక్రియను ఎంచుకోవడం జరిగినది. ఆ క్రమంలో నవలా ప్రక్రియలో కొందరు పోరాటం సాగించారు. తెలంగాణ సాహిత్యం గర్వించదగిన నవలా సాహిత్యం తెలంగాణ రైతాంగ పోరాట సమయంలో సృష్టించబడినది. ఈ సమయంలో 1947లో బొల్లిముంతల శివరామకృష్ణ రచించిన 'మృత్యుంజయులు', 1950లో లక్ష్మీకాంత్ మోహ్ వ్రాసిన 'సింహగర్జన' నవలలు వెలువడినవి. రైతాంగ పోరాటం విరమణ తర్వాత 1955లో వట్టికోట ఆళ్వారుస్వామి చేత 'ప్రజల మనిషి' 1965లో 'గంగు' నవలలు వెలువడినవి. వీటిలో ప్రజల మనిషి నవల తెలంగాణ గురించి తెలంగాణ వ్యక్తి రచించిన తొలి నవల. ఇది 1930-1940 మధ్యకాలంలో తెలంగాణ ప్రజల జీవన స్థితులను కళ్ళకు కట్టినట్లు తెలుపుతున్నది. ఆళ్వారుస్వామి 1946 - 1953 మధ్యకాలంలో జైలులో ఉన్నప్పుడు వ్రాసిన నవల ఇది. 1955లో జనవరిలో వెలువడినది.

1956లో మహీధర రామమోహనారావు తెలంగాణలోని 1947 నాటి పరిస్థితులను తెలిపే విధంగా 'ఓనమాలు' నవల వెలువరించారు. ఆయన చేతనే 1962లో 'మృత్యువు నీడల్లో' అనే నవల వెలువడింది. ఆళ్వారు స్వామి రచనకు కొనసాగింపుగా 1969లో దాశరథి రంగా చార్యులు 'చిల్లరదేవుళ్ళు' నవలను వెలువరించారు. ఇందులో 1938కి పూర్వపు తెలంగాణ జన జీవితాలను వస్తువుగా చేసుకొని రచించారు. ఆయన చేతనే 1971లో 1942-1948 మధ్యకాలం నాటి పరిస్థితులను వస్తువుగా 'మోదుగపూలు' నవల, 1976లో 'జనపదం' నవలను 1948-1968 మధ్యకాలం నాటి పరిస్థితులను వస్తువుగా రచించడం జరిగింది. తెలంగాణ పాత్రోచిత భాషతో వచ్చిన చిల్లర దేవుళ్ళు నవల ఆనాడు చర్చనీయాంశ మైనది. ఈ నవలను కాకతీయ పిక్చర్స్ వారు చలన చిత్రంగా తీసినారు. అది 1977లో విడుదలైంది. రేడియో నాటికగా కూడా ప్రసారమైంది. హిందీ, ఆంగ్ల భాషల్లో కూడా అనువాదం జరిగింది. ఈ నవలకి 1971లో రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు కూడా లభించింది. ఆ కాలంలోనే గొల్లపూడి నారాయణరావు చేత 'తెలుగు గడ్డ' తిరునగరి రామాంజనేయులు చేత 'సగం' నవల, కందిమళ్ల ప్రతాపరెడ్డి చేత 'బందూక్' నవల, ముదిగంటి సుజాతారెడ్డి చేత 'మలుపు తిరిగిన రథ చక్రాలు' అపశయ్య నవీన్ చేత 'కాలరేఖలు' అనే నవలలు తెలంగాణ ఇతివృత్తంతో వెలవడినవి. ఇందులో వట్టికోట ఆళ్వారుస్వామి చేత రచించిన 'ప్రజల మనిషి' దాశరథి రంగాచార్యులు చేత రచించబడిన 'చిల్లర దేవుళ్ళు' నవలలు వాస్తవ ఇతివృత్త చిత్రణతో రచయితలు సాగించిన పోరాటము తెలుపు టయే ఈ వ్యాస ఉద్దేశం.

వట్టికోట ఆళ్వారుస్వామి తెలంగాణ ప్రజా సాహిత్యా నికి పాదులు వేసి ప్రాణం పోసినవాడు. ఆయన రచయిత, సేవాశీలి, ఉద్యమకర్త, కమ్యూనిస్టు నేత, ప్రచురణ కర్త, పాత్రికేయుడు, ప్రచారకుడు. భాషా సాహిత్యాల దగ్గర్నుంచి పౌరహక్కుల దాకా వట్టికోట అన్ని ఉద్యమాల్లో

పాలుపంచుకున్నాడు. తెలుగులో రాజకీయ నవలలకు ఆద్యుడు. వట్టికోట ఆళ్వారుస్వామి ప్రజల మనిషి నవలను తెలంగాణా సాయుధ పోరాటానికి పూర్వరంగం నేపథ్యంలో రాశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో వ్యక్తిగతంగా పాల్గొని, సుదీర్ఘమైన జైలు జీవితాన్ని గడిపిన ఆళ్వారుస్వామి తెలంగాణా సాయుధ పోరాట నేపథ్యం, సాగిన వైనం తదనంతర పరిణామాలు ప్రతిబింబిస్తూ తెలంగాణా జన జీవితాన్ని నవలల్లో చిత్రీకరిద్దామని ప్రయత్నించారు. ఆ క్రమంలో రాసిన మొదటి నవల ప్రజల మనిషి 1938లో తెలంగాణా ప్రాంతంలో రాజకీయ చైతన్యం పొడసూపుతున్న కాలం వరకూ ఈ నవల సాగుతుంది. ఐతే తర్వాతే నవల గంగు తెలంగాణా సాయుధ పోరాట కాలాన్ని చిత్రీకరించగా, చిన్న వయసు లోనే ఆళ్వారుస్వామి మరణించడంతో తన నవలా ప్రణాళిక కూడా ఆగిపోయింది. ప్రజల మనిషి కథ అతి పల్చని పొర, ఉద్యమం కోసం అల్లిన చిన్న కథ. ఇది ఉద్యమ నవల మాత్రమే కాదు సాంఘిక చరిత్ర. నాటి అమలిన జీవితాన్ని, ప్రేమలు, ఆప్యాయతలు, వేదన లను అతి సున్నితంగా, ఆర్ధ్రంగా చిత్రించారు. ఇది నెత్తుటి మరకలేని నవల, ఆళ్వారుస్వామి అహింసా కమ్యూనిస్టు. ఈ నవలలో సంభాషణలు తక్కువ. ఉపన్యాసాలు ఎక్కువ. ఇందుకు కంఠీరవం పాత్ర చిత్రణ చేయడం జరిగింది. కంఠీరవం చిన్నతనం నుండే కులవృత్తులతో మాత్రమే జీవించాలనే విధానాన్ని వ్యతిరేకించేవారు. చదువు  పట్ల ఆసక్తి కనబరిచేవాడు. చిన్నతనంలోనే "విజ్ఞానానికి విలువ కట్టలేని సమాజానికి వృద్ధిలేదు, వికాసము చెందదు అని బరువైన ధ్వనితో అనడం జరిగింది.

మా నిజాములరాజు జన్మజన్మాల బూజు అని మహాకవి దాశరథి చెప్పినట్లు ప్రతి ఊరిలోను ఆ నిజాం ప్రభువు పాలనకు ప్రతీకలుగా ఉన్న కొన్ని పాత్రలు, ప్రతిఘటనకు సిద్ధమవుతున్నటువంటి వారినుంచి కొన్ని పాత్రలను ఎన్నుకుని ఈ ప్రజల మనిషి ఒక మహేతిహాసంగా సాగింది. దిమ్ముగూడెం అనే గ్రామం అందుకు ఉదా హరణగా వట్టికోట ఆళ్వారుస్వామి గారు ఎన్నుకున్నారు. భూమికోసం పరితపించేటువంటి పేదల్ని అనేక ప్రలోభా లకు గురించేసి వారిని వంచించేటువంటి కపట రాజనీతి ఒకవైపు, దానికి ప్రతిఘటనగా జాతి కోల్పోయినటువంటి సాంస్కృతిక ఆత్మను, అభిమానాన్ని పునరుద్ధరించుకునే ప్రజల ఒకవైపు ఇందులో మనకు కనబడతారు. ధర్మక్షేత్రం కురుక్షేత్రం అయినటువంటి ఆనాటి ఆ పోరాటంలో ప్రజల వైపు ఉన్నటువంటి ఒక పాత్రగా కంఠీరవాన్ని నాయకుడుగా ఎన్నుకుని ఆళ్వారుస్వామి గారు ఈ నవలను రచించారు. ఆ వూరిలో అన్ని వూళ్లల్లోలాగే ఒక భూస్వామి రాంభూపాలరావు, అలాగే నిజాం తొత్తులైనటు వంటి హైదరాలీ, దానితోపాటు భూస్వామికి కొమ్ము కాచేటువంటి రైతులు ఒకవైపు వున్నారు. మరోవైపు ఆ దోపిడీకి గురైనటువంటి వారిలో అటు అగ్రవర్ణాల నుంచి ఇటు నిమ్న జాతుల వరకు అనేకులు మనకు ఇందులో సందర్శినమిస్తారు. తెలంగాణ సాయుధ పోరాటం జరగటానికి ప్రాతిపదిక సిద్ధం చేసినటువంటి సాహిత్య రచనల్లో ఇది ఒకటని చెప్పవచ్చు.

ఒక ఊళ్లో భూస్వామికి వ్యతిరేకంగా అనేక వర్గాల సమీకరణ సంఘటన ఈ నవలలో ప్రధానాంశం. గొట్టం కొమరయ్య అనుభంలోని తోటబావిని రాంభూపాలరావు లాక్కోవడం, రాంభూపాలరావు చేసే అన్యాయాల్లో ఒకటిగా గ్రామ ప్రజలు భావించినా కొమరయ్యను గుంజకు కట్టేసి కొట్టడం ఈ ఊరిలోని కాపు కులం వాళ్లు అవమానకరంగా భావించి బాధపడ్డారు. కొంతమంది రైతులు చంద్రయ్య అనే రైతు చేనులో కలిసికొని చర్చలు చేయడం, దొర రాంభూపాలరావు చర్యలు ఎలా ఎదుర్కో వాలో అని ఆలోచించడం జరిగింది. ప్రస్తుతానికి పరి ష్కారం దొరకకపోయినా అప్పుడప్పుడు ఆ విషయంగా చర్చిస్తూ ఉండటం, కొమరయ్య తల్లి కోసం కనకయ్య హైదరాలికి అడ్డు రావడం, అతని జీతపు కూలి కోసం చంద్రయ్య రాంభూపాలరావు వద్దకు కనకయ్యకు తోడుగా పోవడం వంటి సన్నివేశ చిత్రణలు రైతాంగ పోరాటాలకు ప్రజలు ఏకమవుతున్న తీరు ఇక్కడ కనిపిస్తుంది. వేదాల రఘునాథాచార్యులు గారిది సనాతన వైష్ణవ కుటుంబం. దొర రాంభూపాలరావు గారికి ఆ కుటుంబానికి చాలా సాన్నిహిత్యం వుంది. వాస్తవానికి

దొరగారి ఆధ్యాత్మిక గురవులైనటువంటి ఈ రఘునాథాచార్యులుకి ఇద్దరు కుమారులు. పెద్ద కొడుకు వెంకటాచార్యులు సాంప్రదాయకమైనటువంటి పద్ధతిలోనే నడుస్తూ, దొరవారి పక్షంగా ఉంటాడు. చిన్నవాడు కంఠీరవం తాను తన వారిచే భ్రష్టుడనిపించుకున్నప్పటికీ పూరిలో దొరవారి పీడనకు గురవుతున్న వారి సానుభూతిని పొందగలుగుతాడు. అంతేకాకుండా ఈ నవలలో మరొక విశేషమేమంటే ఆనాడు ఉన్నటువంటి రాజకీయ పార్శ్యమే కాకుండా మత, సాంస్కృతిక వైవిధ్యాలకు సంబంధించిన అనేక అంశాలు చక్కగా చోటుచేసుకున్నాయి. ఉదాహరణకి కంఠీరవం క్రమంగా ఎదుగుతూ వచ్చిన వికాసం, ఆ పరిణామాన్ని ఈ నవలలో చాలా అద్భుతంగా చిత్రించారు. కంఠీరవం తన వైదిక నేపథ్యాన్ని వదులుకొని, ఎలా ఇతర వర్గాలవారి అనుభవాన్ని పురస్కరించుకుని, తాను మారుతూ వచ్చింది ఇందులో ఆళ్వారుస్వామి గారు చక్కగా ప్రతిబింబించారు. నిజామాబాద్ జైలుకు వెళ్ళే వరకూ కంఠీరవానికి తన కుల పట్టింపులు చాలా వున్నాయి. అందరితో కలిసి భోం చేయటం, అందరితో కలిసి ఉండటం అనే విషయాల మీద ఉన్నటువంటి ఆ శషబిషలు కూడా జైలు జీవితంలో పోయాయి. అందుకే జైల్లో జీవితం గడుపుతూ, అక్కడికి వచ్చినటువంటి అనేక వర్గాల వారితో ఆయన పొందిన అనుభూతిని ఒక్క వాక్యంలో ఆయన తేల్చి చెపుతాడు. జైలు ఒక పెద్ద పాఠశాలగా భావిస్తాడు. వాస్తవానికి అది రెండు విధాల అన్వయించుకోవచ్చు. నిజాం ప్రభువు యొక్క దౌష్ట్యానికి గురైనటువంటి ప్రజలను మరింతగా అర్థం చేసుకునేటటువంటి క్రమంలో జైలు ఒక పాఠశాల అయితే, తాను జన్మించి పెరిగినటువంటి ఛాందస నేపథ్యాన్ని వదులుకుని సామాజికమైనటువంటి ప్రగతి పథంలో పయనించటానికి కంఠీరవానికి జైలు ఒక పాఠశాల అయింది.

అలాగే దాశరథి రంగాచార్య రచించిన చిల్లర దేవుళ్లు నవలలో నేటివిటీ చాలా ఎక్కువగా ఉంది. ఆయన కూడా ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నందు వలన అక్కడి ప్రజల మనోభావాలకు చక్కనైనటువంటి సాహిత్యరూపం ఇవ్వగలిగారు. పూర్వపు నైజాం ప్రాంతంలోని తెలంగాణ పల్లెలో తెలంగాణ సాయుధ పోరాటానికి ముందు కాలాన్ని నవలలో చిత్రీకరించారు. ఆ కాలంలోని దారుణమైన బానిస పద్ధతులను సవివరంగా దాశరథి రంగాచార్యులు రచించిన నవలల్లో చిల్లర దేవుళ్లు మొదటి నవల. వట్టికోట ఆళ్వారుస్వామి ప్రజల మనిషి. గంగు వంటి నవలల ద్వారా నాటి జీవన చిత్రణ చేయాలనే ప్రయత్నం ప్రారంభించారు. ఆ నవలల ప్రణాళిక పూర్తి కాకుండానే ఆళ్వారుస్వామి మరణించారు. సాయుధ పోరాట యోధులుగా, సాహిత్యవేత్తలుగా ఆళ్వారుస్వామికీ, రంగాచార్యులకూ సాన్నిహిత్యం ఉండేది. పోరాటానికి పూర్వం, పోరాట కాలం, పోరాటం అనంతరం అనే విభజనతో నవలలు రాసి పోరాటాన్ని నవలలుగా రాసి అక్షరీకరించాలనీ, అది పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న సాహిత్యవేత్తలపై ఉన్న సామాజిక బాధ్యత అనే అభిప్రాయాలను వారిద్దరూ పంచుకున్నవారే కావడంతో ఆళ్వారుస్వామి మరణానంతరం ఆ బాధ్యతను స్వీకరించారు. ఆ నవలా పరంపరలో తొలి నవలగా 1942 వరకూ ఉన్న స్థితిగతులు ''చిల్లర దేవుళ్లు''లో కనిపిస్తాయి. మరోవైపు కొందరు నిజాం రాజును మహనీయునిగా, ఆ నిజాం రాజ్యస్థితిగతులను ఆదర్శ రాజ్యానికి నమూనాగా పలు రాజకీయ కారణాల నేపథ్యంలో కీర్తించారనీ, ఐతే తమ ఆరోగ్యాన్ని నాశనం చేసుకుని, ప్రాణాన్ని లెక్కచేయక నిజాంను ఎదిరించిన తమకు ఆనాటి దుర్భర స్థితిగతుల్ని ఇలా అభివర్ణిస్తుంటే ఆవేశం వచ్చేదని రంగాచార్య ఒక సందర్భంలో పేర్కొన్నారు. నిజాం రాజ్యంలో బానిసల్లా జీవించిన ప్రజల స్థితిగతులను, మానప్రాణాలను దొరలు కబళించిన తీరును చిల్లర దేవుళ్ళు నవలలో చిత్రించారు. రామిరెడ్డి దొర ఉన్న గ్రామాన్ని, రంగాచార్యులు ఊరు ఊరంతా ఒక్కరికోసం, కాకపోతే కొందరికోసమే అన్నట్లుగా బ్రతుకుతున్నారని పేర్కొన్నారు. ఎందుకంటే ఊరి మొత్తానికి దొర రామిరెడ్డి భవనం, కరణం ఇల్లు ఒక మాదిరిగా, గ్రామ చావిడి పెంకుల ఇల్లు, మిగతా ఊరందరివీ గుడిసెలు. ఈ ఒక్క సన్నివేశం నాటి తెలంగాణ గ్రామ జీవితం ఎలా ఉండేదో తెలుస్తుంది. నిజాం పాలనలో గ్రామాలలో దొరలకు లభించిన

విపరీతమైన అధికారాలతో దొర, కరణం ఊరిని పరి పాలిస్తూ ఉంటారు. చిల్లర దేవుళ్ళు నవలలో కాని, ప్రజల మనిషి నవలలో కాని భూస్వాముల తీరు ఒకే విధముగా వర్ణించబడి ఉన్నది, భూస్వాములు సామాన్య ప్రజల భూమిని ఏదో ఒక విధముగా తమ పేరుమీద స్వాధీనం చేసుకోవడం, దానితో ప్రజలు తిరుగుబాటు చేయడం. తమవి కానీ భూములను స్వాధీనం చేసుకోవడం, ప్రభుత్వ భూములను తమ భూములుగా అజమాయిషి చేయడం సర్వసామ్యం. చిల్లర దేవుళ్ళు నవలలో దొర రామిరెడ్డి తనది కాని భూమిలోని చింతల తోటలో చింతకాయ కోసుకొన్నాడని పిరిగాడిని రామిరెడ్డి తన మనుషులతో వెదికించి సంవత్సరం తర్వాత దొరికేనా పట్టుకొని తెచ్చి కొట్టి చంపించాడు.

ఊర్లోకి ప్రభుత్వ అధికారులు కాని, నిజాం తరపు వారు వచ్చినపుడు తమ ఇండ్లకు అల్లుండ్లు వచ్చినా ఆ ఊర్లో ప్రజలకే అవస్థలు, సకలము ఊరి ప్రజలే భరించే వారు. రామభూపాలరావు ఇంటికి కూతురు అల్లుడు వచ్చినారని కంఠీరవం తల్లి విస్తర్లు కుట్టి ఇవ్వవలసి వచ్చింది, కూతురు అడిగిందని కొమరయ్య ఇంట్లో ఉన్న మంచి ఆవును ఇవ్వవలసి వచ్చింది. కొమరయ్యా కూడా ఇదే మాట అంటాడు దొర ఇంటికి ఎవరొచ్చినా భరించవలసింది మనమేనా!, మరి దొర చేసేదేముంది అంటాడు. నవల చిల్లర దేవుళ్ళు నవలలో కూడా మతాంతీ కరణ చేయడానికి వస్తున్న వారికి రామిరెడ్డి చింతల తోపులో ఇంతజాములు చేద్దాం అంటూ ఒక కులం వారిని బండ్లు ఎట్టి కట్టి అడవికి తోలురి, వాసాలు తెప్పించురి, గౌండ్లోను తాటాకు కొట్టియ్యమనురి, సుతిలి గిట్ల కోమటోన్లకు కట్టుర్రని అని అందరిచేత అన్ని వట్టగనే తెప్పించుకున్నాడు. నవలలో పరిస్థితులు చూస్తూ అధికారులు కూడా సామాన్య ప్రజలను దోపిడీ చేసేవారు. కరణం ఇంటిపైకి లంబాడీలు వచ్చినప్పుడు కరణంకు అండగా వచ్చిన అమీను కుమ్మరి వాండ్లను కుండలు తెమ్మని, మాస్కూరు వాండ్లను బూతులు తిడుతూ ఖందిళ్ళు తెమ్మని, బన్యా గాండ్లు ఇంకా రాలేదు అంటూ, చార్మినార్ సిగరెట్లు కావాలని మండిపడ్డాడు, నిజాముద్దీన్ అనే వాడ్ని పిలిచి కోళ్లు కావాలని తెమ్మన్నాడు.

ఈ విధంగా ఆళ్వారుస్వామి ప్రజల మనిషి నవలలో గాని, దాశరథి రంగాచార్య నవల చిల్లర దేవుళ్ళు నవల రెండిటిలో ఆనాటి ప్రజలపై గ్రామాధికారులుగా వ్యవహరించిన దొరలు, నిజాము తరపున అధికారులు ప్రజలను మనుషులుగా చూచిన దాఖలాలు కనబడ లేదు, అట్టి పరిస్థితులను ఇరువురు రచయితలూ కళ్ళకు కట్టినట్లు సంపూర్ణ గ్రామ వాతావరణాన్ని, ఆనాటి ప్రజల దుర్భర స్థితిగతుల్ని చిత్రించి, ప్రజల పరిస్థితులను ప్రపంచానికి తెలిపి అందరి సహకారం లభించేటట్లుగా ఉద్యమస్ఫూర్తి కలిగించినారు. ఈ విధంగా నవలా సాహిత్యం తెలంగాణాలో అస్తిత్వ పోరాటంలో నవలా ప్రక్రియ ఒక ప్రత్యేకస్థానం పొందినది.

**ఆధార గ్రంథాలు :**

1. ప్రజల మనిషి (వట్టికోట ఆళ్వారుస్వామి) విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
2. చిల్లర దేవుళ్ళు (దాశరథి రంగాచార్యులు) విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.

★★★

BHAVAVEENA
Vol. 22, Issue. 02, February 2025

భావవీణ

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# తెలంగాణ గిరిజన కథా ప్రక్రియ - సామాజిక దృక్పథం

- బి. ప్రవల్లిక, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్.బి.వి.ఆర్.ఆర్.ఉమెన్ కాలేజ్, నారాయణగూడ, హైదరాబాద్.

ఆంగ్లంలో Triber అనే పదానికే సమానార్థకంగా మనం ఆదిమ జాతి, ఆదిమ నివాసి, ఆదివాసి, గిరిజన అనే పేర్లతో వ్యవహరిస్తున్నాం. వీరి విజ్ఞానాన్ని ఆంగ్లంలో Tribal Lore అని అంటారు. మనం దీనికి గిరిజన విజ్ఞానం అంటాం. ఆధునిక తెలంగాణా సాహిత్యంలో నవల, కథ, కవిత్వం, నాటకం ప్రధాన ప్రక్రియల్లో గిరిజనుల సమస్య లను చిత్రిస్తూ పలువురు తెలంగాణా గిరిజనులతో పాటు గిరిజనేతర రచయితలు అల్లం రాజయ్య, ఉప్పల నరసింహం, కాలువ మల్లయ్య, గీతాంజలి, జాతశ్రీ జీవన్, బోయ జంగయ్య, బి.ఎస్. రాములు, ముదిగంటి సుజాతారెడ్డి, తుమ్మేటి రఘోత్తమ రెడ్డి, దిలావర్, పి.చంద్, పైడి చంద్రలత, శెట్టి కాంతారావు, శనిగరం వెంకటేశ్వర్లు (సాహు), పెద్దింటి అశోక్ కుమార్, గోపిభాగ్యలక్ష్మి, తెలంగాణ ప్రాంత గిరిజనుల జీవితాలను కథావస్తువుగా తీసుకొని అనేక కథలు రచించారు. వారిలో ఎ. విద్యా సాగర్, ఫణికుమార్, కేశవరెడ్డి మొదలైనవారు ముఖ్యులు. ఇంకా పూర్తిగా గిరిజన సంస్కృతి, చరిత్ర, సాహిత్యంపైన పరిశోధనలు రావాలి.

**ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణలో గిరిజనులు :**

| గిరిజన తెగ | ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని జిల్లాలు | మాట్లాడేభాష |
|---|---|---|
| అంధ్ | ఆదిలాబాద్ జిల్లాలోని కొండ ప్రాంతాలు | మరాఠీ, తెలుగు |
| ఎరుకల | ఆంధ్రప్రదేశ్ అంతట నివసిస్తున్నారు. | తెలుగు, ఎరుకల |
| కట్టునాయికన్ | ముఖ్యంగా పట్టణప్రాంతంలో వ్యాప్తి చెంది ఉన్నారు. | తెలుగు, ఒరియా |
| కొండకమ్మర | శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి | తెలుగు |
| కొండకాపు | శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి | తెలుగు |
| కొండదొర | శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి | కొండ, కువి, తెలుగు |
| కొండరెడ్డి | ఉభయగోదావరి, ఖమ్మం | తెలుగు |
| కొలాము | ఆదిలాబాదు | కొలామి, తెలుగు |
| కోండు | విశాఖపట్నం, శ్రీకాకుళం | కువి, తెలుగు |
| కోటియా | విశాఖపట్నం, శ్రీకాకుళం | ఒరియా, తెలుగు |
| కోదులు, జాతపు | శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం | కువి, తెలుగు |
| కోయ | ఉ.గోదావరి, ఖమ్మం, వరంగల్ | కోయ, తెలుగు |
| ములియా (లేదా) కులియా | విశాఖపట్నం | ఒరియా, తెలుగు |
| గదబ | విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం | తెలుగు, గదబ |
| గోండు | ఆదిలాబాద్, కరీంనగర్ | గోండి, తెలుగు |
| గౌడు | విశాఖ. శ్రీకాకుళం | తెలుగు |

| | | |
|---|---|---|
| చెంచులు | కర్నూలు, మహబూబ్‌నగర్, ప్రకాశం, గుంటూరు | తెలుగు |
| తోటీలు | ఆదిలాబాద్ | తెలుగు, మరాఠీ |
| ధులియ, పైకోపుటియా | విశాఖపట్నం, విజయనగరం | తెలుగు |
| నక్కల, కుర్వికారన్ | నెల్లూరు, కడప తెలుగు | నక్కల |
| నాయకపోడు, నాయక్ | ఉభయగోదావరి, ఖమ్మం, కరీంనగర్ వరంగల్, ఆదిలాబాద్ | తెలుగు |
| ప్రధానులు, పర్ధాన్‌లు | ఆదిలాబాద్ | గోండి, మరాఠీ, తెలుగు |
| పొరజలు | విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి | వర్జీ, తెలుగు, ఒరియా |
| బగతలు | విశాఖపట్నం, శ్రీకాకుళం | తెలుగు |
| భిల్లులు | ఆదిలాబాదు, మహబూబ్‌నగర్, హైదరాబాద్ | తెలుగు |
| మన్నెదొరలు | విశాఖపట్నం, శ్రీకాకుళం | తెలుగు |
| మాలీలు | విశాఖపట్నం | ఒరియా, తెలుగు |
| మూకదొరలు (లేదా) నూకదొర | శ్రీకాకుళం, విశాఖపట్నం | తెలుగు |
| యానాదులు | ఆంధ్రప్రదేశ్ అంతటా వ్యాపించి ఉన్నారు | తెలుగు |
| రెడ్డిదొర | విశాఖపట్నం | తెలుగు |
| వాల్మీకులు | తూర్పుగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం | తెలుగు |
| సవరలు | శ్రీకాకుళం, విజయనగరం | ఒరియా, తెలుగు, సవర |
| సుగాలీలు | శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలో తప్ప మిగిలిన జిల్లాలన్నిటిలో ఉన్నారు | లమాని (లేదా) లంబాని, తెలుగు |
| బెంథో, ఒరియా | శ్రీకాకుళం, విశాఖపట్నం | ఒరియా, తెలుగు |
| రోన | విశాఖపట్నం, విజయనగరం | తెలుగు, ఒరియా |

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని గిరిజనుల సంఖ్య సుమారుగా 35 అని ప్రభుత్వం అంచనా. శ్రీ వెన్నలకంటి రాఘవయ్యగారు 'చెంచు, కోయ, గోండు, భగత, గదబ, జాతపు, కమ్మర, కట్టునాయక, కొండదొర, కొండకాపు, కొండరెడ్డి, ఖోండు, కొటియ, బెంతొబరియ, కులియ, మాలి, మన్నెదొర, ముఖదొర, పొరజు, రెడ్డిదొర, రోన, సవర, సుగాలి, యానాది, ఎరుకుల, అంధ్, భిల్లు, నాయక్‌పోడ్, కోలం, పర్ధాన్, తోటి, గౌడు, నాయకవాల్మికి' జాతుల్ని పేర్కొన్నారు.

ఆధునిక తెలంగాణ కథా సాహిత్యం విస్తృతంగా వ్యాప్తిలోకి వచ్చింది. గిరిజన సమస్యలు, గిరిజన స్త్రీ ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధాన ఇతివృత్తాలుగా తీసు కొని తెలంగాణ కథా రచయితలు గీతాంజలి, జాతశ్రీ, బోయ జంగయ్య, బి.ఎస్.రాములు, ముదిగంటి సుజాతా రెడ్డి, తుమ్మేటి రఘోత్తమరెడ్డి, పి.చంద్, శనిగరం వెంకటేశ్వర్లు (సాహు), గోపిభాగ్యలక్ష్మి మొదలైన వారు స్త్రీల కథా సాహిత్యాన్ని వెలువరించారు. కొంతమంది తెలుగు ప్రాంత రచయితలు తెలంగాణ ప్రాంత గిరిజన

స్త్రీల జీవితాలను ఇతివృత్తాలుగా తీసుకొని రచనలు చేశారు. వారిలో ఎ.విద్యాసాగర్, ఫణికుమార్, మొదలైన వారు ముఖ్యులు.

'యాడి' కథను గీతాంజలి రాశారు. పేదరికం కారణంగా ఒక లంబాడీ కుటుంబం పదేళ్ళ పాపైన చిట్టిని ఉద్యోగస్తుల ఇంట్లో పనిచేయడానికి పెట్టడంతో, ఆ పాప పడే కష్టాలు, తల్లిని చేరుకోడానికి చేసే ప్రయత్నాలు మనకు కంట తడిపెట్టిస్తాయి.

పి. చంద్ రాసిన 'హత్య' కథలో మానభంగానికి గురై హత్యచేయబడిన ఆదివాసి జంగుబాయి కన్నీటి కథ. గిరిజనులపై జరుగుతున్న హత్యలు ఎవరు చేశారో, ఎందుకు చేస్తున్నారో తెలియని పరిస్థితులను ఈ కథ వివరిస్తుంది. హత్యకథ 'భూనిర్వాసితులు' కథా సంపుటి లోనిది. మహిళలు వ్యభిచారంలోకి నెట్టబడటానికి ప్రధాన కారణం పేదరికం. కుటుంబ పోషణ భారం, కరువు ఏర్పడటం, చేతివృత్తులు నశించటం వల్ల బలవంతంగా వ్యభిచారంలోకి నెట్టబడుతున్నారు. గిరిజన ఆడపిల్లలు బొంబాయివంటి పెద్ద పట్టణాలలో వ్యభిచార కేంద్రాలకు అమ్మబడుతున్నారు. పేదరికాన్ని జయించడానికి మాత్రమే గిరిజన స్త్రీలు వ్యభిచారులుగా మారుతున్నారు. 'బురద' కథను అల్లం రాజయ్య రాశారు. ఈ కథ 'శ్వేతరాత్రులు' కథాసంపుటిలోనిది. కొండమీదకి పెట్టుబడిదారి పరిశ్రమ విస్తరించి కృత్రిమ కరువు సృష్టించింది. అడవిలో నివసించే మనుషులు అడవిపై ఆధారపడి జీవిస్తుంటే అడవి అంతరిస్తుందని అక్కడున్న గిరిజనుల్ని బయటకు తరిమారు ఫారెస్టు అధికారులు. ఫలితంగా పట్టణాలకు వలస వచ్చిన గిరిజన స్త్రీ గోండుబాయి మాట్లాడేవారులేక పొట్టకూటికోసం దారి తప్పుతుంది. మూడురోజుల పసి కందును బిడ్డలు కోల్పోయిన రైతు దంపతులకు 50 రూపాయలకు అమ్మేస్తుంది. గోండు యువకుడు ఆమెను గుర్తించి తమతో తీసుకెళ్లాలనుకుంటాడు కానీ ఆమె కనిపించదు. ఎవరూ రక్షించలేని పట్నం బురదలో కూరుకుపోతుంది ఆ స్త్రీ. అప్పుల ఊబిలో కూరుకు పోతున్న తీరు సాహు "ఐదు రూపాయల కథ"లో చిత్రీక రించారు. ఆదిలాబాద్ గోండు గూడెంలో జరిగిన దాన్ని ఇతివృత్తంగా తీసుకొన్నారు. పేదరికం కారణంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయి. అమాయక గిరిజనుల కష్టాన్ని అప్పు పేరుతో దోచుకొంటుంటాడు. కొమరం జంగు కొడుకు రాంసావుకి అప్పు ఉరిబిగిసింది. తండ్రి చేసిన అప్పు ఐదు వందలు చెల్లించాలని, చెల్లించకపోతే జైలో వేస్తానని షావుకారి బెదిరిస్తాడు. రాంసావు భయపడి బాకీ చెల్లించడానికి సిద్ధపడతాడు. గొండు తెగలమీద వచ్చిన కథల్లో విశిష్టమైనది.

పోడు వ్యవసాయం చేసుకొంటూ సంచార జీవనం గడుపుతున్న గిరిజనుల భూమిని గిరిజనేతరులు కబ్జా చేసిన తీరును చిత్రించిన కథ "ఆక్రమణం" రచయిత ముదిగంటి సుజాత రెడ్డి. ఆకయ దేవర జాతరను చక్కగా వివరించారు. కోయల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని భూమిని గిరిజనేతరులు కాజేస్తారు. భూమిని తిరిగి సంపాదించుకోవాలన్న చైతన్యాన్ని, భూస్వాములపై తిరుగుబాటుని శిరంశెట్టి కాంతారావు "బిగిసిన ఆ పిడి కిళ్ళు" కథలో చిత్రించారు. కోల్పోయిన భూమిని తిరిగి పొందే వరకు పిడికిళ్లు బిగిస్తామని పోలీసులకు, అచ్యుత రామయ్యకు చెప్తారు. ఇందులో గిరిజన చైతన్యం కనబడుతుంది. ప్రభుత్వం అటవీ సంరక్షణలో భాగంగా గిరిజనుల భూమిని ఆక్రమించి తుమ్మచెట్ల ప్లాంటేషన్స్‌గా మారుస్తున్న భూమిని రక్షించుకోడానికి గిరిజన రైతుకూలి సంఘం చేసిన పోరాటాన్ని వివరించిన కథ "భూమికొరకు" ప్రభుత్వం, షావుకార్లు గోడౌన్లలో ధాన్యం దాచుకొంటూ పేదవారికి పంపిణీ చేయకుండా, అన్యాయం చేస్తున్న వారిని శిక్షించకుండా, అడవుల్లో భూమిపైన ఆధారపడి జీవించే వారిని శిక్షిస్తోందని సాహు వివరించారు.

గిరిజనులు ఐక్యమై పోరాటానికి సిద్ధమైన తీరు అల్లంరాజయ్య "మరట్‌తుండుం పాయూనా"లో వివరించారు. నోటీసులొచ్చిన విషయం గూడెమంతా పాకిపోతుంది. గూడెం పెద్ద సోనేరావు గిరిజన రైతు కూలీ సంఘం నడిపిన లింగుతో భూమిని దక్కించు కోవాలని, లింగు గిరిజన రైతుకూలీ సంఘం ద్వారా సాధించిన విజయాలు, నక్సలైట్లు భూమిని దక్కించుకోడానికి సహాయపడిన తీరుని వివరిస్తాడు. గిరిజనులందరు ఐక్యమత్యంగా పోరాడలని అల్లం రాజయ్య చెప్పారు.

శ్రమకు తగిన ఫలితం లేదని రిక్షా శ్రామికుడి శ్రమని "ఘర్మజలానికి.. ఖరీదు కట్టే షరాబు" కథలో కాలువ మల్లయ్య స్పష్టం చేశారు. ఒకతను రిక్షాలో మర్చిపోయిన బ్యాగ్‌ని తిరిగిచ్చినందుకు, రతన్ దొంగతనం చేసాడని పోలీస్ స్టేషన్‌లో అప్పగిస్తాడు. ఇరవై రూపాయలు చెల్లించి విడుదలవుతాడు. రిక్షాలో ముగ్గురు ప్రయాణి కుల్ని ఎక్కించుకొని చెమటలు కారుస్తూ ప్రమాదాలు తప్పించుకుంటూ వెళితే. ఐదు రూపాయిలకు మూడున్నర రూపాయిలు ఇస్తాడు. ధర్మంగా చిందించే ఘర్మజలానికి సరైన ఫలితం ఎవరు చెల్లించగలరు?. రతన్ నిరాశతో వెళ్లిపోతాడు. నిజాయితీకి విలువలేదని రతన్ వాపోయాడు.

గిరిజనేతరుల చేతిలో మోసపోతూ జీవనం సాగిస్తున్న వైనాన్ని గోపిభాగ్యలక్ష్మి "బతుకు పయనం"లో చిత్రీక రించారు. గోండుల్లో వెనుకపడిన పరదాన్ల తెగకి చెందిన సోము ఎద్దులు బండి నడుపుతాడు. గిరిజనేతర సమాజం చేతిలో మోసపోతూ సాగిస్తున్న అడవి బిడ్డల జీవన యానమే బతుకు పయనగాథ. కష్టపడుతున్నా ఫలితం లేకపోవడం, గోండులు నివాసముంటున్న ప్రాంతంలో గిరిజనేతరులు మరాఠాలు, దళితులు వచ్చి కొంత భూమిని సంపాదించుకొని షావుకార్లుగా చలామణి అవుతుంటారు. జగ్గయ్య షావుకారిగా ఈ ప్రాంతంలో గోండులనే పాలేర్లుగా నియమించుకొని ముగ్గురు భార్యలతో, ధనధాన్యాలతో తులతూగుతుంటాడు. ఆదిలాబాద్ అడవుల్లో ఉన్న గోండు తిరుగుబాటు వారి జీవితంలో తిరిగిన మలుపు చుట్టు పక్కల వ్యాపిస్తుంది. అని గొండు తెగల గురించి అల్లం రాజయ్య మలుపు కథలో స్పష్టం చేశారు. కష్టాల నుండి బయట పడటానికి తిరుగుబాటు ధోరణి పరిష్కారంగా భావించిన తీరు బి.ఎస్.రాములు "అడవిలో వెన్నెల"లో చూపించారు. మోతీ మేకలు రిజర్వుఫారెస్టులో ఫారెస్టు అధికారులు ఇస్రూ ఇంటిపై దాడి చేస్తారు. ఇస్రూ కుర్దూని ఆశ్రయిస్తాడు. కుర్దూ కామ్రేడ్ అన్నని ఆశ్రయిస్తాడు. కామ్రేడ్ అన్నల చేతిలోని తుపాకి అడవి జంతువుల్నే కాదు, పీడించే మనుషుల్ని చంపగలదని గిరిజనులందరు అనుకొంటారు. ఇదే అడవిలో ఎదురౌతున్న సమస్యలు ఎదుర్కోడానికి వారికి పరిష్కారం దొరికినట్లౌతుందని రచయిత వివరించాడు.

పోలీసులు కాల్పులు జరుపుతున్నా బెదిరిపోకుండా పోలీసులను గూడెం నుండి తరిమిన తీరుని అల్లం రాజయ్య "తుడుం" అన్న కథ చిత్రించింది. తుడుం మోత వినపడిన ప్రతివ్యక్తి కర్రలు తీసుకొని పోలీసులు చుట్టు గుమికూడుతారు. గిరిజనులు ఏమాత్రం భయపడక పోలీసులకు దారి చూపటానికి వచ్చిన గిరిజనేతర వ్యక్తుల్నిద్దర్ని కొండ తిరిగే దాకా తరిమి తరిమి కొడతారు. పోలీసులు భయపడి పారిపోతారు. గిరిజనులలో చైతన్యం తీసుకురావడానికి ఇటువంటి కథలు దొహదపడతాయి. తండాలోని లంబాడీలను పోలీసులు చితకబాదిన వైనాన్ని "ముట్టడి" కథలో ముదిగంటి సుజాత రెడ్డి చిత్రించారు. మెగ్యానాయక్, తండా నివాసులందరు పోలీసులు చేసిన గాయాలతో బాధపడుతుంటారు. రాత్రి తుపాకులతో వచ్చిన వాళ్లు ఆచూకి చెప్పమని పోలీసులు వేధిస్తారు. అందరు వాళ్ళు ఎక్కడుంటారో తెలియక మౌనంగా ఉంటారు. లంబాడీల నుండి సమాధానం రాకపోయే టప్పటికి గుడెసెల్లోని వస్తువులు, ఆహార పదార్థాలను ధ్వంసం చేస్తారు. అడ్డువచ్చిన వారిపై లాఠీలు ఝుళిపించిన వైనాన్ని రచయిత్రి వివరించారు.

**దాడి :**

అడవిలో నివసిస్తున్న గిరిజనులు నిరంతరం జంతువులు దాడులతో, ప్రకృతివైపరీత్యాలతో సతమత మవుతుంటారు. దానికి తోడు వైద్య సౌకర్యం అందు బాటులో లేక నిస్సహాయంగా ప్రాణాలు కోల్పోతున్న దీన గాథను ఉదయమిత్ర "దాడి" కథలో చిత్రించారు. వాగు నీటి ప్రవాహం చూసి పెద్దోడు భుజాలు మీద గంగారాంని ఎక్కించుకొని చిన్నోడ్ని పట్టుకొని ముగ్గురు కలిసి వాగులో దిగుతారు. ఈ స్థితిలో గంగారాం చేయినొప్పిని మరిచి పోతాడు. కడకు అందరు నీటి ఉధృతిలో కలిసిపోతారు. ప్రాజెక్టులు గిరిజనుల నివాస ప్రాంతంలో ఏర్పాటు చేయడం వల్ల గిరిజన సంస్కృతి అంతరించే ప్రమాదం ఉంది. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన తర్వాత పునరావాసం చూపకపోవడం వల్ల గిరిజనుల మనుగడ అగమ్య

గోచరంగా తయారవుతోంది. పునరావాసం కల్పించి నప్పటికి గోదావరి జిల్లా పాపికొండల్లోనే మరణించడానికి సిద్ధపడేకోయల గాథ "అమానుషం" రచయిత జాతశ్రీ. ప్రభుత్వం నిర్ణయంలో మార్పురాకపోతే అక్కడే ప్రాణాలు వదలి మరుజన్మలో చేపలమై ఆ జలాల్లోనే తిరుగాడు తుంటామని అంటాడు. గిరిజనులకు పోలవరం ప్రాంతంతో ఉన్న అనుబంధాన్ని జగన్నాథంకి బుచ్చి రాములు లేఖ ద్వారా వివరిస్తే, గోపాలం బస్సు ప్రయాణంలో వివరిస్తాడు.

జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టు నిర్మించదలచిన ప్రభుత్వం గిరిజన గూడేలను ఖాళీ చేయించింది. పునరావాసం కల్పించి ఇబ్బంది పడుతున్న తీరుని చిత్రించిన కథ దిలావర్ "అరణ్యరోదన". ప్రాజెక్టువల్ల మానవ సంబంధాలు, సంస్కృతి అంతరిస్తున్న తీరుని గూడెం వదలిన గిరిజనులు పట్టణంలో ఎలా మోసగింపబడుతున్నారో తెల్పుతుందీ కథ. ప్రాజెక్టు నిర్మాణం పనులు చేపట్టడానికి ప్రభుత్వాధికారులు చేసిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన కొండవాసి దీనగాథ, యుద్ధ భూమిగా మారిన పోలవరం తీరుని రచయిత శిరంశెట్టి కాంతారావు "పోరువనం" కథ చిత్రీకరించింది. ముత్తెంరెడ్డి చనిపోయిన వెంటనే కొండరెడ్లను పోలీసులు బంధిస్తారు. ముత్తెంరెడ్డి మరణం ప్రాజెక్టు నిర్మాణం ఆపకలిగితే ఎంతో మంది గిరిజనుల జీవితాలు ప్రకృతి పచ్చగా ఉంటాయని వివరించారు. తిండికి లేక పోయినా గౌరవంగా జీవించాలనుకొనే గోండు వ్యక్తి గాథ ఫణికుమార్ రచించిన "రాజాసాబ్". ఫణికుమార్ గిరిజనుల సిద్ధాంతాల్ని, ఆచారాల్ని గౌరవించాలని తెలుసుకొంటాడు. తినడానికి తిండిలేకపోయిన రాజవంశానికి చెందినవారు కావడం వల్ల ఎవరిని ఆశ్రయించరు. గిరిజనుల సమస్యకు చక్కని పరిష్కార మార్గాలు సూచించిన వయోవృద్ధుని సేవను, అభిప్రాయాలను వ్యక్తీకరించిన కథ "గోండ్వానా భీష్ముడు" ఫణికుమార్ రచించారు. పదోతరగతి చదివిన గిరిజనులనే పాఠశాల అధ్యాపకులుగా నియమిస్తే మంచి ఫలితం ఉంటుందని సూచిస్తాడు. గోండుల జీవన యానంలో వ్యవసాయపు పని ప్రారంభమైనప్పటి నుండి పంట చేతికొచ్చే దాక ప్రతి పనికి కోడిని బలివ్వడం సంప్రదాయం. నిరుపేదలయినా అప్పోసప్పో చేసి సంప్రదాయాన్ని కొనసాగించటానికి బద్ధుడై అప్పుల ఊబిలో కూరుకు పోయే తీరుని "కాయిదా" కథలో సాహు చిత్రించారు. ఈ కథలో గోండుల సంస్కృతి, సంప్రదాయాలను చక్కగా వివరించారు. గోండు తెగలోని వివాహ సంప్రదాయం కొనసాగించలేక పడుతున్న అవస్థలను సాహు "పెళ్ళి కావాలి" అన్న కథలో చిత్రించారు. సమాజంలో గిరిజనులు పలురకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. గిరిజనులకు గిరిజనేతర వ్యక్తులతో సంబంధం ఏర్పడినప్పటి నుండే సమస్యలు ప్రారంభమయ్యాయి. జంతువులకంటే గిరిజనేతర మానవున్ని చూస్తే చాలా భయపడతారు. గిరిజనుల సంస్కృతి, గిరిజన పోరాటాలు, గిరిజన సమస్యలు, తెలుగు కథా సాహిత్యంలో గిరిజన జీవితాలను చిత్రించిన కథల ఇతివృత్తాల పరిశీలన చేయడం జరిగింది. గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు, భాష రోజురోజుకీ అంతరించి పోతుంది. ఈ సంస్కృతిని పరిరక్షించుకోవడం కొరకు గిరిజనులు, ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు నడుము బిగించాలి.

**ఆధార గ్రంథాలు :**

1. ఎన్.భక్తవత్సల రెడ్డి (సం), జానపద విజ్ఞాన దర్శిని, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, వరంగల్.
2. తెలుగు గిరిజన సాహిత్య వ్యాసాల సంకలనం- బండ్ల పబ్లికేషన్స్, హైదరాబాద్.
3. వాఙ్మయ త్రైమాసిక పరిశోధనా పత్రిక, జూలై-సెప్టెంబరు, 2007.
4. హస్నైన్ -నదీం- భారతీయ గిరిజనులు, ఓరియంట్ లాజ్మిన్, హైదరాబాద్.

★★★

# గూడ అంజయ్య - పొలిమేర నవల ఒక పరిశీలన

- ఫుల్ల కుమారస్వామి, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

1980 తర్వాత తెలుగు దళిత సాహిత్యంలో ఒక తుఫాన్ చెలరేగింది. అగ్రవర్ణ భావజాలాన్ని విమర్శిస్తూ, దళిత సంస్కృతిని విశ్లేషిస్తూ దళిత సాహిత్యం ఉద్యమ స్థాయిలో వెలువడింది. ఇందుకు తెలుగు పత్రికలూ ఎంతో సహకరించాయి. అనేక దళిత పత్రికలు ఆవిర్భ వించాయి. వందలాది దళిత కవితా సంపుటాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యం నుండే చాలామంది దళిత కవులు పుట్టుకొచ్చారు. సమకాలీన సంఘటనలనూ, ఉద్యమాలను పునాదులుగా చేసుకొని కవిత్వాన్ని సృష్టించారు. కవిత్వం తర్వాత కథానికలు ఎక్కువగా వచ్చాయి. దళలిత, దళితేతర రచయితలు సమకాలీన దళిత సమస్యలను వాస్తవిక దృక్పథంతో విశ్లేషిస్తూ కథానికలు రాశారు. కథా సంకలనాలు అసంఖ్యాకంగా వెలువడ్డాయి. కొందరు రచయితలు తమ దళిత కథానిక లను ప్రత్యేక సంకలనాలుగా ప్రచురించారు. ఈ కాలం లోనే దళితుల అస్పృశ్యత, ఆర్థిక స్థితిగతులూ, జీవన వైవిధ్యం వంటి అంశాలను విశ్లేషిస్తూ దాదాపు ముప్పై వరకూ నాటకాలు, నాటికలు వెలువడ్డాయి. మారుతున్న సమాజానికి అనుగుణంగా మారవలసిన దళిత చైతన్యాన్ని ఈ నాటికలు సూచిస్తాయి. దళిత మానవ హక్కులను గుర్తు చేస్తాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే మార్క్సిస్టు దృక్పథం నుండి కూడా దళిత సాహిత్యం వెలువడింది. వీటికి ప్రధానంగా అరుణతార, ప్రజా సాహితి వంటి పత్రికలు ఎంతో ప్రోత్సాహాన్ని అందించాయి. వీటితో పాటు గత శతాబ్దంలో తెలుగు నవల కూడా వాస్తవికమైన దళిత చైతన్యాన్ని ఆహ్వానించింది.

### తెలంగాణ గుండె దరువు గూడ అంజయ్య :

సహజకవి, విప్లవ భావకుడు, తెలంగాణ గుండె దరువు గూడ అంజయ్య, తెలుగు ప్రజానీకానికి పరిచయం అక్కరలేని పేరు. 'ఊరుమనదిరా ఈ వాడ మనదిరా', అయ్యోడివా నువ్వు అవ్వోడివా? తెలంగాణోడికి తోటి పాలోడివా? అంటూ తెలంగాణ ప్రజానీకాన్ని ఒక ఊపు ఊపిన వ్యక్తి గూడ అంజయ్య. ఆకాంక్షలను, లక్ష్యాలను మార్చుకొని తలవంచుకొని పోతున్న వారి మధ్య - మళ్ళీ జన్మంటూ ఉంటే మిగిలిపోయిన తన స్వరూపాన్ని నిజం చేసుకోవడానికి కొనసాగింపుగా ఇట్లానే పుట్త అనుకుంటూ పిడికిలి బిగించి వాగ్దానం చేస్తూ నిష్క్రమించిన ప్రజల మనిషి గూడ అంజయ్య.

### ఉద్యమ బాట :

తాను నమ్మిన సిద్దాంతం కోసం విశ్వాసాల కోసం, అంకితమైన ఎందరో శ్రమజీవుల త్యాగాల బలిదానం మరెందరో వీరుల అమరత్వమే 'పొలిమేర' నవల. గూడ అంజయ్య తన ముప్పయి సంవత్సరాల క్రితం తన చుట్టూ అలుముకున్న ఆనాటి పరిస్థితులను అక్షరబద్ధం చేస్తూపోతే అదే నవలగా రూపుదిద్దుకుంది.

ఈ నవలకు నామకరణం ప్రదేశ సూచకంగా చేయ బడింది. పొలిమేర అంటే సరిహద్దు. యుద్ధం సరిహద్దు దాటాలని రాయబడిన నవల ఇది. సమాజంలో వున్న సమస్యలను ఎదుర్కొనే యుద్ధం పొలిమేర నవల. అన్నలు సమాజంలో వున్న సమస్యలను పొలిమేర దాటించారు. ఆ సమస్యను పొలిమేర దాటించడానికి అనేక పొలిమేర లలో వాళ్ళు పర్యటించారు. అందుకే రచయిత అన్నలు తిరిగిన సరిహద్దులను తీసుకొని ప్రదేశ సూచకంగా ఈ నవలకు 'పొలిమేర' అని నామకరణం చేశ్వాడు. నమ్మిన విశ్వాసాల కోసం అంకితమైనెందరో శ్రమజీవుల త్యాగాల బలిదానం, మరెందరో వీరుల అమరత్వం ఇతివృత్తంగా పొలిమేర నవల రూపుదిద్దుకుంది. ఈ నవల మొదటి ముద్రణ 2008. రెండవ ముద్రణ 2012లో జరిగింది.

ఒక రకంగా చెప్పాలంటే ఈ నవల ఆత్మాశ్రయ పద్ధతిలో రాయబడింది. మానవ సంబంధాలు, యువకుల అక్రమ నిర్బంధాలు, నమ్మిన విశ్వాసాల కోసం అంకితమై పని చేస్తున్న శ్రమజీవుల త్యాగాలు మొదలైన

BHAVAVEENA
Vol. 22, Issue. 02, February 2025

భావవీణ

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

విషయాలన్నీ రచయిత ఆత్మీయ పద్ధతిలో తెలియజేశారు. ఈ నవలలో గోపి పాత్ర ఆదర్శప్రాయమైనది. గోపి దళ సభ్యులతో తిరిగినప్పటికీ, చివరకు మంచి ఉద్యోగం తెచ్చుకొని జీవితంలో ఉన్నత స్థితికి రావడం ఆదర్శవంతంగా చెప్పవచ్చు. ఈ నవల మొత్తం తెలంగాణ భాషలో పాత్రోచిత భాష, ప్రాంతీయ పదాలు, వాక్య నిర్మాణం, చిన్న పదాల నుండి వాక్యాలు, పెద్ద వాక్యాలుగా భావోద్వేగాలను తెలియజేస్తున్నాయి.

1975 జూన్ 25వ తేది అర్ధరాత్రి నుంచి ఎమర్జెన్సీ అని, అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నిర్ణయించింది. ఎన్నో లక్షల మందిని అరెస్టు చేసింది. కొట్టి కాల్చి చంపేశారు. చాలామందికి మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందా? స్వాతంత్ర్యం వచ్చిన దేశంలో ఇలా కూడా ఉందా అని చాలామంది ప్రశ్నించారు. అప్పుడు ఇందిరా గాంధీ లోక్‌సభ నుండి పోటీ చేస్తే సోషలిస్టు పార్టీ నిర్మాత రామ్ మనోహర్ లోహియా సహచరుడైన రాజ్ నారాయణ్ ఆ ఎన్నిక చెల్లదని, ఎన్నికల్లో చాలా దందాలు చేసి గెలిచిందని కోర్టుకు వెళ్లాడు. అవును, అక్రమాలు జరిగినవి కనుక, ఈ గెలుపు గెలుపు కాదు, ఆ ఎన్నిక చెల్లదు అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

అత్యంత వెనుకవడిన జిల్లాగా పిలువబడే ఆదిలాబాదులోని దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో 1955లో దళిత కులంలో పుట్టాడు అంజయ్య. నూనూగు మీసాల వయసులోనే సామాజిక వివక్షను, ఆర్థిక అసమానతలను గ్రహించి ఆగ్రహించడమే శ్వాసగా మలుచుకున్నాడు. బడికిపోతున్న దారిలోనే తనముందు ఏదో గొణుక్కుంటూ పోతున్న రైతును పలకరించగా "ఊరిడిసి పోవన్నా... ఉరిపెట్టుకోవన్నా..." అన్న మాటలే తన తొలి పాటకు అన్న ప్రాసన చేశాయని గూడ అంజయ్య ఓ చోట పేర్కొన్నాడు. తను కళ్లారా చూసిన కష్టాలకు, వాటిని అనుభవిస్తున్న వారి నోట వచ్చిన మాటల స్ఫూర్తిగా పాటలల్లడం అంజన్నకు బాల్యంలోనే అబ్బిన విద్య. అప్పుడప్పుడే చాపకింద నీరులా ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో విప్లవోద్యమ నిర్మాణం జరుగుతోంది. ఈ పెత్తందార్ల పాలనలో పీడిత జనానికి విముక్తి లేదని, జన ఐక్యతతో ప్రజోద్యమాల ద్వారా శ్రామిక రాజ్యం స్థాపించడమే ఏకైక మార్గమని భావించి ఉద్యమబాటలో అడుగుపెట్టాడు.

1975 నాటి ఎమర్జెన్సీ చీకటి రోజుల నేపథ్యంలో విప్లవ విద్యార్థి నాయకుడు, ప్రజా గాయకుడు 'గోపి' ప్రధాన పాత్రను కేంద్ర బిందువుగా తీసుకొని ఆనాటి సామాజిక, రాజకీయ పరిణామలను చక్కటి కథా కథనంతో ముందుకు నడిపించాడు గూడ అంజయ్య.

గోపి తన నవలలో ప్రధాన పాత్రధారుడు. ఈ నవల మొత్తం కూడా ఉత్తమ పురుషలో కొనసాగుతుంది. ఈ నవల మొత్తం కూడా గోపి మాట్లాడుతున్నట్లుగా ఉంటుంది. ఈ నవల ఒక గతకాలపు చరిత్రగా చెప్పవచ్చు. ఉత్తర తెలంగాణలో మొదలైన తన ప్రయాణం హైదరాబాద్, నల్లగొండ ప్రాంతాలను కలెదిరిగి ప్రజాసేవ, విద్యార్థి ఉద్యమాలు, కార్మిక ఉద్యమాలు రైతు ఉద్యమాలకు అండగా నిలబడి పేద ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి గోపి. అలియాస్ గోపన్న అలియాస్ సూర్యం. హైదరాబాద్ పరిసర ప్రాంత ప్రభుత్వ హాస్టల్‌లో ఉండి చదువుకుంటూ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ, పాటలు పాడుతూ సామాన్య ప్రజలను చైతన్యం చేసే వ్యక్తి గోపి. గోపి అంటే యుక్త వయస్కుడు కాదు. చదువుకునే విద్యార్థి. అయినా ప్రపంచ సమస్యలపై ప్రజా సమస్యలపై, మంచి పట్టున్న వ్యక్తి గోపి. అందుకే తన స్వంత జీవితాన్ని లెక్క చేయకుండా బస్తీ ప్రజల జీవితాలకు వెలుగు నింపడానికి, బస్తీ రాజకీయాలను బద్దలు కొట్టడానికి, రెండు పూటల తిండి తిని అక్కడి విద్యార్థులను, కార్మికులను, మహిళలను విద్యను అందించిన వ్యక్తి గోపి.

**పొలిమేర :**

ఈ నవల ఇలా ప్రారంభమవుతుంది. "చీకటి.. కాటుక తీరు చీకటి.. కందెనలాంటి చీకటి.. చీకటి.. చీకటి.. మంగులం మసి తీరు చీకటి.. మసికుండ లాంటి చీకటి.. చిమ్మ చీకటి.. చీకటి.. చీకటి'...'

జూన్ మాసం 1975వ సంవత్సరం మొత్తం భారతదేశము చీకటి. రాజకీయ చీకటి. పదవుల కోసం

చీకటి.. కాలేజీలకు, కార్ఖానాలు కటిక చీకటి.. అన్నీ చీకటిలలో చిక్కిపోయాయి. హక్కులు లేవు. పౌర హక్కులు లేవు. కోర్టులు, న్యాయ స్థానాలు బెల్లంకొట్టిన రాళ్ళయి పోయాయి. మీసా.. డిఐఆర్ లాంటి చట్టాల ఇనుప పాదాల కింద భారత ప్రజలు అణచివేయబడు తున్న చీకటి. మరీ ముఖ్యంగా రాజకీయ ప్రతిపక్షాల నాయకులు, ఎందరో యువతీ యువకులు జైలు గోడల మధ్య బందీలైన విప్లవకారులు...

మరెందరో యువకుల కోసం వేట. పట్టపగలే వేట. మనుషుల మధ్య మనుషుల కొరకు వేట. కనిపిస్తే కాల్చివేత. తలకు వెల, తెగిపడిన తలలకు వెల. మొండా నికి వెల. ప్రాణంతో పట్టిస్తే వెల. మనలో మనమే నేరస్థులం. తను జన్మించిన గడ్డ మీదనే తాను దోషి. తనో నేరస్థుడు. ''ఎమర్జెన్సీ విధించినప్పటి నుడి పాతనగరంలో వున్న నా రూముకు వెళ్ళాలంటే నాకసలు వీలు లేకుండా పోయింది. రెండు, మూడు నెలలు గడిచిపోవచ్చు. లాల్చీ, పైజామా, నెత్తిమీద టోపీ ధరించి ముస్లిం పిల్లవాడి వేషంలో పాతసైకిల్‌పై తిరుగుతూ పార్టీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాను. ఎక్కడికెళ్ళినా భయం. మా వద్దకు రావద్దంటే మా వద్దకు రావద్దు అంటూ షెల్టర్ ఇచ్చే సానుభూతి పరులు గజగజ వణికిపోతున్నారు.

మరొక్క పక్క కన్పిస్తే చేస్తారు. కత్తి మీద సాములాంటి జీవితం. చావుతో చెలగాటం. ప్రతిక్షనం బతకడం. ప్రతిక్షణం చావడం. వీటికి మించి ప్రజల కోసం త్యాగం చేస్తున్నామనే సంతృప్తి. ఆందోళన జీవితంలో ఉండే ఒక పట్టుదల, త్యాగం చేయాలనే ఆలోచన. మనకంటే ముందే ఎందరో చనిపోయారు. ఈ మహోద్యమంలో ''మనం చివరివాళ్ళం కాము. మొదటివాళ్ళం కాము'' అంటూ ఈ నవల ప్రారంభమవుతుంది. అంటే చాలా క్లిష్టమైన పరిస్థితులతో ఈ నవల ముందుకు నడుస్తుంది. ఈ ప్రయాణంలో గోపి ఒక విప్లవ భావాలతో పని చేసే వ్యక్తి. ఎక్కడ తన స్వార్థాన్ని చూపించకుండా తన జీవితం మొత్తం సాధారణ ప్రజలకే అంకితం అనే భావనలో పనిచేస్తాడు.

గోపి సరిగ్గా పదవ తరగతి పాస్ అయి ఇంటర్ చదివే విద్యార్థి. అలాంటి విద్యార్థి తన దేశ పరిస్థితులను అవగతం చేసుకొని, తన జీవితాన్ని మొత్తం సమాజ సేవకు అంకితం చేయాలనే దృఢ సంకల్పంతో, ఎక్కడా వేటికి లొంగక నిజాయితీతో హైదరాబాద్ పాతబస్తీ ప్రజల కోసం, వారి చైతన్యం కోసం జీవనం గడుపుతాడు. ఈ పాత్రను ఎంతో అద్భుతంగా చిత్రించాడు రచయిత.

**ఆధార గ్రంథాలు :**

1. అంజయ్య గూడ, 2012, పొలిమేర, నవోదయ బుక్ హౌస్, హైదరాబాద్.
2. ఆనందరామం సి., 1994, నవలా విమర్శ, పద్మావతి ప్రింటర్స్, హైదరాబాద్.
3. కాత్యాయని విద్మహే, 1995, 'తెలుగు నవలా కథానిక - విమర్శ పరిణామం', చరిత్ర ప్రచురణలు, హైదరాబాద్.
4. ప్రసన్నాంజనేయులు ఎమ్., 2007, ''విశ్వనాథ నవలా శిల్పం, స్వీయ ప్రచురణలు, నెల్లూరు.
5. మల్లయ్య కాలువ, 2015, మాదిగ విజయం, సామాజిక భారత్, బి.వి.వి. ఛారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్.
6. మధుసూదనరావు త్రిపురనేని, 1997, 'సాహిత్యంలో వస్తు శిల్పాలు', పర్స్పెక్టివ్ పబ్లికేషన్స్, హైదరాబాద్.

★★★

# ఆధునిక సాహిత్యంలో పత్రికల భాష

- వి. ఎల్. నరసింహారావు, పరిశోధక విద్యార్థి

**భాష-స్వరూప స్వభావాలు :**

మానవుడు సంఘజీవి, సహజీవనంలో తనభావాలను ఇతరులకు తెలిపి, ఇతరుల భావాలను తెలుసు కోవాలనుకొంటాడు. దీనికి సైగలు, సంజ్ఞలు, సంకేతాలు, భాష (ధ్వనిరూపం, లేఖనరూపం, ముద్రితరూపం), మొదలైన మార్గాలను అనుసరిస్తాడు. నాగవయవాల నుండి వెలువడే అర్థవంతమైన ధ్వనుల సమాహారానికే 'భాష' అని పేరు. భాషకు వాక్కు ప్రాథమిక రూపం లేఖనం ద్వితీయరూపం, ముద్రణ తృతీయరూపం. ఇవి భాషకు పరిపూరకాలే. కానీ, భేదకాలు కావు. ప్రపంచంలో వేలాది భాషలకు లిపి లేదు. లిపులున్నా అనేక భాషలు ఇటీవలి వరకు ముద్రణకు నోచుకోలేదు. భాషవల్ల ప్రధానంగా రెండు ప్రయోజనాలు ఉన్నాయి. అవి - 1. భాషా వ్యవహర్తల మధ్య " భావప్రసారం, 2. భావ ప్రసారంతోపాటు హృదయాహ్లాదం, ఇందులో మొదటిది ప్రాథమికం, రెండవది గౌణం. ఈ ప్రయోజ నాల కోసం వాడే భాషను 'వరుసగా శాస్త్రభాష' అని, 'సాహిత్యభాష' అని పిలుస్తాం. 'విషయాన్ని సహజంగా వివరిస్తే శాస్త్రభాష అవుతుంది. అలాకాకుండా సృజనాత్మకం (అలంకారికం, కళాత్మకం, కవితాత్మకంగా అభివర్ణిస్తే సాహిత్యభాష అవుతుంది. ఆయా సందర్భాలనుబట్టి శాస్త్రభాషను, సాహిత్యభాషను వాడతారు..

"Like other human behaviour that (language) has a mental and physical component, language presumbly can be in either relam: 1.Outer aspects of the language are phonology, morphology, lexicon and syn— tax.. 2, Inner aspects of the language are syntaxand semantics. Language is a psychological as well as Social phenomenon, the aspects: designated as 'outer' have also their 'inner components' Rober L.Chapmanyu.

"ప్రతిభాషలో నిర్మాణం విషయంలో రెండు భాగా లుంటాయి. అవి 1. బాహ్య నిర్మాణం, 2. అంతర నిర్మాణం. భాషలో ఉండే వర్ణాలు, పదాలు బాహ్య నిర్మాణానికి చెందినవి కాగా పదానికి పదానికి మధ్యగల సంబంధం, వాక్యరచన అంతర నిర్మాణానికి చెందిన విషయాలు" అని నాయని కృష్ణకుమారి తెలిపారు, "భాష అంటే స్వయం ప్రవర్ధమానమయ్యే జీవద్వస్తువు కాదు. వ్యవహర్తల సామూహిక మానసిక వ్యాపార ఫలితంగా ప్రభావితమైంది. భాషకు అటువైయక్తికమూ, ఇటు సామాజికమూ అనే రెండు ముఖాలున్నాయి. సంస్కృతిని ఆలంబనగా చేసుకుని భాష ప్రవర్ధమానవుతుంది. అందువల్ల భాషకు, సంస్కృతికి మధ్య అవినాభావ సంబంధ ఉంది. సంస్కృతి అంతరాల వల్ల భాషల్లో వైవిధ్యాలున్నాయి. ధ్వనులు, పద నిర్మాణం, శబ్దార్థ సంబంధం మొదలైన భాషాంశాల్లో అంతరం కనబడు తున్నది. ఆయా భాషా సమాజాల భౌగోళిక (నైసర్గిక) - స్వరూపం. భౌతిక వస్తు సముదాయం, (మత) ఆచార వ్యవహారాలు, ఆధ్యాత్మిక చింతన, సాంఘిక జీవనం, భాషాప్రయోగ నిషేధాలు వంటి అంశాలవల్ల భిన్నభాషల్లో భావాభివ్యక్తులు (పదాలు) ఉండటానికి లేకపోవడానికి హేతువులవుతాయి. దీనికి ఆ భాషా - వ్యవహర్తల సామాజిక, ఆర్థిక, రాజకీయ, వైజ్ఞానికాది రంగాల ప్రగతులు, వారి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు దోహదపడతాయి. భాషా వికాసం కొంతవరకు భౌగోళిక పరిస్థితుల మీద ఆధారపడి ఉంటుంది. ఆయా భాషా, సంస్కృతుల భౌగోళిక స్వరూపం, మతం, సామాజిక జీవనం, ఇతర అంశాలను తులనాత్మకంగా పరిశీలిస్తే భాషా వైవిధ్యం, ఆయా భాషల్లో భావాలు (పదాలు) ఉండటం, లేకపోవడం తెలుస్తుంది.

భాష మానసికమైంది. వ్యవహర్తల మానసిక వైఖరిని బట్టి, అభివ్యక్తి తీరుమారుతుంది. అంతేకాక భావాన్ని వ్యక్తం చేయాల్సిన తీరునుబట్టి కూడా భాషా ప్రయోగంలో

మార్పు వస్తుంది. అంటే ఒకే భావాన్ని పరిపరి విధాలుగా వెల్లడించాలనుకున్నప్పుడు భాషా ప్రయోగంలో మార్పు కలుగుతుంది. తద్వారా భాషలో నూతన పదకల్పనలు, నిర్మాణాలు ఏర్పడతాయి. పదరాశి పెరుగుతుంది. అయితే భాషావ్యవహర్తల సృజనాత్మకశక్తిపై ఆధారపడి భావాభివ్యక్తి తీరులుంటాయి. సృజనకు ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం కావాలి. తద్వారా భాషా సమాజంలో ఒకే భావాన్ని వ్యక్తం చేయడానికి అనేక పదాలు ఏర్పడతాయి. అయితే ఈ పదరాశినంతటిని ఏ ఒక్కరూ ''నిత్య వ్యవహారంలో ప్రయోగించాల్సిన అవసరంకానీ, అవకాశం కానీ ఉండవకపోవచ్చు. సృష్టిలోని ప్రతి వస్తువుకు మార్పు సహజం. దీనికి భాష మినహాయింపు కాదు. ఇది కాలాంతరాల్లోనూ, సమకాలికంగానూ మారుతుంది. దీన్ని అరికట్టడం ఎవరికీ సాధ్యం కాదు. భాషతో ఏకరూపత, స్థిరరూపం ఉండటం అసాధ్యం. ప్రాంతం, ప్రక్రియ, కులం, వృత్తి, విద్య, ఆర్థిక స్తోమత, వయస్సు, స్త్రీ-పురుషుడు మొదలైన అంశాలనుబట్టి సమకాలికభాషలో భేదాలుంటాయి. అభివ్యక్తి తీరునుబట్టి, రచన ప్రక్రియనుబట్టి భాషలో మార్పు కనబడుతుంది. ప్రపంచంలో ప్రతి వ్యవస్థ మారుతున్నది. భాష కూడా ఒక వ్యవస్థ. కాబట్టి దీనికి మినహాయింపు లేదు. భాష సమాకలీన అవసరాలకు అనుగుణంగా మారుతుంది. నన్నయ భారత భాషకు, శివకవుల భాషకు, తిక్కన భాషకు అంతరం ఉంది. ఆ తరువాతి కాలంలో వచ్చిన కవుల భాషలో భేదం కనబడుతున్నది. చిన్నయసూరి, కందుకూరి, గురజాడ, ఆధునిక రచయితల వచన రచనల్లో శైలీభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాలానుగుణంగా భాషలో మార్పు వస్తున్నది. సమకాలికంగానూ, కాలాంతరాల్లోనూ భాష మారుతున్నది. సమకాలీన అభివ్యక్తికి యోగ్యంకాని నిర్మానాలు నశిస్తు న్నాయి, యోగ్యమైనవి నిలుస్తున్నాయి. అవసరమైన నూతన నిర్మాణాలు ఆవిర్భవిస్తున్నాయి. తద్వారా భాషలో కొత్తరూపాలు ఏర్పడుతున్నాయి. అంటే - భాష నిరంతరం ఆధునికీకరణ (ఆధునీకరణ) /నవీనీకరణ (నవీకరణ) చెందుతున్నదని అర్థం, ఆధునీకరణ, నవీకరణలను పర్యాయపదాలుగా గ్రహించడమైంది. భాషను ఆధునీకరించాలి, నవీకరించాలి అనే మాటలు వినవస్తున్నాయి. అపుడు మార్పు కంటే ఆధునీకరణ భిన్నమని, రెండిటి మధ్య అంతరం ఉందని భావించాల్సిన అవకాశం లేకపోలేదు.

అందువల్ల ఇవి ప్రవర్తిల్లే తీరులోకానీ, ఫలితంలోకానీ, తెలుగుభాష - ఆధునీకరణలో- పత్రికలు, వివిధ సంస్థల పాత్ర భాష-స్వరూప స్వభావాలు మానవుడు సంఘజీవి సహజీవనంలో తనభావాలను ఇతరులకు తెలిపి, ఇతరుల భావాలను తెలుసుకోవాలనుకొంటాడు, దీనికి సైగలు, సంజ్ఞలు, సంకేతాలు, భాష (ధ్వనిరూపం, లేఖనరూపం, ముద్రితరూపం) మొదలైన మార్గాలను అనుసరిస్తాడు. నాగవయవాల నుండి వెలువడే అర్థవంత మైన ధ్వనుల సమాహారానికే 'భాష' అని పేరు, భాషకు, వాక్కు ప్రాథమిక : రూపం, లేఖనం ద్వితీయరూపం, ముద్రణ తృతీయరూపం. ఇవి భాషకు పరిపూరకాలే. కానీ, భేదకాలు కావు. ప్రపంచంలో వేలాది భాషలకు లిపి లేదు. లిపులున్నా అనేక భాషలు ఇటీవలి వరకు ముద్రణకు నోచుకోలేదు. భాషవల్ల ప్రధానంగా రెండు ప్రయోజనాలు ఉన్నాయి. అవి - 1. భాషా వ్యవహర్తల మధ్య ''భావ ప్రసారం, 2. భావ ప్రసారంతోపాటు హృదయా హ్లాదం, ఇందులో మొదటిది ప్రాథమికం, రెండవది గౌణం. ఈ ప్రయోజనాల కోసం వాడే భాషను 'వరుసగా శాస్త్రభాష' అని, 'సాహిత్యభాష' అని పిలుస్తాం. 'విషయాన్ని సహజంగా వివరిస్తే శాస్త్రభాష అవుతుంది. అలాకాకుండా సృజనాత్మకం (ఆలంకారికం, కళాత్మకం, కవితాత్మకంగా అభివర్ణిస్తే సాహిత్యభాష అవుతుంది. ఆయా సందర్భాలనుబట్టి శాస్త్రభాషను, సాహిత్యభాషను వాడతారు.

"Like other human behaviour that (language) has a mental and physical component, language presumbly can be in either relam : 1. Outer aspects of the language are phonology, morphology, lexicon and syn— tax.. 2. Inner aspects of the language are syntaxand semantics. Language is a psychological as well as Social phenomenon, the aspects: designated

as 'outer' have also their 'inner components' Rober L.Chapmanyu

"ప్రతిభాషలో నిర్మాణం విషయంలో రెండు భాగాలుంటాయి. అవి 1. బాహ్య నిర్మాణం, 2. అంతర నిర్మాణం. భాషలో ఉండే వర్ణాలు, పదాలు బాహ్య నిర్మాణానికి చెందినవి కాగా పదానికి పదానికి మధ్యగల సంబంధం, వాక్యరచన అంతర నిర్మాణానికి చెందిన విషయాలు" అని నాయని కృష్ణకుమారి తెలిపారు, "భాష అంటే స్వయం ప్రవర్ధమానమయ్యే జీవద్వస్తువు కాదు. వ్యవహర్తల సామూహిక మానసిక వ్యాపార ఫలితంగా ప్రభావితమైంది. భాషకు అటువైయక్తికమూ, ఇటు సామాజికమూ అనే రెండు ముఖాలున్నాయి. సంస్కృతిని ఆలంబనగా చేసుకుని భాష ప్రవర్ధమానవుతుంది. అందువల్ల భాషకు, సంస్క ృతికి మధ్య అవినాభావ సంబంధ ఉంది. సంస్క ృతి అంతరాల వల్ల భాషల్లో వైవిధ్యాలున్నాయి. ధ్వనులు, పద నిర్మాణం, శబ్దార్థ సంబంధం మొదలైన భాషాంశాల్లో అంతరం కనబడుతున్నది. ఆయా భాషా సమాజాల భౌగోళిక (నైసర్గిక) - స్వరూపం. భౌతిక వస్తు సముదాయం, (మత) ఆచార వ్యవహారాలు, ఆధ్యాత్మిక చింతన, సాంఘిక జీవనం, భాషాప్రయోగ నిషేధాలు వంటి అంశాలవల్ల భిన్నభాషల్లో భావాభివ్యక్తులు (పదాలు) ఉండటానికి లేకపోవడానికి హేతువులవుతాయి. దీనికి ఆ భాషా - వ్యవహర్తల సామాజిక, ఆర్థిక, రాజకీయ, వైజ్ఞానికాది రంగాల ప్రగతులు, వారి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు దోహదపడతాయి. భాషా వికాసం కొంతవరకు భౌగోళిక పరిస్థితుల మీద ఆధారపడి ఉంటుంది.

ఆయా భాషా, సంస్కృతుల భౌగోళిక స్వరూపం, మతం, సామాజిక జీవనం, ఇతర అంశాలను తులనాత్మకంగా పరిశీలిస్తే భాషా వైవిధ్యం, ఆయా భాషల్లో భావాలు (పదాలు) ఉండటం, లేకపోవడం తెలుస్తుంది. భాష మానసికమైంది. వ్యవహర్తల మానసిక వైఖరిని బట్టి, అభివ్యక్తి తీరుమారుతుంది. అంతేకాక భావాన్ని వ్యక్తం చేయాల్సిన తీరునుబట్టి కూడా భాషా ప్రయోగంలో మార్పు వస్తుంది. అంటే ఒకే భావాన్ని పరిపరి విధాలుగా వెల్లడించాలనుకున్నప్పుడు భాషా ప్రయోగంలో మార్పు కలుగుతుంది. తద్వారా భాషలో నూతన పదకల్పనలు, నిర్మాణాలు ఏర్పడతాయి. పదరాశి పెరుగుతుంది. అయితే భాషావ్యవహర్తల సృజనాత్మకశక్తిపై ఆధారపడి భావాభివ్యక్తి తీరులుంటాయి. స ృజనకు ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం కావాలి. తద్వారా భాషా సమాజంలో ఒకే భావాన్ని వ్యక్తం చేయడానికి అనేక పదాలు ఏర్పడతాయి. అయితే ఈ పదరాశినంతటిని ఏ ఒక్కరూ "నిత్య వ్యవహారంలో ప్రయోగించాల్సిన అవసరంకానీ, అవకాశం కానీ ఉండవకపోవచ్చు. స ృష్టిలోని ప్రతి వస్తువుకు మార్పు సహజం. దీనికి భాష మినహాయింపు కాదు. ఇది కాలాంతరాల్లోనూ, సమకాలికంగానూ మారుతుంది. దీన్ని అరికట్టడం ఎవరికీ సాధ్యం కాదు. భాషతో ఏకరూపత, స్థిరరూపం ఉండటం అసాధ్యం. ప్రాంతం, ప్రక్రియ, కులం, వృత్తి, విద్య, ఆర్థిక స్తోమత, వయస్సు, స్త్రీ-పురుషుడు మొదలైన అంశాలనుబట్టి సమకాలికభాషలో భేదాలుంటాయి. అభివ్యక్తి తీరునుబట్టి, రచన ప్ర క్రియనుబట్టి భాషలో మార్పు కనబడుతుంది. ప్రపంచంలో ప్రతి వ్యవస్థ మారుతున్నది. భాష కూడా ఒక వ్యవస్థ. కాబట్టి దీనికి మినహాయింపు లేదు. భాష సమాకలీన అవసరాలకు అనుగుణంగా మారుతుంది. నన్నయ భారత భాషకు, శివకవుల భాషకు, తిక్కన భాషకు అంతరం ఉంది.

ఆ తరువాతి కాలంలో వచ్చిన కవుల భాషలో భేదం కనబడుతున్నది. చిన్నయసూరి, కందుకూరి, గురజాడ, ఆధునిక రచయితల వచన రచనల్లోశైలీభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాలానుగుణంగా భాషలో మార్పు వస్తున్నది. సమకాలికంగానూ, కాలాంతరాల్లోనూ భాష మారుతున్నది. సమకాలీన అభివ్యక్తికి యోగ్యంకాని నిర్మానాలు నశిస్తున్నాయి, యోగ్యమైనవి నిలుస్తున్నాయి. అవసరమైన నూతన నిర్మాణాలు ఆవిర్భవిస్తున్నాయి. తద్వారా భాషలో కొత్తరూపాలు ఏర్పడుతున్నాయి. అంటే - భాష నిరంతరం ఆధునికీకరణ (ఆధునీకరణ) /నవీనీకరణ (నవీకరణ) చెందుతున్నదని అర్థం, ఆధునీకరణ, నవీకరణలను పర్యాయపదాలుగా గ్రహించడమైంది.

భాషను ఆధునీకరించాలి, నవీకరించాలి అనే మాటలు వినవస్తున్నాయి. అపుడు మార్పు కంటే ఆధునీకరణ భిన్నమని, రెండిటి మధ్య అంతరం ఉందని భావించాల్సిన అవకాశం లేకపోలేదు. అందువల్ల ఇవి ప్రవర్తిల్లే తీరులోకానీ, ఫలితంలోకానీ, స్వరూపంలోని కాని బేదసాదృశ్యాలు ఉండి ఉండాలి కాబట్టి దీనిని పరిశీలిద్దాం ఆధునీకరణ-స్వరూప స్వభావాలు ఆధునీకరణ అంటే ఏమిటి? అనే ప్రశ్నకు స్పష్టమైన నిర్ధిష్టమైన సమాధానం లేదు.

పత్రికలు జీవనదులు. సాహిత్య పత్రికలు వాగులు, వంకలు, సెలయేర్ల వంటివి. పత్రికల సాహిత్యం ప్రజల జీవితంపై చెరగని ముద్ర వేయగలదని అనేకంటే సామాజిక జీవనంలోని సంక్లిష్ట చీకటి కోణాలను అర్థం చేసుకోవడానికీ విశ్లేషించుకోవడానికీ సుసంపన్నం చేసుకోవడానికీ మునుముందుకు నడవడానికీ నడిపించడానికి సహాయ పడతాయని అనుకోవడమే మంచిది. సాహిత్యానికి పెద్ద పత్రికలు గొప్ప సేవ చేస్తున్నాయనే మాట వాస్తవమే కానీ వాటి ప్రధాన లక్ష్యం వ్యాపారమే కదా ! వ్యాపారంవల్ల పెద్ద పత్రికలు యెలాగైనా బతకగలవు కానీ చిన్న చిన్న సాహిత్య పత్రికలు బతికే పరిస్థితులు వర్తమానంలో లేవు. వాటిని రక్షించే నాథులు కూడా లేరు. అనాథలకు శరణాలయాలు అక్కడక్కడా ఉన్నాయి కానీ ఈ పత్రికలకు మాత్రం గంజినీళ్ళుపోసే శ్రేయోభిలాషులు లేరంటే ఆశ్చర్య పోవలసింది యేమీ లేదు.

సాహిత్య పత్రికల ఆత్మకథ 1842లో 'వర్తమాన తరంగిణి'తో మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటి నేటినిజం' దినపత్రికదాక కొన్ని వందల సాహిత్య పత్రికలు పుట్టుట గిట్టుట కొరకే అన్నట్లు బతికిన సాహిత్య పత్రికల కంటే గిట్టిన సాహిత్య పత్రికలే ఎక్కువ. ప్రస్తుతం వేళ్ళ మీద లెక్క పెట్టేన్ని సాహిత్య పత్రికలున్నప్పటికీ సాహిత్యానికి అవి చేస్తున్న సేవ అమూల్యమైంది. ఈ అమూల్యాన్ని కాలరాస్తే మనం తెలుగువాళ్ళం యెలా అవుతాం ! కవిత, కథ, నవల, విమర్శ, సమీక్ష వంటి అనేక సృజనాత్మక ప్రక్రియలు విస్తరిస్తున్నాయంటే అందుకు పత్రికలే ప్రధాన కారణం. ప్రధానంగా దినపత్రికలు రాజకీయ, ఆర్థిక, సామాజిక అవినీతిని ఆశ్రిత పక్షపాతాన్నీ పాలకుల మోసాన్నీ, రైతుల, కార్మికుల, శ్రామికుల దయనీయతనీ ప్రతిపక్షాల వాద వివాదాలనీ ఇలా యెన్నో సమన్యలను ప్రజల ముందుంచి వాళ్ళను చైతన్య పరుస్తాయి. వార్తలు, సాహిత్య వార్తలతోపాటు ప్రత్యేక శీర్షికలు. వివిధ రంగాలకు తోడ్పడే ఫీచర్స్, కాలమ్స్తో ముస్తాబై ఉదయం కాగానే మన ఇంటి తలుపులు తట్టి మనల్ని మేల్కొలిపే ఆలోచనలకు సహాయపడుతూ ఉంటాయి. సాహిత్య పేజీలు, ఆదివారం అనుబంధాలు అందించే సాహిత్యం మాత్రం సృజనాత్మక దృక్పథంతోనూ- తాత్విక భూమికతో నిండి ఉంటుంది. ఒక ధ్రువతార పాత్రను సాహిత్య పత్రికలు పోషిస్తాయంటే అతిశయోక్తి ఏమీ లేదు.

## ఆధార గ్రంథాలు :


1. ఆంజనేయ శాస్త్రి, పి.యస్.ఆర్. 1985. పత్రికా రచన: పరిమాణాలు, ప్రయోజనాలు. (సం) వ్యాసప్రభ శ్రీ బాదం రామస్వామి షష్ట్యబ్ది సాహితీ సంచిక. హైదరాబాదు:
2. కృష్ణకుమారి,నాయని.1984.తెలుగు భాషా చరిత్ర-తులనాత్మక పరిశీలన.
3. రాధాకృష్ణ, బూదరాజు. 1981. ఈనాడు భాషాస్వరూపం. హైదరాబాదు: ఉషోద పబ్లికేషన్స్ ప్రయివేటు లిమిటెడ్.
4. రామమూర్తి, గిడుగు వెంకట. 1913. నేటి తేట తెలుగు. సారస్వత వ్యాసములుతృతీయ సంపుటము. (సం) జి.వి. సుబ్రహ్మణ్యం. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.
5. నారాయణరెడ్డి, డా॥సి, ఆధునికాంధ్ర కవిత్వం సంప్రదాయాలు - ప్రయోగములు 1989
6. ఈనాడు (దినపత్రిక) 1984, తిరుపతి, విజయవాడ, హైదరాబాద్.
7. ఆంధ్రప్రభ (దినపత్రిక). 1984. హైదరాబాదు. 8. ఆంధ్రపత్రిక (దినపత్రిక). 1914. చెన్నపట్టణము(మద్రాసు)

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# పోతన భాగవత కథలు - భక్తి వైశిష్ట్యం

- ప్రసన్న లక్ష్మి మాదిరాజు, పరిశోధక విద్యార్థి

భాగవతం అంటే భాగవతుల చరిత్ర. భగవంతుని చరిత్ర, విష్ణుభక్తుల కథా పేటిక భాగవతం. భాగవతాన్ని వేదకల్పవృక్షంగా చెప్తారు. నవరసాలకు అదనంగా పదవరసంగా భక్తి ప్రతిపాదించబడింది. దానికి మూలం భాగవతమే. పోతనగారు విష్ణుని కథలూ, విష్ణుభక్తుల కథలు వీనుల విందుగా వర్ణించి తనకే కాకుండా పఠితలకూ, శ్రోతలకూ ధన్యత చేకూర్చారు. ఈయన కవిత్వం మందార మకరంద మాధుర్యాన్ని పుణికి పుచ్చుకుని, శబ్దాలంకారాలకు నిలయమై శ్రుతిసుభగమై అటు పాడుకోడానికి, ఇటు చదువుకోడానికి, అనువుగా ఉంటుంది. ఆయన ఏ కాలం వాడైనా, ఏనాటి వాడైనా ఆయన రచన నిత్యనవీనం; అజరామరం. పోతనగారి లేఖిని నుంచి అమృతవర్షం కురిసింది. ఆయన కవితాసుధారసధారలు అనంత శక్తిసంపన్నమైనవి. ఆయన రచనా రమణీయకాలు అంతటి మహిమానస్వితమైనవి. వాల్మీకి వ్యాసకృతాలైన రామాయణ, భారత, భాగవతాలు భారతీయ సంస్కృతికి మూలకందాలు. ఈ కవితా సంపద ఆంధ్రభాషలో సంతరించుకొన్నంత సర్వతోముఖసమృద్ధి మరే భాషలోనూ అందుకోలేదనటంలో అతిశయోక్తి లేదు.

భాగవతాన్ని వేదాలసారం అంటారు. సంస్కృతమూలం వ్యాసమహర్షి రచించగా దాన్ని తెలుగులోకి తెచ్చినవారు పోతన, గంగన, సింగన, నారయ్యలు. భారతాన్ని కవిత్రయం పూరించినట్లే భాగవతాన్ని నలుగురు కవులు సమీకరించారు. అయితే ఇది పోతన్న కృతిగానే ప్రసిద్ధి చెందింది. పోతన భాగవతమే ఈ గ్రంధానికి ఆధారం. పొలములో నాగలిపట్టీ వ్యవసాయము చేయడము, ఇంటిలో గంటము చేతపట్టి రచనలు చెయ్యడము పోతన కలవాటైంది. తియ్యతియ్యని పద్యాలు రాయడమంటే అతనికెంతో ఇష్టము. పద్యాలలోనే కథలు, కావ్యాలు రాశాడు. పోతన కావ్యాలలో మన సంస్కృతి, దైవభక్తి, దేశభక్తి పొంగి పొరలుతుండేవి.

పోతనకు అతి ప్రియమైన స్కందం గజేంద్రమోక్షం. దీనితో పాటు దేవసుర సంగ్రామము, మోహినీ అవతారం మొదలైన కథలు నేటికీ ప్రజల నాలుకలపై నాట్యం చేస్తున్నాయి. ఇందులో ప్రతి సన్నివేశాన్ని ముందుగా తాను దర్శించి ప్రజలకు దర్శింపజేశారు. ప్రతి పద్యము అమూల్య రత్నమే. గజేంద్రమోక్షం, దేవాసుర సంగ్రామం, మోహినీ అవతారం యొక్క విశిష్టతను తెలపడమే ఈ వ్యాస ముఖ్యఉద్దేశ్యం.

## గజేంద్రమోక్షం :

గజరాజు ఒకనాడు దాహర్తి అయి తన పరివారముతో ఒక సరస్సులోకి దిగెను. అందులో ఆనందంగా జలక్రీడ లాడుతుండగా సరస్సు నందలి జలము కలుషితమై నందున, ఆ ఆలజడికి సరస్సులో నివసిస్తున్న మకరరాజు గజరాజు పాదములను బట్టి లాగుతూ పోరు సాగించెను. తన్ను రక్షించువారు ఎవ్వరూ లేరను విషయము గ్రహించి గజరాజు భగవదనుగ్రహం కోసం శ్రీహరిని ప్రార్థించెను. శ్రీమహావిష్ణువు తన అనుగ్రహముచే మకరమును సంహరించి గజరాజును రక్షించెను. గజేంద్ర మోక్షం కథను అష్టమ స్కంధంలో చూడవచ్చును

'ఏ రూపంబున దీనిగెల్తు? నిటి మీఁదేవేల్పుఁ
జింతింతు? నె
వ్వారిం జీరుదు? నెవ్వరడ్డ ? మిఁక ని వ్వారి
ప్రచారోత్తమున్

ఈ మొసలిని ఏ రీతిగా గెలువగలను? ఇకపై ఏ దేవుని ప్రార్థించేది? ఎవరిని పిలిచేది? ఎవరు నన్ను కాపాడుతారు? దొడ్డదైన ఈ మొసలిని అడ్డగించే వా రెవ్వరు? అన్ని కార్యాలలోనూ దిట్టలూ, గొప్ప పుణ్యాత్ములూ దిక్కులేని నా మొర వినేవారు లేక పోతారా? అటువంటి వారికి నమస్కారం చేస్తాను.

'ఎవ్వనిచే జనించు జగ; మెవ్వని లోపల నుండు
లీనమై;

యెవ్వని యందు డిందుఁ; బరమేశ్వరుఁడెవ్వఁడు;
మూల కారణం
బెవ్వఁ; డనాదిమధ్యలయుఁడెవ్వఁడు; సర్వముఁ
దానయైన వాఁ
డెవ్వఁడు వాని నాత్మభవు నీశ్వరు నే శరణంబు
వేఁడెదన్'

ఈ లోకం ఎవనివల్ల పుట్టుతుందో, ఎవనితో కలిసి ఉంటుందో, ఎవని లోపల లయం పొందుతుందో, ఎవడు పరమాత్ముడో, ఎవడు ఈ విశ్వానికి మూల కారణమో, ఎవడు పుట్టడము, గిట్టడము, పెరగడమూ లెకుండా ఉంటాడో, ఎవడు అన్నీ తానేయై ఉంటాడో అటువంటి ప్రభువైన భగవంతుణ్ణి నేను శరణు కోరుతాను. ఏదీ కాకుండానే అన్నీ తానే అవుతాడు. అటువంటి ప్రభువును నేను ధ్యానం చేస్తాను.

'కలఁడందురు దీనుల యెడఁ
గలఁడందురు పరమయోగి గణములపాలం
గలఁడందు రన్నిదిశలను
గలఁడు కలం డనెడు వాఁడు గలఁడో లేఁడో !.'

దేవుడు ఆర్తులైనవారివెంట ఉంటాడంటారు. ఉత్తములైన యోగుల చెంత ఉంటాడంటారు. అన్ని దిక్కులలోనూ ఉంటాడని అంటారు. 'ఉన్నాడు ఉన్నాడు' అనే అటువంటి దేవుడు మరి ఉన్నాడో ! లేడో !

ఈ విధంగా తలంచి తన మనస్సులో భగవంతుని నెలకొల్పుకొని గజరాజు ఈ విధంగా ప్రార్థించినాడు.

'లా వొక్కింతయు లేదు; ధైర్యము విలోలంబయ్యెఁ;
బ్రాణంబులున్
ఠావుల్ దప్పెను; మూర్ఛ వచ్చెఁ; దనువున్ డస్సెన్;
శ్రమం బయ్యెడిన్;
నీవే తప్ప నితఃపరం బెఱుఁగ; మన్నింపం దగున్
దీనునిన్;
రావే యీశ్వర ! కావవే వరద; సంరక్షింపు భద్రాత్మకా!.'

భగవంతుడా! నాలో కొంచెం కూడా శక్తిలేదు. ధైర్యం తగ్గిపోయింది. ప్రాణాలు కూడా కదలుతున్నాయి. మూర్ఛవస్తూ ఉంది. శరీరం స్రుక్కిపోయింది. అలసట కలిగింది. నాకు నీవు తప్ప వేరే దిక్కు లేదు. ఆర్తితో కూడిన నన్ను ఆదుకోవడం న్యాయం దేవాధిదేవా! రావయ్యా! వరాలిచ్చే దొరా! కరుణించవయ్యా. పుణ్యాత్ముడా! కాపాడవయ్యా!

'అలవైకుంఠ పురంబులో నగరిలో నా మూల సౌధంబు దా
పల మందారవనాంతరామృత సరః ప్రాంతేందు
కాంతోపలో
త్పల పర్యంకరమావినోది యగు నా పన్న
ప్రసన్నుండు వి
హ్వల నాగేంద్రము 'పాహి పాహి' యనఁగుయ్యా
లించి సంరంభియై.'

కష్టాలలో చిక్కుకొన్న వారిని కాపాడే భగవంతుడు ఆ సమయంలో వైకుంఠంలో ఉన్నాడు. అందులో అంతఃపురంలో ఉన్నాడు. అందులో ఒక ప్రక్కనుండే మేడకు సమీపంలోని అమృత సరస్సుకు దగ్గర చంద్ర కాంత శిలల అరుగుపై కలువ పూల పాన్పుమీద లక్ష్మీ దేవితో వినోదిస్తున్నాడు. భయంతో స్వాధీనం తప్పి 'కాపాడు కాపాడు' మన్న గజేంద్రుని మొరవిన్నాడు. అతనిని కాపాడడానికి వేగిరపడినాడు.

'సిరికిం జెప్పఁడు; శంఖచక్ర యుగముం జేదోయి
సంధింపఁడే
పరివారంబును జీరఁడభ్రగపతిం బన్నింపఁ డాకర్ణికాం
తర ధమ్మిల్లముఁ జక్క నొత్తఁడు వివాదప్రోత్థిత
శ్రీకుచో
పరిచేలాంచలమైన వీడఁడు గజప్రాణావనోత్సాహియై.'

గజరాజు ప్రాణాలను కాపాడాలనే ఉత్సాహంతో నిండిపోయిన విష్ణువు లక్ష్మీదేవికి చెప్పలేదు. శంఖ చక్రాలను చేతులలోనికి తీసుకోలేదు. సేవకుల నెవరినీ పిలువలేదు. గరుడవాహనం సిద్ధపరచుకోలేదు. చెవిలోని తామర దుద్దువరకూ జారిన జుట్టుముడిని కూడా చక్కదిద్దుకోలేదు. ప్రణయ కోపంతో లేచిపోతున్న లక్ష్మీదేవి పైటకొంగును కూడా వదలి పెట్టలేదు.

'మకర మొకటి రవిఁజొచ్చెను
మకరము మఱియొకటి ధనదు మాటున డాఁగెన్;

మకరాలయమునఁ దిరిగెడు
మకరంబులు కూర్మరాజు మఱువున్ కరిగెన్.'

ఈ విధంగా సుదర్శన చక్రం రెప్పపాటు కాలంలో మకరం శిరస్సును ఖండించింది. ఆ సమయంలో ద్వాదశరాసులలో ఉండే మకరం సూర్యుని చాటున నక్కింది. నవనిధులలోని మకరం కుబేరుని చాటు చేసుకొని రక్షణ పొందింది. సముద్రంలో తిరుగాడే మకరాలు అది కూర్మం చాటుకు వెళ్ళి దాగుకొన్నాయి.

## దేవాసుర సంగ్రామం :

ఒకనాడు ఐరావతముపై తిరుగాడుతున్న ఇంద్రునికి మార్గమధ్యమున దుర్వాసమహర్షి కనిపించెను. అతడు ఇంద్రుని మెచ్చుకొని తన కంఠాన ఉన్న పుష్పమాలను అతనికి ప్రసాదముగా ఇచ్చెను. ఇంద్రుడు ఆ మాలను ఐరావతపు శిరస్సుపై వేయగా అది ఆ మాలను తొండముతో క్రిందికి విసిరి కాళ్ళతో నలిపివేసెను. తన ప్రసాదమును అలా అవమానించుట చూచిన దుర్వాసుడు ఇంద్రుణ్ణి - శ్రీ భ్రష్టునిగా మారిపొమ్మని శపించెను. ఆ శాపఫలితముగా బలితో చేసిన యుద్ధములో ఇంద్రుడు ఓడిపోయెను. బలి త్రిలోకాధిపతి అయ్యెను. ఓడిపోయిన దేవతలందరూ బ్రహ్మతో కలిసి విష్ణువును శరణుజొచ్చి ఈ విపత్తు నుండి కాపాడుమని కోరిరి. విష్ణువు 'మీరందరూ దైత్యులతో సంధి చేసికొని వారి సహాయముతో మందరాచలమును కవ్వముగా వాసుకి అనే పామును త్రాడుగను చేసి క్షీరసాగరమును మధించిన అమృతము పుట్టును. దానిని త్రాగించి మిమ్ములను అమరులను చేయుదును. ఆ బలముతో మీరు దైత్యులను జయింపవచ్చు' అని చెప్పెను. ఇంద్రుడు బలివద్దకు వెళ్ళి ఈ విషయములను చెప్పగా అమృతమును పొందవచ్చునన్న ఆశతో సంధికి ఒప్పుకోనెను. దేవతలూ, దైత్యులూ కలిసి మందరాచలమును సముద్రపు ఒడ్డుకు తెచ్చుటకు ప్రయత్నించిరి.

## మోహినీ అవతారం :

'ఈ అన్నుల మిన్న ఎవ్వరిదో కదా! ఏ కల్పంలోనూ నేను ఇటువంటి అందమైన ఆడదానిని చూడలేదు. ఈమెను బ్రహ్మ సృష్టించ లేదనడం తథ్యం. ఈ ఒయ్యారిని ఇల్లాలుగా పొందగలిగే అదృష్టవంతుడెవడో! ఈ లావణ్యవతి నా లీలావిహారాలకు లభిస్తుందా ?' అనుకొన్నాడు శివుడు.

అంతలో మన్మథుని జయించిన పరమశివుని నిబ్బరం నీరైపోయేటట్లు మోహిని ముడుచుకున్న కొప్పుముడి వీడింది. వెండ్రుకలు భుజాలపైన, మెడపైనా చెదరి కదలాడినాయి. మోహిని ఎఱ్ఱ తామరలవంటి తన పాదాల అరుణ కాంతులతో తూర్పుకొండపైని సూర్య బింబాన్ని స్ఫురింపజేస్తున్నది. అందమైన ఆ వగలాడి వాడి చూపుల వల్ల శివుడు నిగ్రహాన్నీ, నిబ్బరాన్నీ పూర్తిగా గోల్పోయినాడు. తన్ను తాను మరచిపోయినాడు. తన ఇల్లాలినీ, ప్రమథ గణాలనూ విస్మరించినాడు. ఆ సమయంలో మోహిని బంతిని ఎగుర వేసింది. పట్టుకోవడానికి వీలుపడకుండా అది జారిపడిపోయింది. దానిని తీసుకోవడానికి వస్తుండగా గాలి తాకిడికి ఆమె చీరముడి ఊడిపోయింది. అప్పుడు శివుని మనస్సు కంపించి పోయింది.

మోహిని కడగంటి కాంతులు తళుక్కుమని మెరసినాయి. చీర కట్టుకోవడానికి ఆమె ప్రయత్నించింది. ఆమె మేను పులకించింది. స్తనభారంతో ఆమె వంగింది .రెండు చేతులతో ఆమె వక్షఃస్థలాన్ని కప్పుకొన్నది. ఆమె కొప్పుముడి వీడి వ్రేలాడుతున్నది. ఆ స్థితిలో ఆమెను చూచి కామావేశంతో శివుడు చలించిపోయినాడు. అతడు సిగ్గుపడేటట్లు సతీదేవి చూస్తున్నది. అయినా ఆయన మోహిని చేయిపట్టుకోవడానికి వెళ్ళినాడు. భాగవత కథలలో కొందరు చిరంజీవులున్నారు వారు ఎన్ని యుగాలైనా మరణించరు. సమయం వచ్చినపుడు అవసరం అనుకున్నప్పుడు వారంతా తిరిగి సమాజ జీవితంలోకి వస్తారు. ప్రజలను రక్షిస్తారు. కాలం ఆగదు మనష్యులు తేజస్సు పొంది దివ్యపురుషులు అవుతారు. అన్ని ప్రశ్నలకు సమాధానం పరమాత్ముడు. భాగవత కథలను సామాజికంగా పరిశీలిస్తె మానవ వ్యవస్థలో స్థిరంగా నిలిచె విలువలు, ప్రమాణాలు, ప్రవర్తనలు అనె మూడంశాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు స్పష్టమౌతుంది. వ్యక్తి కర్మాచరణంతోనే జీవిత సాఫల్యత పొందుతాడు. ఆ జీవిత సాఫల్యతకు మరొక సాధనం భక్తి అన్న విషయం ప్రతి

కథలోను కన్పిస్తుంది. దానం, యోగం, భక్తి సమాజ ధర్మాలుగా కథల్లో ప్రకటితమౌతాయి. సమాజం జ్ఞాన చైతన్యంతో నిరంతరం ఆదర్శవంతమైన జీవితాలు ఈ కథల్లో పాత్రలుగా దర్శనమిస్తాయి. ఈ ఆకాంక్షతో చేసిన ప్రయత్నమే ఈ సిద్ధాంత వ్యాసఫలం. ఈ కథల్లో శివ కవియుగంలో ప్రేరితమైన భక్తి, ఛాయలు కన్పిస్తాయి. బాలభక్తులైన ధృవుడు, ప్రహ్లాదుడు జ్ఞానచైతన్యంతో కన్పిస్తారు. భారతంలో వ్యాసుడు కల్లోల కలుషిత సమాజాన్ని దర్శింపచేసినా. పరివర్తనచెంది భాగవత కథల ద్వారా సమాజాన్ని సంస్కరించిన సంస్కర్త అయ్యాడు అన్న విషయం విశదమౌతుంది. భాగవత సమాజంలో వ్యక్తి పంచేంద్రియాలను ప్రభావితం చేసె భక్తి, జ్ఞాన, వైరాగ్య, తత్త్వ, ముక్తి మార్గాలు కన్పిస్తాయి. ఇవి వ్యక్తి నుండి సామాజిక వ్యవస్థకు వ్యాప్తమైన ఋజువులు కన్పిస్తాయి. నిజానికి మన సంస్కృతిపై బైట నుండి జరుగు తున్న ఆక్రమణలు అంతర్గతంగా పెచ్చు పెరుగుతున్న అవగాహనారాహిత్యం... ఈ నేపథ్యంలో భాగవత కథలు అందించిన ధర్మసూత్రాలను విస్మరిస్తున్న తరుణంలో నా పరిశోధన సాహితీ, సామాజిక రంగాలలో కొంత మార్పు తీసుకొస్తుంది.

భాగవతాన్ని వేదాల సారం అంటారు. సంస్కృత మూలం వ్యాసమహర్షి రచించగా దాన్ని తెలుగులోకి తెచ్చినవారు పోతన, గంగన, సింగన, నారయ్యలు, భారతాన్ని కవిత్రయం హరించినట్లే భాగవతాన్ని నలుగురు కవులు సమీకరించారు. అయితే ఇది పోతన్న కృతిగానే ప్రసిద్ధి చెందింది. పోతన భాగవతమే ఈ గ్రంథానికి ఆధారం. పొలములో నాగలిపట్టి వ్యవసాయము చేయడము, ఇంటిలో గంటము చేతపట్టి రచనలు, చెయ్యడము పోతన కలపాటైంది. తియ్యతియ్యని పద్యాలు రాయడమంటే అతనికెంతో ఇష్టము. పద్యాలలోనే కథలు, కావ్యాలు రాశాడు. పోతన కావ్యాలలో మన సంస్కృతి, దైవభక్తి, దేశభక్తి పొంగి పొరలుతుండేవి. ప్రత్యేకముగా గజేంద్రమోక్షం, దేవసుర సంగ్రామం, మోహిని అవతారం వీటితోపాటు ప్రహ్లాద చరిత్ర, వామన చరిత్ర, రుక్మిణీ కళ్యాణము మొదలగు ఘట్టములు మూలమును మించి స్వతంత్ర రచనలుగా ప్రసిద్ధికెక్కినవి. తెలుగువారికి ఏ పద్యాలు వచ్చినా, రాకపోయినా, పోతన భాగవతములోని పద్యాలు - కనీసం ఒకటో, రెండో పండితులకే కాదు పామరులకు కూడా కంఠతా రాకుండా ఉండరు అంటే అతిశయోక్తికాదు.

**ఆధార గ్రంథాలు :**

1. శ్రీమద్భాగవతము-శ్రీ వేదవ్యాసుడు.
2. ఉషశ్రీ భాగవతం- ఉషశ్రీ-శ్రీ మహాలక్ష్మీబుక్ కార్పొరేషన్ విజయవాడ ప్రచురణ, 2011.
3. ఎమెస్కో బొమ్మల భాగవతం-నారాయణాచార్య (సం) విజయవాడ, 2009.
4. పురాణ వాఙ్మయ సమాలోచనం యు.జి.సి. సదస్సు వ్యాసాలు సంచాలకులు అనుమాండ్ల భూమయ్య కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్, 2006.
5. పోతన మహాభాగవతము-పడాల రామారావు, ఆంధ్రశ్రీ పబ్లికేషన్స్, రాజమండ్రి, 1958.

★★★

# తెలంగాణ శతక సాహిత్యం - ఆవిర్భావం - వికాసం

- రెబ్బ మల్లిఖార్జున్, పరిశోధక విద్యార్థి, రాజధాని కళాశాల, చెన్నై.

## పరిచయం :

'శత' శబ్దానికి 'కం' ప్రత్యయం చేరితే "శతకం". వంద పద్యాలు గల రచన అని భావం. శతక పరిణామం గురించి విశ్లేషించిన తొలి గ్రంథం "శతక కవుల చరిత్ర". దీన్ని వంగూరి సుబ్బారావు గారు రచించారు. కన్నడంలో ముందుగా శతకం ప్రభవించిందని, అది మన శతకాలకు మార్గదర్శకం కావచ్చునని నిడుదవోలు వేంకటరావు గారు అభిప్రాయపడ్డారు. ఈ ప్రక్రియ సంస్కృతంలో విస్తరించ లేదు. ఎనిమిది వందల సంవత్సరాలు గడిచినప్పటికీ ఈ 'శతకం' ప్రభావం కనిపిస్తూనే ఉంది. వెలువడిన వేలవేల శతకాలే దీనికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి. తెలుగులో మట్టుకు ఇప్పటి వరకు 5,000 శతకాలకు పైగా వెలువడినాయని పరిశోధకులు అభిప్రాయం.

భక్తి ప్రధానంగా ప్రారంభమైనా... నీతి, శృంగార, తత్త్వ, హాస్య, సామాజిక, అధిక్షేప, కథాత్మక, అనువాద, ప్రకీర్ణ శతకాలుగా ఎంతో వైవిధ్యానిన పుంజుకొని సాగుతున్న ప్రక్రియ ఇది. "కవితా సృజనాభ్యాసము కొరకు శతకములు వ్రాయుచుండిరి" అనియు, "పూర్వం కవులు ప్రౌఢములైన రచనలు చేయుటకు ముందు భగవదనుగ్రహప్రాప్తి కొరకు వ్రాయుచుండిరి" అని దివాకర్ల వేంకటావధాని గారు పేర్కొన్నారు.

"పొంగి పొరలివచ్చే భావావేశంతో చెప్పిన పద్యాలే శతకంగా రూపు దాలుస్తాయి. ఇవి భావోద్రేక జనితములు శతకములు" అని సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రి గారు కావ్యాలంకార సంగ్రహంలో పేర్కొన్నారు.

దివాకర్ల గారు శతక లక్షణాలను పేర్కొంటూ, "వస్తువైక్యత లేమిచే రసపాత్ర పోషణకు అవకాశమంత కానరాదు" అని అభిప్రాయపడ్డారు. ఇది కథాత్మకమైన కావ్యం కాదు గనుక ఆ ప్రసక్తి లేదని నా అభిప్రాయ మన్నారు దివాకర్ల వారు. డా॥. జి. నాగయ్య, జి.వి. సుబ్రహ్మణ్యం, నిడుదవోలు వేంకటరావు మొదలగు పరిశోధకుల అభిప్రాయాలను బట్టి మొత్తం మీద సంఖ్యా నియమం, మకుట నియమం, ఛందో నియమం, ముక్తక నియమం అనేవి శతకంలో ముఖ్యమైన లక్షణాలని చెప్పవచ్చును. ముక్తకమనగా ఏ పద్యానికి ఆ పద్యం ప్రత్యేకమైనది. ప్రాచీన కవులు తమ భక్తిని చాటడానికి, కవితాశక్తిని ప్రదర్శించడానికి ఈ ప్రక్రియలో రచనలు చేశారు. ఆధునిక కాలంలో అనేక నూతనాంశాలు ఈ ప్రక్రియను విస్తృత పరిచాయి. ద్వర్థి, త్ర్యర్థి శతకాలు వీటిలో భాగమే.

## తెలంగాణ శతకాలు :

తెలంగాణ ప్రాంతం అనేక రంగాల్లో విశిష్టతను సాధించిన ప్రదేశం. అందులోనూ శతక సాహిత్యంలో తెలంగాణాకు విశిష్ట స్థానం ఉంది. ద్విపద, అచ్చ తెలుగు, నిరోష్ఠ్యం, ఉదాహరణ, గజల్స్, ప్రపంచపదులు, నానీలు వంటి ప్రక్రియలు ఇక్కడే పుట్టాయి. అలాగే శతక ప్రక్రియ కూడా ఇక్కడే పుట్టింది. నన్నయ "ఆదిపర్వం"లో, నన్నెచోడుని "కుమారసంభవం"లో శతక ప్రక్రియను సూచిస్తున్న కొన్ని పద్యాలు రాయబడినప్పటికీ, కాక తీయుల కాలంలో వరంగల్లుకు దగ్గరలో ఉన్న పాలకుర్తిలో జన్మించిన పాల్కూరికి సోమనాథుడు రాసిన 'వృషాధిప శతకం" సమగ్ర శతక లక్షణాలతో వెలువడిన మొదటి శతకంగా ఆవిర్భవించి అనేక కాలాలను ప్రభా వితం చేస్తున్నది. చాలామంది కవి పండితులకు "వృషాధిప శతకం" మార్గదర్శకంగా ఉంది. సోమనాథుడు "అష్టక ప్రక్రియ"కు కూడా ఆద్యుడు కాగలిగాడు. ఇవన్నీ ఆయన వీరశైవాభినివేశాన్ని ప్రకటింపచేస్తున్నప్పటికీ, సమకాలీనమైన ఎన్నో అంశాలు కనిపిస్తాయి. అంతేకాదు, సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజల భావాలను తన సాహిత్యం ద్వారా వెలుగులోనికి తెచ్చి అందరికీ ఆరాధ్యుడైనాడు. దీనితోపాటు ఆయన ఉపయోగించు కున్న ద్విపద, అనంతర కాలాల మీద చక్కని ప్రభావాన్ని ప్రదర్శించింది.

ఆంధ్ర మహాభాగవతాన్ని రాసిన పోతన తాను

తరించిన ఈ లోకాన్ని 'పుణ్యస్థలి'గా మార్చిన ఆయన "నారాయణ శతకం" కూడా రాశారు. ఇందులోనూ పోతన వ్యక్తిత్వం ఉదాత్తంగా దర్శనమిస్తుంది. ప్రజా జీవితాన్ని చిత్రించడంలో నిపుణతను సాధించిన రావిపాటి త్రిపురాంతకుడు ఉద్గ్రంథాలెన్నో రాశారు. అయితే ఆయన రాసిన ''అంబికా శతకం'' సాహిత్యంలో విశేష ప్రాచుర్యాన్ని పొందింది. భక్త రామదాసు రాసిన "దాశరథి శతకం" ఈనాటికీ బహుళ ప్రచారంలో ఉన్నది.

గణపతి దేవుని సామంతుడు బద్దెన భూపాలుడు. ఈయన 'నీతి శాస్త్రముక్తావళి'తో పాటు 'సుమతి శతకం' కూడా రాశారు. 'నీతులకు గని' అనిపించుకున్న ఈ శతకం అనంతర శతక సాహిత్యం మీదనే గాక, మొత్తం సమాజంలో కూడా విశేషమైన పలుకుబడిని ముద్రించుకుంది. నేటికీ ఏదో ఒక సన్నివేశంలో 'సుమతి శతకం'లోని పద్యాలను ప్రజలు ప్రస్తావించడం పరిపాటి అయింది.

'కృష్ణభక్తుడు' సంజీవకవి 1706లో కొలనుపాకలో నెలకొన్న వీరనారాయణ స్వామిని ఉద్దేశించి ''వీర నారాయణ శతకం'' రాశారు. ఇది కేవలం భక్తినేగాని, సమకాలీన ప్రజా జీవితాన్ని ప్రతిబింబించేదిగా ఉన్నది. కొలనుపాక ప్రాంత ప్రజలు నేటికీ ఈ శతకంలోని పద్యాలను గళమెత్తి పాడడం కనిపిస్తుంది.

ధర్మపురి శేషప్ప కవి 1900లో "నృకేసరి శతకం" రాశారు. ఈ శతకం ఆధ్యాత్మికపరులనే గాక సంప్రదాయాభిమానులనూ, సామాన్యులనూ విశేషంగా ఆకట్టుకుంటుంది. నేటికీ తెలంగాణ ప్రాంతంలో కొందరు వృద్ధులు భక్తిభావంతో ఈ శతకంలోని పద్యాలను గొంతెత్తి పాడుతూ తన్మయులవడం కనిపిస్తుంది.

యాదగిరి గుట్టలో అవతరించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సంకీర్తనలు కవులను, మరీ ముఖ్యంగా శతక కవులను బాగా ప్రభావితం చేసిన దైవతమని చెప్పొచ్చు. కాబట్టి ఆ స్వామి గురించి అసంఖ్యాకమైన శతకాలు శరవేగంతో దూసుకొచ్చి శతక వాఙ్మయాన్ని మరింత పరిపుష్టవంతం చేశాయి. ఈ కోవలో చేర్యాల దగ్గరలోని ధూళిమిట్ట గ్రామ నివాసి సంగభట్టు నరసింహరాజు "శ్రీ యాదగిరీశ్వర స్తోత్రరత్నము" అనే శతకాన్ని భక్తిభావంతో రాశారు.

మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు కూడా ''దాశరథి శతకం'' రాశారు. అయితే, ఇది రామభక్తిని ప్రకటించేది కాదు, వర్తమాన సాంఘికాంశాలను అధిక్షేప ధోరణిలో రాసి అందించినది. ఇది ఆధునిక సాహిత్యంలో అశేషమైన కదలికలను సృజించింది. ఇది శతక కవులకు మార్గాన్ని నిర్దేశించింది.

ఖిలాషాపురం గ్రామానికి చెందిన మరొక కవి పండితుడు చౌల్లేటి నరసింహ శర్మ 1961లో అందించిన "యాదగిరి లక్ష్మీనరసింహ శతకం". ఇది విమర్శకుల రాతలతో విస్తృత ప్రచారాన్ని పొందింది.

తెలంగాణ సాహిత్య చరిత్రలో ఉండి, దానికి వన్నె తెచ్చిన ఒద్దిరాజు సోదరుల సాహితీ సమారాధనం మాటలకందనిది. మారుమూల గ్రామమైన ఇనుగుర్తిలో ఉండి ఒక పత్రికను నడపడం అనేది ఎంతో ప్రయాసతో కూడుకున్న పని. అయినప్పటికీ, ఈ సోదరులు పత్రికా నిర్వహణ అలవోకగా నడిపించారు. అనేక ప్రక్రియల్లో బహుళ జనాదరణీయమైన రచనలు వెలువరించారు. తెలుగునాట యశశ్చంద్రికలను అక్షర చిత్రాలుగా నిలబెట్టుకున్న సాహితీస్ఫూర్తి ప్రదాతలు వారు. కొన్ని సాహితీ ప్రక్రియలతో సామాన్యుల మనోరథాలపై ఊరేగారు. వీరిద్దరు చక్కని శిల్పులు కూడా. దారుశిల్పం వీరికి అభిమాన విషయం. వీరిలో ఒద్దిరాజు సీతారామ చంద్రరావు గారు ''లోకేశ్వర శతకం'' రాశారు.

ఉత్తమ పరిశోధకుడు, సాహితీ మర్మజ్ఞుడైన ధూపాటి వేంకట రమణాచార్య తెలంగాణలో పర్యటించి అనేక శాసనాలు పరిశీలించారు. చరిత్రకు అందని అంశాలను ప్రామాణికంగా రాశారు. ఆయన కవితా రచనలోనూ దిట్ట అనిపించుకున్నారు. "రంగధామ శతకం" రాశారు. ఇది వైష్ణవ తత్త్వాన్ని ప్రకటించేదే అయినా, చారిత్రకంగా విశేష ప్రాధాన్యం సమకూర్చుకున్నది. వీరు వరంగల్ ప్రాంత సాహిత్య చరిత్రకు ముఖ్యకారకులైనారు.

ముదిగొండ వంశీయులు, వీరశైవ ప్రవక్తకులు, సాహితమూర్తి ముదిగొండ శంకరారాధ్యులు "భావలింగ శతకం", "మల్లిఖార్జున శతకం" మొదలైనవి రచించారు. ఇవి ఆధ్యాత్మికత, తాత్త్వికతా నేపథ్యంలో ఉన్నాయి. ప్రతీ పద్యం ఆర్ద్రతతో కూడుకొన్నది. అర్థాలంకారాల సొగసులు

భావుకులను అలరిస్తాయి. చాలా పద్యాల ఎత్తుగడలో పాండిత్య నైపుణ్యాన్ని కవులు ప్రదర్శించారు.

**యాదాద్రి భువనగిరి జిల్లా శతకాలు :**

యాదాద్రి భువనగిరి 1400 ప్రాంతంలో జీవించిన నాగేంద్రుడు "రమాదీశ్వర శతకం" రాశారు. తెలిసినంత వరకు ఇదే ఈ జిల్లాకు చెందిన తొలి శతకం. 18, 19 శతాబ్దాలలో జీవించిన కొలనుపాక వాస్తవ్యులు రావూరి సంజీవరాయ కవి "వీరనారాయణ శతకం", "వసుదేవ శతకం", అలాగే తిరువాయిపాటి వేంకటకవి "శ్రీ యాదగిరీంద్ర లక్ష్మీనరసింహ శతకం" రాశారు. కానీ ఈ శతకాలు ప్రస్తుతం అలభ్యం. ఆధునిక కవులలో వెల్లంకి గ్రామానికి చెందిన ప్రముఖ కవి డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యుల వారి "విఠ్ఠలేశ్వర శతకం" యదాద్రి జిల్లాలోనే గొప్ప పేరు సంపాదించుకున్నది. ఈ శతకంలోని పద్యాలు నేటికీ ప్రజల నాలుకలపై నాట్యమాడు తున్నాయి. అలాగే, డాక్టర్ తూర్పు మల్లారెడ్డి రాసిన "శ్రీరామ శతకం", డాక్టర్ రచ్చ యాదగిరి రాసిన "వేదవేద్య శతకం", నల్లీగా కొండమాచార్యులు రాసిన "శ్రీ వేంకటేశ్వర శతకం", డాక్టర్ దాసోజు జ్ఞానేశ్వర్ రాసిన "శ్రీదళం శతకం", 'వేదశ్రీ', మెఱుగు వేంకటదాసు రాసిన "శ్రీశైల మల్లి కార్జున శతకం", జిన్నం అంజయ్య రాసిన "శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి శతకం", డాక్టర్ తిరునగరి రాసిన "తిరునగరీయం శతకం" (5 సంపుటాలు), శ్రీమతి పున్న శారదాంబ రాసిన "శారదా శతకం", డాక్టర్ పాండాల మహేశ్వర్ రాసిన "భక్తవత్సల యాదాద్రి శతకం", కైరంకొండ నరసింహులు రాసిన "భార్గవి శతకం", గంజి నరసింహ రాసిన 'ప్రేమ శతకం", శిఖా గణేశ్ రాసిన "శ్రీ కొలనుపాక కోటిలింగేశ్వర శతకం", గొబ్బూరి గోపాల్‌రావు రాసిన "కరివేపాకు శతకం", గుమిడెల్లి వెంక్న రాసిన "గుమిడెల్లి శతకం" మొదలైన వానిలో సమకాలీన సామాజిక చిత్రణం, సమాజంలోని అన్ని పార్శ్వాలను, మానవుల దుష్టవర్తనను, సాంఘిక దురాచారాలను, ప్రకృతి చేష్టలను కడు సమర్ధవంతంగా, సరళంగా, సహజ సుందరంగా "సరికొత్త పంట"ను తెలుగు శతక సాహిత్యంలో పొందుపరిచారు. ఔత్సాహిక కవులు ఆరుట్ల యాదగిరిరెడ్డి, గడ్డం నరసింహారెడ్డి, పెసర లింగారెడ్డి మొదలగువారు వచన కవితా శతకాలకు శ్రీకారం చుట్టారు.

ఇలా... "తెలంగాణ ప్రాంతం అనేక దేశీ సాహిత్య ప్రారంభ వికాసాలను పుట్టినిల్లు. ద్విపద, అచ్చ తెలుగు, నిరోష్ట్యం, శతకం, ఉదాహరణ, గజల్స్, ప్రపంచములు, నానీలు వంటి సాహిత్య ప్రక్రియలు ఇక్కడే పుట్టాయి.

తెలంగాణలో పాల్కూరికి సోమనాథుని నుంచి ఉద్భవించిన శతక ప్రక్రియ, ఈనాటి "పద్మశ్రీ" డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య గారి "విఠ్ఠలేశ్వర శతకం" వరకు కూడా అప్రతిహతంగా, వైవిధ్యభరితంగా, జనరంజకంగా, సుబోధకంగా సాగుతూనే ఉంది.

**ముగింపు :**

తెలుగు శతకాలకు వ్యాఖ్యానాలు, అనువాదాలు కూడా అప్పుడప్పుడు వెలువడుతున్నాయి. అందులో "సి.పి. బ్రౌను" గారి వేమన శతకానువాదం ప్రసిద్ధి చెందింది. శ్రీ పావని సేవా సమితి, హైదరాబాద్ వారు ఆ మధ్య పది (10) శతకాలకు పండితులచే వ్యాఖ్యా నాలు రాయించి ప్రచురించారు.

శతక సంపుటాలు చాలా అరుదుగా ప్రచురింపబడు తున్నాయి. "శతక ద్వాదశి" పేర వైద్యం వేంకటేశ్వరా చార్యులు గాను ఈ మధ్యనే ప్రచురించిన సంకలనంలో వారు రచించిన పన్నెండు (12) శతకాలున్నవి. ఇన్ని శతకాలు ఒకే సంకలనంగా రావడమనేది ఇదే ప్రథమం.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. శతక ద్వాదశి - వైద్యం వేంకటేశ్వరాచార్యులు.
2. పాగుంట వేంకటేశ్వర శతకం - మేడిచర్ల హరినాగభూషణం.
3. ఆంధ్ర వాఙ్మయ చరిత్రము - దివాకర్ల వేంకటావధాని.
4. ఆంధ్ర శతక సాహిత్య వికాసము - కె. గోపాలకృష్ణారావు.
5. మహబూబ్‌నగర్ జిల్లా శతక సాహిత్యం - ఒక పరిశీలన - డా॥. సురేష్‌బాబు (అముద్రితం)

★★★

# ఈ దోపిడి విశ్వజననీయం

- ఎ. మల్లేష్, పరిశోధక విద్యార్థి, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

వొయినం నవల రచయిత జాజుల గౌరి. జాజుల గౌరి తెలంగాణలోని దళిత కుటుంబాల్లో స్త్రీల మీద జరిగే దోపిడీని, అణచివేతను కేంద్రంగా చేసుకొని ఈ నవల రచించింది. కాని ఏ ప్రాంత సామాజిక వర్గానికి చెందిన కుటుంబ స్త్రీ జీవితానికి అన్వయించిన ఈ నవల వర్తిస్తుంది. వోయినం అంటే తెలంగాణ ప్రాంతంలో పెళ్లికూతురికి నలుగుపెట్టిన రోజు ఇచ్చే తాంబూలం. ఈ నవల సికింద్రాబాద్ చుట్టుపక్కల 1970-1980 మధ్యన ఉన్న ప్రాంతంలో ఉంటుంది. ఈ జాజుల బాయిలో ఒకే మాదిగ కుటుంబానికి చెందిన దాదాపు ఇరవై కుటుంబాలు ఉంటాయి. ఆ ఇరవై కుటుంబాలకు పెద్ద మనిషి సత్తయ్య. ఈ నవల మాదిగ సామాజిక వర్గ జీవిత నవలైన యావత్ ప్రపంచ స్త్రీ సామాజిక వర్గ జీవితాన్ని ప్రతిఫలనం చేస్తుంది. అంటే యావత్ ప్రపంచ వ్యవసాయ కుటుంబాల జీవితాన్ని అర్థం చేసుకోవడానికి, అనువర్తనం చేసుకోవడానికి సరిపోతుంది. ఈ నవల ద్వారా రచయిత తెలంగాణ సామాజిక వ్యవస్థనూ, నిర్మాణాన్నీ, సంస్కృతినీ, ఆచారాలనూ తెలియజేశారు. ఒకే కులంలో ఉండే అణచివేతనూ, దోపిడినీ రచయిత చాలా చక్కగా నిజాయితీగా వర్తిస్తది. ముఖ్యంగా ఒకే కులానికి, కుటుంబానికి చెందిన స్త్రీ మీద మగవారి పెత్తనం ఎలా ఉంటుందో కూడా లోతైన సంభాషణలతో వివరిస్తుంది. ఒక కుటుంబ దోపిడి అయిన ఈ దోపిడి విశ్వజననీయం. ఇది యావత్ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నదని చెప్పవచ్చు.

ఈ నవలలో ప్రధాన పాత్రలు నీలమ్మ, మొగులయ్య, సత్తయ్య. ఇంకా ఎల్లయ్య, రాజు, ఈ నవలను రచయిత మూడు సంఘటనలుగా విభజించి, నడిపిస్తారు. మొదటిది నీలమ్మ, మొగులయ్య పెళ్లి. రెండోది నీలమ్మ, మొగులయ్య సంసారాల జీవితం. మూడోపాయ మొగులయ్య అనారోగ్యంతో (మొగులయ్య అనారోగ్యానికి కారణం అతని పెద్దనాన్న) చనిపోవడంతో నీలమ్మ ఒంటరి జీవితం. మొగులయ్య భూమికోసం సత్తయ్యతో చేయని పోరాటం నీలమ్మ చేసి విజయం సాధిస్తుంది. ఈ నవల ఒకే కుటుంబంలో ఆస్థి పంపకంలో జరిగే అన్యాయాన్ని, దోపిడిని, అణచివేతని, అవమానాల్ని తెలియజేస్తుంది.

మొగులయ్య చిన్నతనంలోనే తండ్రిని కోల్పోతాడు. తండ్రి చనిపోవడంతో తన తల్లి మొగులయ్య వదిలిపెట్టి వేరొక పెళ్లి చేసుకుంటది. మొగులయ్యను తన నానమ్మ తాతయ్య బతికున్నంతకాలం పెంచుతారం. వాళ్లు చనిపోయిన తర్వాత మొగులయ్య పెంపకం బాధ్యత వారి పెదనాన్న, పెద్దమ్మ మీద పడుతుంది. మొగులయ్యకు తల్లిదండ్రులు లేకపోవడంతో చదువుకునే అవకాశం లేకుండా పోయింది. తన పెదనాన్న కూడా మొగులయ్యను బడికి పంపించలేదు. చిన్నప్పటి నుంచి వ్యవసాయ పనులు చేస్తూ పెరుగుతాడు. మొగులయ్యకు వ్యవసాయం తప్ప మరో పని తెలియదు. మరొక పనికి ఎప్పుడూ వెళ్లలేదు. మొగులయ్య పెదనాన్న మొగులయ్య మీద వ్యవసాయ పనులు వదిలేసి ఊరు మీద పెద్దరికం చేసేవాడు. పంచాయతీలకు వెళ్లేవాడు. పంచాయితీలు తెంపేవాడు. అలా సత్తయ్య మొగులయ్య మీద వ్యవసాయభారం వేసి ఊర్లు తిరిగేవాడు. చిన్నప్పటి నుంచి మొగులయ్యను తన పెదనాన్న తన ఆధీనంలో ఉంచుకొని భయపెడుతూ పని చేయించేవాడు. ఇక్కడ వాస్తవంగా మొగులయ్య పని చేస్తున్నాడు. కాని ఆ పనికి విలువ లేదు. కాని మొగులయ్యను సత్తయ్య పెంచి పోషించాననడం చాలా విడ్డూరమైన విషయం.

మొగులయ్యకు పెళ్లీడు రాగానే పక్కూరికి చెందిన నీలమ్మతో పెళ్లి సంబంధం కుదురుతుంది. నీలమ్మ తల్లిదండ్రులిద్దరు ఎల్లమ్మ, సాలయ్యలు ప్రభుత్వ ఉద్యోగులు. మిలటరీ క్యాంపులో చీపురు కొలువులు చేసేవారు. అలాగే నీలమ్మ అన్న కూడా మిలటరీ ఉద్యోగే. నీలమ్మకు ఒక చెల్లి బుజ్జి, అక్క చంద్రయ్య

ఉన్నారు. ఎట్టకేలకు మొగులయ్యకు నీలమ్మతో పెళ్లి అవుతుంది. మొగులయ్యకు పెళ్లయిన సంతోషం తీరకుండానే కష్టాలు మొదలవుతాయి. మొగులయ్యకు నీలమ్మతో పెళ్లి సంబంధం కుదిరినప్పుడూ పెండ్లి పిల్లగానికి ఎంతాస్తి ఉన్నదని నీలమ్మ ఊరి పెద్దలడిగి నప్పుడు మొగులయ్య పెదనాన్న "మాకు ఎనిమిది ఎకరాల పొలం ఉంది. అది కూడా ఒకటే పట్టకాయితంల ఉంది. గిండ్ల నాలుగు పాళ్లు. నాలుగు పాళ్లల్లో రెండు పాళ్ళ నాది నా తమ్మునిది. మిగతా రెండు పాళ్ళు ఇంగో కాకయ్యల కొడుకులు చంద్రిగానిది, ఎలిగానిది, రంగనిది. గట్లనే యింకో తమ్మడి కొడుకు రాజుగాడిది" అంటూ అక్కడే నిల్చొన్న అందర్ని చూపించాడు. "యింగ గిప్పటి దాకా నా పొలం నా తమ్ముని పొలం అంతా నేనే జేస్తుంది, ఈని పెండ్లయితే ఈని తండ్రి పాలు ఈనికే ఇస్త ఇంకేంది" అన్నాడు. (పుట. 2) మొగులయ్య పెండ్లయిన తరువాత తన పెదనాన్న తన తండ్రి భాగం మొగులయ్యకు ఇవ్వడు. కానీ మొగులయ్య వ్యవసాయం చేసుకొని బతకడానికి రాళ్ల భూమి ఇస్తాడు. అయినా మొగులయ్య ఏమాత్రం భయపడకుండా చింతించ కుండా రాళ్ళ భూమిని చదును చేసి వ్యవసాయ భూమిగా మారుస్తాడు. కానీ ఆ భూమికి కరెంటు ఇవ్వకుండా మొగులయ్య పెదనాన్న అడ్డుకాలు వేస్తాడు. కరెంటు కోసం మొగులయ్య అనేక ఇబ్బందులు పడతాడు. చివరికి కరెంటు బిల్లు కూడా చెల్లిస్తాడు. వ్యవసాయం చేయడానికి తన దగ్గర పశువులు ఉండవు. వ్యవసాయం చేయడానికి సిద్ధపడితే అడుగడుగునా అనేక ఇబ్బందులు కష్టాలు ఎదురవుతాయి. దానికి ప్రధాన కారణం మొగులయ్య పెదనాన్న సత్తయ్య. ఎందుకంటే మొగులయ్యను వదిలించుకుంటే సత్తయ్యను మొత్తం భూమి తనకే దక్కుతుందని ఆశపడతాడు.

ఇక మొగులయ్య పెదనాన్న పెద్దమ్మలైన సత్తయ్య, పోచమ్మల విషయాన్నికొస్తే వీరిద్దరికీ మొగులయ్యకు భూమి భాగం ఇవ్వడానికి ఇష్టముండదు. మనుషుల ముందు ఒకలాగా మనుషులేన్నప్పుడు ఒకలాగా వీరి వ్యవహారం ఉంటుంది. వాళ్ల మీద నింద, అనుమానం కలుగకుండా చాలా జాగ్రత్త పడతారు. ఈ నవల మొత్తం భాగమంతా భూమి చుట్టూనే తిరుగుతుంది. భూమి కోసం సత్తయ్య మొగులయ్యను అనేక కష్టాలకు, నష్టాలకు గురిచేసి అగమాగం చేస్తాడు. మొగులయ్యను మానసికంగా దెబ్బతీస్తాడు. మొగులయ్యను దొంగను చేస్తాడు. మొగులయ్య దొంగతనం చేసే స్థితిలోకి నెట్టేస్తాడు. మొగులయ్య జీవితంతో సత్తయ్య ఆడని ఆటలేదు, పెట్టని బాధ లేదు. సత్తయ్య చేసే అన్యాయాన్ని, దౌర్జన్యాన్ని ఎవరు ఎదిరించలేరు. ఎందు కంటే కుల కట్టుబాట్లు కుటుంబ కట్టుబాట్లు అడ్డు వస్తాయి. ఈ సమస్య నేటికి మన సమాజంలో కొన సాగుతుంది. కానీ సత్తయ్య పాలోళ్లు మాత్రం మొగులయ్య పక్షానే ఉంటారు. మొగులయ్యకు ఒక భాగమిచ్చి, రెండు భాగాలు సత్తయ్య తీసుకుంటాడు. అంటే రెండెకరాలు ఇవ్వాల్సిన దగ్గర ఒక ఎకర మాత్రమే పట్టా చేస్తాడు. మూడెకరాలు సత్తయ్యనే తన పేర పట్టా చేసుకుంటాడు. కాని మొగులయ్యకు సాగు చేసుకోవడానికి రెండెకరాల భూమిని మాత్రం చూపిస్తారు. మొగులయ్య తన పెదనాన్న మోసాన్ని మొదట గుర్తించ లేకపోతాడు. చివరికి తనకు జరిగిన మోసం గురించి తెలుసుకుంటారు. కాని మొగులయ్యకు తన జరిగిన అన్యాయం గురించి తన పెదనాన్నను అడిగే ధైర్యం లేదు. ఈ అన్యాయం గురించి తమ పాలోళ్లకు కూడా తెలియదు. కాని ఈ విషయం ఒక ఎల్లయయకు మాత్రమే తెలుస్తుంది. కానీ ఎల్లయ్య సత్తయ్య మనిషి, మొగులయ్య తన పెదనాన్న చేసిన అన్యాయం గురించి తన భార్య నీలమ్మగాని తమ పాలోళ్లకు గాని ఎప్పుడు చెప్పడు. చివరికి మొగులయ్య తనకు జరిగిన అన్యాయం నిత్యం తలుచుకొని ఏమి చేయలేక అనారోగ్యానికి గురై చనిపోతాడు. నీలమ్మ ఒంటరిది అవుతుంది. తన ఇద్దరు కొడుకులు తండ్రి లేని పిల్లలు అవుతారు. ఒక్కడ రచయిత ఆస్థి, రక్త సంబంధాలను ఏ విధంగా విచ్ఛిన్నం చేస్తాయో తెలియజేస్తుంది. మొగులయ్య చనిపోయిన తరువాత కూడా నీలమ్మ తన తల్లిగారింటికి వెళ్లకుండా అత్తగారి ఇంటి దగ్గరనే ఉంటూ తన ఇద్దరు కొడుకులు చూసుకుంటూ వ్యవసాయం చేసి తన జీవితాన్ని గడుపుతుంది. కానీ సత్తయ్య ఎలాగైనా నీలమ్మను తన

ఊరు నుంచి పంపించాలని ఎత్తుగడలు వేస్తుంటాడు. కానీ నీలమ్మ ఎవరి మాటలు పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటుంది. తన భర్త మొగులయ్య సాగుచేసిన భూమిని నీలమ్మ మళ్లీ సాగు చేస్తది. పంట పండిస్తుంది. ఒక్కతే పండిన పంటను ఇంటికి మోసు కుంటుంది. పంట మోసుడు ఒక్కరోజు అయిపోదు. మళ్లీ సత్తయ్య తన మోసపు గుణాన్ని, దుర్బుద్ధిని నీలమ్మ మీద ప్రదర్శిస్తాడు. రాజు గాడిని సత్తయ్య ముందుగానే మాట్లాడించి కుప్ప వద్ద రాజు ఉంటాడని నీలమ్మకు చెపుతాడు. కానీ నీలమ్మ ముందుగాల కుప్ప వద్ద ఉం డమని సత్తయ్యను అడుగుతుంది. కానీ సత్తయ్య పథకం ప్రకారం రాజుగాడిని ఉంచుతాడు. రాజుగాడు నీలమ్మకు వరసకు మరిది అవుతాడు. సత్తయ్య, రాజుగాడికి లేనిపోని మాటలు చెప్పి వాని మనసు మార్చి నీలమ్మ మీదికి ఉసిగొలుపుతాడు. చివరికి వీరిద్దరికి అక్రమ సంబంధాన్ని అంటగడుతాడు. కానీ ఈ వ్యవహారం తనకు ఏమీ తెలియనట్లే తన ప్రవర్తనను ప్రదర్శిస్తాడు. చివరికి పంచాయితీ పెట్టిస్తాడు. నీలమ్మకు మరో పెళ్లి చేస్తే నా ఇజ్జత్ దక్కుతుందని కొత్త ఎత్తుగడ వేస్తాడు. అప్పుడు నీలమ్మకు సత్తయ్య అసలు రూపం అర్థమవుతుంది. సత్తయ్య మాటలకు నీలమ్మ, తన తల్లిదండ్రులు కోపాగ్నికి లోనవుతారు. సత్తయ్య ఎందుకు ఇలా మాట్లాడుతున్నాడో నీలమ్మ పసిగట్టి అతనికి ఎలాగైనా బుద్ధి చెప్పాలని నిశ్చయించుకుంటుంది. తన తల్లి దండ్రులు కూడా నీలమ్మకు అన్ని విధాలుగా అండగా నిలబడుతారు. తన తల్లిదండ్రులు కూడా నీలమ్మ ఇంటి నుంచే ఉద్యోగానికి వెళ్తారు. నీలమ్మ తల్లిదండ్రులిద్దరికి ప్రభుత్వ కొలువులు ఉండడం వల్ల నీలమ్మకు అండగా ఆర్థిక నీడ దొరుకుతుంది. మొదట నీలమ్మకు ఎదురైన కష్టాలను తన తల్లిదండ్రులకు పెద్దగా ఎప్పుడూ చెప్ప కోదు. కాని సత్తయ్య మోసాలు, ఆగడాలు రోజురోజుకూ పెరగడంతో చెపుతుంది. ఇక్కడ స్త్రీలకు కష్టాలను ఒంటరిగా ఎదురుకునే ధైర్యం కూడా ఉంటుందని నీలమ్మ పాత్ర ద్వారా తెలియజేస్తుంది. వాస్తవానికి ఏ స్త్రీనైనా మగవాళ్లు న్యాయంగా ఎదురుకోలేన్పుడు వారి మీద లేనిపోని నిందలు, అనుమానాలను సృష్టించి వారి ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీస్తారు.

కాలంతోపాటు వచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పుల వలన సత్తయ్య ఊరు చుట్టూ రియల్ ఎస్టేట్ జోరుగా సాగుతుంది. ఎందుకంటే సత్తయ్య ఊరు కూడా సికిందరాబాద్ పరిసర ప్రాంతాలకు దగ్గరలోని ఉంది కాబట్టి. సత్తయ్య ఎట్టకేలకు తన భూమిని అమ్ము కోవాలనుకుంటాడు. కాని భూమిని కొనుగోలు చేయడా నికి వచ్చిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఒక లింకు పెడతారు. ఈ భూమిలో ఉన్న భాగస్తులంతా సంతకం పెడితేనే కొంటామని కండీషన్ పెడతారు. ఎందుకంటే సత్తయ్యది, నీలమ్మది, వారి పాలొళ్లయిన చంద్రయ్య, ఎల్లయ్య, రంగయ్యలది, అలాగే రాజుగాడిది ఒక సర్వే నెంబర్ గల భూమి కాబట్టి. ఈ విషయంతో సత్తయ్య, మొగులయ్యకు చేసిన అన్యాయం, మోసం బయట పడుతుంది. అప్పుడు నీలమ్మ తన భర్త భాగం తనకు ఇస్తేనే సంతకంపెడతానని ధైర్యంగా అర్థమయ్యేది. కాబట్టి న్యాయం ముందు అన్యాయం ఎంతకాలం నిలబడదు అనేది మాకు అవగతమవుతుంది. మొగులయ్యకు రావాల్సిన భాగం నీలమ్మ పేర పట్టా చేయక తప్పలేదు. మొదట సత్తయ్య, నీలమ్మను కూడా భూమి అమ్మమని చెప్తాడు. కానీ నీలమ్మ భూమిని అమ్మేది లేదని సత్తయ్యతో ధైర్యంగా చెప్తుంది. నీలమ్మ మాటలు సత్తయ్యకు ఎంతో కోపాన్ని తెచ్చిపెడతాయి. అయినా నీలమ్మ భయపడకుండా ఎదురు మాట్లాడడం మొదలు పెడుతది. చివరికి తన భర్త భాగం తనకి ఇస్తేనే సంతకం పెడతానని చెప్తది. చివరికి సత్తయ్య ఒప్పుకోక తప్పలేదు. కాబట్టి దళితుల్ని, దళితులు, అలాగే ఒక దళిత కుటుంబాలు చాలా వున్నాయి. రచయిత ఒకే సామాజిక వర్గంలోని దోపిడిని వస్తువుగా తీసుకొని చక్కని నవల రాశారు. ఇప్పటి వరకు సత్తయ్య చేసిన తతంగమంతా భూమి కోసమేనని మనకు అర్థమవుతుంది. తన కులంలోని తన కులానికి చెందిన స్త్రీలను మగవారు ఎలా చూస్తారో ఈ నవల ద్వారా తెలుస్తుంది. సామాజిక

దోపిడికి మాత్రమే కాదు స్త్రీలు కుల దోపిడికి ఎలా గురవుతున్నారో ఈ నవల నీలమ్మ పాత్ర ద్వారా మనం తెలుసుకోవచ్చు. ఈ నవలను రచయిత అసంపూర్తిగానే ముగించిందని చెప్పవచ్చు. నవల ఇంకా కొనసాగేది ఉండేది. నీలమ్మ భవిష్యత్తు ఎలా ఉన్నదో చెబితే బాగుండేది.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. వొయినం - నవల జాజుల గౌరి, 1995.
2. భూమి చరిత్ర సంస్కృతి, విప్లవ రచయిత సంఘం, 2008.
3. ఆంధ్రప్రదేశ్ దళితులు - కలేకూరి ప్రసాద్, 2011.
4. మన నవలలు మన కథానికలు - కాచపాళెం చంద్రశేఖరరెడ్డి, 2015.

★★★

# విషాద సారంగధరము నాటకం - ఇతివృత్త విశ్లేషణ

- యం. గాయత్రీదేవి, పరిశోధక విద్యార్థిని, తెలుగుశాఖ, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.

**సంక్షిప్త పరిచయం :**

సాహితీ ప్రక్రియల్లో ఒకటైన నాటకం ఎంతో విశిష్ట మైనది. అటువంటి నాటకాలలో విషాదాంత నాటకాలు తెలుగు సాహిత్య చరిత్రలో అరుదుగా కనిపిస్తాయి. అటువంటి నాటకాలలో చాలా ప్రసిద్ధిగాంచిన నాటకం విషాద సారంగధరణీయము. దీని కర్త ధర్మవరం రామకృష్ణమాచార్యులు. ఇందులోని ఇతివృత్త వైశిష్ట్యాన్ని తెలియజేయడమే ఈ వ్యాసం ఉద్దేశం.

**ముఖ్యాంశాలు :**

తెలుగు సాహిత్యం, నాటకం, చారిత్రాత్మకం, విషాదాంతం, ఇతివృత్తం, పాత్రలు వైశిష్ట్యం.

**ఉపోద్ఘాతం :**

తెలుగు సాహితీ జగత్తులో ఎందరో కవులు, రచయితలు తమ రచనలతో సాహితీ సేవజేసి చరిత్రలో స్థిర స్థానం ఏర్పరచుకున్నారు. అటువంటి వారిలో ఒకరు శ్రీధర్మవరం రామకృష్ణమాచార్యులు. తెలుగు నాటక రంగానికి బాటలు వేసి, అజరామరమైన కీర్తినార్జించి 'ఆంధ్ర నాటక పితామహుడు'గా పిలువబడినాడు. దశవిధ రూపకాలలో ఒకటైన నాటకం సంస్కృత సాహిత్యంలో ప్రసిద్ధి చెందినది. ఆ భాషా సాహిత్యంలో వచ్చిన ఎన్నో నాటకాలు మన తెలుగు సాహిత్యంలో ప్రబంధాల రూపంలోనో, కావ్యాల రూపంలోనో వచ్చాయి కానీ నాటకం రూపంలో రంగస్థలానికి ఎక్కలేదు. ఆ ప్రయత్నం ధర్మవరం వారి 'చిత్రనళీయం' నాటకం దక్కించుకుంది. ఆ తరువాత వీరు ఎన్నో నాటకాలను రచించారు. వాటిలో ఒకటి 'విషాద సారంగధరము'. ఇది చారిత్రక ప్రాధాన్యత కలిగిన నాటకం.

**ధర్మవరం రామకృష్ణమాచార్యులు - జీవితం :**

ఆధునిక కాలంలో జన్మించి, విశిష్టమైన ఘనతను సాధించిన ధర్మవరం రామకృష్ణమాచార్యులు అనంతపురం జిల్లా ధర్మవరంలో కృష్ణమాచార్యులు, లక్ష్మీదేవమ్మల పెద్దకుమారుడుగా 1853 సం॥లో జన్మించారు. తండ్రి దగ్గరే ఆంధ్ర, సంస్కృత, కన్నడ భాషలు నేర్చుకున్నారు. 1870లో మెట్రిక్యులేషన్‌ను, 1874లో ఎఫ్.ఏ. పరీక్షలను ఆ తర్వాత సెకండరీ గ్రేడ్ ప్లీడర్షిప్ పరీక్షలోనూ ఉత్తీర్ణ లయ్యారు. చదువు పూర్తయ్యాక కొన్నాళ్ళు తాలూకా కోర్టులో వకీలుగా పనిచేశారు. కేవలం వకీలుగా మాత్రమే కాక పండితుడిగా అష్టావధానం, శతావధానం కూడా చేశారు.

నాటక కర్తగా, నటుడిగా, ప్రయోక్తగా, సరసవినోదినీ సభకు సభాధ్యక్షులుగా ప్రసిద్ధి పొందారు. వీరి మొదటి నాటకం 'చిత్రనళీయం'కాగా వీరు 30కి పైగానే నాటకాలు రచించారు. 30 అందుబాటులో ఉన్నాయి కానీ, వీరికి మంచి పేరు తెచ్చిన నాటకం మాత్రం 'విషాద సారంగధర' నాటకమే అని చెప్పవచ్చు. తాను రచించిన నాటకాలలో కొన్ని ప్రతినాయక పాత్రలను వారు ధరించేవారు. ఇవేకాక ఇతర నాటకాలైన పాదుకా పట్టాభిషేకం, భక్తప్రహ్లాద వంటివి విరివిగా ప్రదర్శించబడ్డాయి.

**'విషాద సారంగధరము' నాటకం - ఇతివృత్తం:**

తెలుగు సాహిత్యంలో కనిపించే కావ్యాలు, ప్రబంధాలు చాలా వరకు సుఖాంతాలే కనిపిస్తాయి. కథానాయకుడు మంచితనం గలిగి మొదట ఎన్ని శ్రమలు అనుభవించినా చెడు తాత్కాలిక విజయానందం పొందినా చివరకు మంచిదే పైచేయి అవుతుంది. అంతేగాక కథానాయకుడు మరణించే కథలు మనకు కనిపించవు. అలాంటి స్థితే ఎదురైనప్పుడు ఏ ఋషి వర్యుడో, ఆకాశవాణియో, దేవతలో వచ్చివారికి తిరిగి జీవంపోసి, సుఖసంతోషాలు కలుగజేస్తారు. చేమకూర వేంకటకవి కూడా సారంగధర చరిత్రనే మొదట సగం వరకూ రాసి, విషాదగాథ కాబట్టి ప్రజలు రంజింపరని, దానిని పక్కకు పెట్టి విజయవిలాసం పూర్తిచేశారని, ఆ తరువాత మరలా సారంగధర కథను పూర్తి చేశారని తాపీ

ధర్మారావుగారు పేర్కొన్నారు. 1 సారంగధర కథ భిన్న వ్యత్యాసాలతో అనేకమంది కవులు రచించినట్లుగా మనం చూడవచ్చు. అందులో మొదటిగా పేర్కొనదగినది గౌరన రచించిన 'నవనాథచరిత్రము'. ఇతనికన్నా ముందు గిరిరాజకవి ప్రబంధం రచించాడని దానిని ఆధారంగా చేసుకొని గౌరన దానిని రచించాడని తన కావ్యావతారికలో పేర్కొన్నాడు. గౌరన ప్రకారం సారంగధరుడు మాళవదేశం లోని మాంధాత పురాన్ని పరిపాలించిన రాజమహేంద్రుని కుమారుడు. ఆ రాజుకి రత్నాంగి అనే భార్య, చిత్రాంగి అనే ఉంపుడుకత్తె ఉన్నారు. చిత్రాంగి దుస్సాహసం వల్ల కాళ్ళు, చేతులు నరకబడిన సారంగధరుని మీననాథుడు అనే మహర్షి కాపాడి, అతడిని కూడా సిద్ధుడిగా మార్చి, చౌరంగి అనే పేరు పెట్టాడు. ఇక్కడ కథ సుఖాంతం అవుతుంది. ఇలా బాలభాగవతంలోనూ, చేమకూర వేంకటకవి 'సారంగధర చరిత్రము'లోనూ కనిపిస్తుంది.

గౌరన రచించిన కథలోని స్థలాలలో మార్పులు చేసి చేమకూర వేంకటకవి సారంగధర కథను పూర్తి తెలుగువారి కథగా మార్చారు. "వేంకటకవి ఒక చిన్న పోకిరి పని చేసినాడు. ఏమనగా మాళవదేశాన్ని మాళవదేశంగానే ఉంచి మాంధాత పురాన్ని రాజమహేంద్రపురంగానూ, రాజమహేంద్రుని రాజరాజనరేంద్రునిగాను మార్చినాడు." ముందే చెప్పినట్లుగా తెలుగునాట విషాదగాథలు శిష్ట సాహిత్యంలో కనిపించవు. అంతేగాక పినతల్లి కొడుకుని వాంఛించటం అనేది తొందరగా అంగీకరించని విషయం. ఇటువంటివి ట్రాజెడీలు ఆంగ్లసాహిత్య ప్రభావంతో వచ్చి చేరినవే. ధర్మవరం కృష్ణమాచార్యులు రాసిన ఈ నాటకంలో అభూతకల్పనలకు చోటివ్వలేదు. కథను విషాదాంతంగానే ముగించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో పండితులు ఎందరు విమర్శించినా తన ప్రయత్నం వీడలేదు. వీరి కథాఘట్టం ఇలా ఉంది.

**ఇతివృత్తం :**

రాజరాజనరేంద్రుడు తన కొడుకు సారంగధరుడికి పెళ్ళి చేయాలనే ఉద్దేశంతో కొందరు బ్రాహ్మణులను వివిధ రాజ్యాలకు కన్యాన్వేషణకు పంపిస్తాడు. వారిలో హిరణ్యకుడు అనేవాడు విదర్భరాజు కుమార్తె చంద్ర కళావతిదేవి చిత్రపటమును తీసుకువచ్చాడు. విభావసుడు అనే బ్రాహ్మణుడు, భోజరాజు పుత్రిక చిత్రాంగిదేవి చిత్ర పటము తీసుకొని వస్తారు. వారిలో చిత్రాంగి సౌందర్యం చూసి ఆశ్చర్యపోయిన రాజరాజు చంద్రకళను తన కొడుకుకిచ్చి వివాహం చేయిస్తాడు. చిత్రాంగిని తనకు భార్యగా చేసుకుంటాడు. కాని అప్పటికే చిత్రాంగి సారంగధరుడి చిత్రపటాన్ని చూసి, అతని మీదనే తన మనసు లగ్నం చేసుకుంది. కాని తల్లిదండ్రులు అతి బలవంతం చేసి పెళ్ళి చేయడంతో ఆమెకు తప్పనిసరి అయినది. కాని ఆమె మనసు మాత్రం అతనినే కోరు కుంటుంది.

రాజరాజు తన మొదటిభార్య రత్నాంగికి కొడుకైన సారంగధరునికి రాజ్యపట్టాభిషేకం చేయడానికి నిశ్చ యించాడు. అంతలోనే వేటవ్యసనం ఉండటం వల్ల రాజరాజు వేటకు వెళతాడు. ఇటు సారంగధరుడు కూడా పావురాల పందెం ఆట అంటే వ్యసనం ఉండటం వల్ల స్నేహితులలో ఆటలు ఆడుతుంటాడు. అలా ఒకరోజు అతను ఎగురవేసిన పావురం చిత్రాంగి మేడలోకి వెడు తుంది. దానిని వెదుకుతూ సారంగధరుడు ఆమె మందిరం వద్దకు వెళతాడు. తన తండ్రి లేనప్పుడు అతని అంతఃపుర స్త్రీలను దర్శించడం తగదని సారంగధరుడి మిత్రుడు సుబుద్ధి వారిస్తాడు. కాని పినతల్లి అయిన చిత్రాంగి మందిరం దర్శించడం తప్పేమి కాదని ఎంచి, అతని మాటలు పెడచెవిని బెట్టి సారంగధరుడు ఆమె అంతఃపురం వైపుకి వెళతాడు. అప్పటికే చిత్రాంగి సారంగధరుడిని ఆమె ఇంటికి భోజనానికి ఆహ్వానించింది. ఆ విషయం సారంగధరుడికి తెలియదు. ఆ విషయం తన మిత్రుడి ద్వారా తెలుసుకొని పినతల్లి ఎందుకు పిలిచిందోనని ఆలోచించుకుంటూ వెళతాడు.

చిత్రాంగి సారంగధరుడు వచ్చినాడని తెలుసుకొని లోపలికి ఆహ్వానించి తీసుకెళుతుంది. తన పావురాన్ని ఇచ్చేస్తే వెళతానని సారంగధరుడు అంటున్నా చిత్రాంగి అతనిని వెళ్ళనివ్వక మాటలతో తడవు చేస్తుంది. అతనిని తన పడకటింటిలోనికి తీసుకువెళుతుంది. ఎన్నోరకాల మాటలతో తన మనసేమి కోరుతుందో తెలియజేస్తుంది.

కన్యాన్వేషణ సందర్భంలో అతనిమీద ఉన్న ప్రేమను తెలియజేస్తూ సందేశం పంపించిన విషయం అతనికి చేరలేదని అర్థం చేసుకుంది. శృంగార, రతి సంఘటనలు తెలిపే చిత్రపటాలు అతనికి చూపిస్తుంది. ఎన్ని చేసినా అతను స్పందించటం లేదని అర్థం చేసుకొని, చివరికి తన మనసులో మాటను తెలియజేస్తుంది. "ఇది చూడుమా! నీ రూప పటము. దీని నెల్లప్పుడు ప్రాణ ప్రదముగ భావించి నిదురించునప్పుడు సైతము స్తనసీమపై ధరించి 'అకటా! పటరూపములకు జీవమిచ్చి చక్కని ప్రాణులుగా జేయు మహామంత్ర మేమహాత్ముడైనా నాకుపదేశించడా'యని వందురుచుందును. అనయము వేకరుచుందును. నీవిపుడంగీకరింపకున్న నీయాన నేనీ యసువుల భరింపజాల. పాలముంచినను నీట ముంచినను నీవే!" అని తన మనసు విప్పి చెప్పింది.

కానీ సారంగధరుడు ఆమె కోరికను కాదన్నాడు. ఆమె తీరును చూసి ఆశ్చర్యపోయి, ఎంతగానో ఆమెకు హితబోధ చేసి అక్కడనుండి వెళ్ళిపోతాడు. ఆ సమయంలో చిత్రాంగికి కలిగిన భంగపాటుకి బాధ పడుతుంది. సారంగధరుడి మీద క్రోధాన్ని పెంచు కుంటుంది. ఆ సమయంలో అక్కడకు వచ్చిన తనదాసిని చూసి కంగారు పడింది. జరిగిన సంఘటన చూసిందేమో నని అనుకుంది. తాను పంపించిన లేఖను అడిగింది. కాని ఆమె ఆ లేఖను తన నోటిలో దాచి, ఎక్కడో పోయిందని అబద్ధం చెప్పి తప్పించుకుంది. లేఖను ఇచ్చేస్తే ఈ విషయం తెలిసిన తనకు ఏమి చేస్తుందోనని ఆమె భయపడింది. మరునటి రోజున వేటనుండి తిరిగివచ్చిన తన భర్తకు సారంగధరుడి మీద నిందలు మోపుతుంది. రాజరాజు కూడా చిత్రాంగిని అవమానించిన వానిమీద క్రోధాన్ని పెంచుకున్నాడు.

"చెప్పమిట్లేల యోచింప నొప్పులాడి!
వాని దండింతు, ఖండింతు బిఱుతుఁ జెఱుడుఁ
గడగి చంపుదు నొంపుదుఁ గలదు నలతుఁ
దెరల నడతను బాడుతు వదింతుఁ ద్రుంతు"

అని ఆవేశంతో అన్నప్పటికీ చిన్ననాటి తన కొడుకు సారంగధరుని నీతివంతమైన జీవితం, పరస్త్రీల పట్ల అతని ప్రవర్తన ఎరిగినవాడు కావున అతనిని శిక్షించుటకు వెనుకాడుతున్నాడని గ్రహించి చిత్రాంగి తన మందిరంలో ఉన్న సారంగధరుని ఉత్తరీయమును ఆనవాలుగా చూపిస్తుంది. దాంతో సారంగధరుడే తప్పుచేశాడని గ్రహించి అతనికి కాళ్ళు చేతులు ఖండించుమని ఆజ్ఞా పించాడు. కానీ అప్పటికే సారంగధరుడి మిత్రుడైన సుబుద్ధి సారంగధరుడు నిరపరాధి అని తెలియజేసే సాక్ష్యాలు సంపాదించినా తన పినతల్లికి అపకీర్తి కలుగ కూడదని భావించి నిజాలు ఎవరితోనూ చెప్పవద్దని సారంగధరుడు మాట తీసుకున్నాడు.

రాజరాజ నరేంద్రుడు తన మంత్రులు ఇచ్చిన సలహాల మేరకు శిక్షను కొంతకాలం వాయిదా వేయమని మరలా లేఖను తలవరికి పంపించాడు. చిత్రాంగిని, ఆమె దాసీలను ప్రశ్నించాడు. చిత్రాంగి ఇంటిలో లభించిన సారంగధరుని కవచాలు, పావురం పంజరం గురించి చిత్రాంగిని అనేక విధాలుగా ప్రశ్నించాడు. సారంగధరుని కిమ్మని చిత్రాంగి దాసిచేత పంపించిన లేఖను బట్టి చిత్రాంగియే దోషం చేసిందని అర్థం చేసుకొని ఆమెకు శిక్ష విధించబోతాడు. ఇంతలోకే తలవరి దగ్గరకు వెళ్ళిన సైనికుడు దుర్వార్తతో వస్తాడు. అప్పటికే సారంగధరుడికి కాళ్ళు, చేతులు నరికి వేసిరని తెలుసుకొని హతాశయుడవు తాడు. తన భార్య రత్నాంగిని తీసుకొని సారంగధరుడున్న చోటికి వెళతాడు. అదే సమయంలో చిత్రాంగి కూడా అతడికి శిక్ష విధించబడిందన్న వార్తవిని సభలోనే మృతి చెందుతుంది. రక్తసిక్తమై పడి ఉన్న సారంగధరుడిని చూసి విలపిస్తారు. తమకీస్థితి ఏర్పడటానికి కారణమైన చిత్రాంగిని ఇలా దూషిస్తారు... "హా! చిత్రాంగి! మృత్యు దేవతా! నీవు నాకేల భార్యవైతివి? చెఱగున నిప్పు మూటగట్టినట్లు, ఇంటికి మూతిని బేరంటము పిలిచి నట్టు, వ్యాఘ్రము నోటికి దల యిచ్చినట్లు, వృచ్ఛికమును ముద్దిడికొన్నట్లు, సింగము కౌగిలించినట్లు, కాలాహి నడుము పట్టినట్లు నిన్ను జేపట్టితి గదా!" అని నిందించి, తమ బిడ్డకు మరలా ప్రాణభిక్ష పెట్టుమని దేవతలను వేడుకున్నారు. తమ జీవితాలు ఇలా అస్తవ్యస్తం అయి నందుకు తమనుతాము నిందించుకున్నారు. అంతటితో నాటకం ముగుస్తుంది.

**విశ్లేషణ :**

సారంగధర ఇతివృత్తంలో ఎన్నో భిన్నకథనాలు కనిపిస్తున్నప్పటికీ కథలో సారంగధరుడిపై చిత్రాంగి నిందలు మోపడం, అతని కాళ్ళుచేతులు నరికించబడటం అనే విషయంలో మాత్రం మార్పులేదు. కొందరు రచయితలు దీనిని సుఖాంతంగా మలిచే ప్రయత్నం చేసినట్లు ముందే చెప్పుకున్నాము. ధర్మవరం వారు రాసిన ఈ నాటకం '5' అంకాలు గల నాటకం. తృతీయాంకంలో తప్ప మిగతా అంకాలలో రంగాలు కనిపిస్తాయి. ఇందులో నాయకుడు సారంగధరుడు అనుకోవడం కన్నా రాజరాజ నరేంద్రుడనే చెప్పవచ్చు. రామకోటిశాస్త్రి ప్రకారం ధర్మవరం వారు ట్రాజెడీ నాటకమును రచించాలనే ఉద్దేశంతో దీనిని రచించినా "ఇందులో రాజరాజు ట్రాజెడీ నాయకుడుగా కానే న్యాయమును పాలించెడి చక్రవర్తిగా దర్శనమిచ్చుచున్నాడు. కనుక నాటకం ఇచ్చట ట్రాజెడి తనమును కోలుపోయినది" తన ముద్దుల భార్యకు అన్యాయం జరిగిందన్న ఆవేశంలో తన కొడుకు అని కూడా చూడకుండా శిక్షకు అప్పగించాడు. కాని సహజంగా ధీరోదాత్తుడు కాబట్టి న్యాయ విమర్శ చేయాలనుకున్నాడు. మంత్రుల సలహాలు స్వీకరించాడు. సాక్షులను అందరినీ విచారించాడు.

నాటకకర్త స్వతహాగా న్యాయవాది. ఆ రంగంలో కూడా ఆయనకు మంచి పేరున్నది. కాబట్టి నేటి కోర్టులలో సాక్ష్యాలను సంపాదించడం, సాక్ష్యులను విచారించే విధానాన్ని నాటకంలో కూడా చొప్పించారు. అందుకే ఆ ఘట్టం నాటకంలో విస్తృతంగా సాగింది. ఇది అతనిలోని ధర్మదృష్టికి నిదర్శనంగా కనిపిస్తుంది. సారంగధరుడు చిత్రాంగి మేడకు వెళ్ళాడనడానికి సాక్ష్యంగా అతని కవచాలు, ఉత్తరీయం విడిచి వెళ్ళడం అనే సంఘటనను ధర్మవరంవారు గ్రీకు-రోమన్‌ల రూపకమైన హిప్పోలిటస్ ఫేడ్రా మాతృకగా తీసుకున్నాడని కనిపిస్తుంది. అందులో కూడా ఫేడ్రా హిప్పోలిటస్‌కు పినతల్లి. సారంగధరుడికి, చిత్రాంగికి మధ్య జరిగిన సంభాషణే ఈ నాటకంలో కూడా కనిపిస్తుంది. హిప్పోలిటస్‌ను దోషిగా చూపించడానికి ఫేడ్రా చనిపోతూ రాసిన మరణ వాంగ్మూలం ఉపయోగపడింది. దీని ప్రభావం ధర్మవరం వారి ఈ నాటకంలో చాలా కనిపిస్తుంది.

**ఉపసంహరణ :**

సాహిత్యంలో సారంగధర కథను ఎంతమంది ఎన్ని ప్రక్రియల్లో రాసినా, ఇతివృత్తాల్లో మార్పులు చేసి సుఖాంతంగా మార్చినా ధర్మవరంవారి విషాద రూపకం మాత్రం ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోయిందని చెప్పవచ్చు. పాఠకులు, శ్రోతలు శృంగార రసానికిచ్చే ప్రాధాన్యతను శోకం విషయంలో సత్యహరిశ్చంద్ర, సారంగధర నాటకాలకు కూడా అంతే ప్రాధాన్యతనిచ్చేవారు. ఒకనాటి గ్రామీణ ప్రాంతాలలో వీటిని విరివిగా ప్రదర్శించేవారంటే ఈ నాటకాలకు జనవాహినిలో ఉన్న ఆదరణ అటువంటిది.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. విషాద సారంగధరము - ధర్మవరం కృష్ణమాచార్యులు - SDR మెమోరియల్ ట్రస్టు, బళ్ళారి.
2. ధర్మవరం రామకృష్ణమాచార్యులు - P.S.R. అప్పారావు, సాహిత్య అకాడమి - 1989.
3. సారంగధర చరిత్రము - జితకాశివ్యాఖ్య సహిత (పీఠిక) - దీపాల పిచ్చయ్యశాస్త్రి వెంకటేశ్వర పబ్లిషర్సు, తిరుపతి.
4. విజయ విలాసం - (హృదయోల్లాసవ్యాఖ్య) - తాపీధర్మారావు - ప్రచురణ విశిష్ట రచనలు, హైదరాబాద్
5. రాయలసీమ రచయితల చరిత్ర - కల్లూరు అహోబలరావు - ప్రచురణ - శ్రీకృష్ణదేవరాయ గ్రంథమాల - హిందూపురం.
6. తెలుగుసాహిత్య చరిత్ర - ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి - రమణశ్రీ ప్రచురణ, విశాఖపట్నం.

★★★

# వేమన పద్యాలు - సామాజిక దృక్పథం

- మంకముతక శ్రీనివాసులు, తిరుపతి..

ఇటు తెలుగు సాహిత్యంలోను, అటు ప్రపంచ సాహిత్యంలోను తనదైన ముద్రవేసుకున్న ప్రజాకవి వేమన. సంఘసంస్కర్తగా, భౌతికవాదిగా, మానవతావాదిగా తెలుగుసాహిత్యంలో తన అచ్చతెలుగు పద్యాలద్వారా తనదైన శైలిలో సమాజాన్ని ప్రశ్నించి ఆలోచింపజేసిన కవి మహానీయుడు. నాటి సమాజంలో అసమానతలను, సాంఘిక దురాచారాల ఖండన, వర్ణన, వర్గ విభేధాల నిరసించి విశ్వమానవ సమాత్వము, సౌభ్రాత్రము, నీతిబోధ మొదలైనవి విషయాలను తన పద్యాల ద్వారా చాటి చెప్పాడు. తన అనుభవాలన్నింటిని రంగరించి మానవాళికందించాడు. ప్రజలను చైతన్యపరిచేందుకు సంఘసంస్కరణోద్యమాన్ని చేపట్టాడు. "కొండఅద్దమందు కొంచెమైయుండదా" అన్నట్లు చిన్న పద్యంలో సులువైన మాట ద్వారా బరువైన భావాన్ని ఇమిడ్చిరాయడం ఒక వేమనకే సాధ్యం. నిత్యజీవితంలో ప్రజల హృదయాలకు హత్తుకుపోయేటట్లుగా సూక్తులను రచించాడు. కవులందరూ శతకాలను భక్తికోసం, ముక్తికోసం రాస్తుంటే వేమన ప్రజావిముక్తి కోసం రాశారు. బ్రహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే వర్గ భేధాలెందుకని ప్రశ్నించిన ప్రజాకవి వేమన. పండితులకే పరిమితమైన పద్యాలను పామరలకు సైతం చదవి అర్థం చేసుకోనే విధంగా పద్యాలు రాసిన ప్రజాకవి అయ్యాడు.

మన తెలుగు సాహిత్యంలో మధ్యయుగపు కవుల్లో కులవ్యవస్థను వేమన ఖండించినంత బలంగా మరే కవి ఖండించలేదు. మానవీయకంఠంతో సమానత్వాన్ని చాటుకుంటూ ఒక గొప్ప జీవన ప్రస్థానాన్ని సాగించాడు వేమన. కవిగా ఒక అవేశపరుడిగా, ఒక ఆస్తికహేతువాదిగా అనేక అంచుల సుదర్శనచక్రం లాగా దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన తన పోరాటాన్ని సాగించాడు. విశ్వమానవ సమాజానికి తనదైన సామాజిక సందేశాన్ని ఇచ్చాడు. కుల, మత, జాతి, ఆర్థిక వ్యత్యాసాలులేని సమాజాన్ని కోరుకున్న ప్రజాశ్రేయస్కారి వేమన. నిజంగా ప్రజల నాలుకపై నిలిచిపోయిన వేమన ఎప్పటికీ సజీవుడే.

"తెలుగు ప్రజానీకానికి వేమన్న ఒక మహాయోగి, మట్టిలో పుట్టిలో పుట్టిన మహోన్నత శిఖరాలందుకున్న మానవతామూర్తి. ఆయన మనుషుల మధ్యన తిరుగు తూనే మానవత సత్యా సత్యాలను నిత్యాన్వేషణ శీలంతో దర్శించి, విమర్శించిన వివేకి ఆయన అన్వేషణలో అంది వచ్చిన అనుభవాలను ఆటవెలదుల్లో అలవోకగా లోకానికి అందిచిన మహానుభావుడు.

వేమన పద్యం ఒక్కడైనానోటికి రాని తెలుగు వాడుండడు. ఆయన సూక్తి ఆయన అంతర్వ్యక్తికి అద్దం పట్టిన అభివ్యక్తి , ఆయన సాధకుడు, బోధకుడు. ఆయన ద్రష్ట,స్రష్ట మహాకవి." అని జి.వి.సుబ్రమణ్యం అక్షరాక్షర సత్యంగా అభిలాషించారు.

## వేమన మానవతావాది :

ప్రగతి శీలుడు, ప్రపంచంలోగల పలురకలైన మానవుల జీవితాల్లోని నిగూడ రహస్యలను తెలిసిన వివేకి ఆయన అన్వేషణలో అందివచ్చిన అనుభవాలను ఆట వెలదుల్లో లోకానికి అందించిన మహానుభవుడు. వేమన పద్యం ఒక్కటైన నోటికి రాని తెలుగువాడు ఉండడు. ఆయన సూక్తి ఆయన అంతర్వ్యక్తికి అద్దం పట్టిన అభివ్యక్తి. ఆయన బోధకుడు ఆయన ద్రష్ట, స్రష్ట మహాకవి. అని జి.వి సుబ్రహ్మణం అక్షర సత్యంగా అభిలాషించాడు.

వేమన మానవతావాది, ప్రగతిశీలుడు, ప్రపంచంలో గల పలురకలైన మానవుల కీవితాల్లోని నిగూఢ రహస్య లను తెలిసిన మానసత్త్వశాస్త్రజ్ఞుడు. మనుష్యుడు వివేక వంతుడై, విచక్షణాజ్ఞానము కలిగి, తార్కిక దృష్టితో తన కర్తవ్యమును (ధర్మమును) దైనందిన జీవితంలో తప్పక పాటించవలెను ఎట్టిపరిస్థితులో మనవత్వవమును, బాధ్యతను విస్మరించరాదు అని సంభోదించెను. వేమన, ధర్మం గురించి చెప్పన పద్యం సామాజిక దృక్పథానికి

నిదర్శనం. ఈ విధంగా వేమన పద్యాలు సామాజిక జీవితానికి అనువర్తింపజేసుకోవాచ్చు.

"అన్యులకును వచ్చు నాపదతనదిగా
నెన్ను వాఁడు భువిని నున్నవాఁడు
ఇన్ని దానిలోన నిహపరంబులు లెస్స
గన్న వాఁడు మిగుల ఘనుఁడు వేమ"

ఇతరులకు వచ్చు ఆపద తనదిగా భావించేవాడు ఈ లోకంలో ఉన్నట్లు. తక్కిన వారు లేని వారి కింద జమ అని హృదయానికి చురుక్కున నాటే విధంగా మానవుని బాధ్యత గురించి నొక్కి చెప్పాడు. "ఎవరి కర్మవారిది, వారి కర్మమునకు మన మేమి చేయగలము! అది వారి పూర్వజన్మ కర్మఫలము. దైవకృప ఎట్లుండిన అట్లు జరుగును" అంటాడు వేమన.

## సంఘసంస్కర్తగా సామాజిక దృక్పథాన్ని కలిగిన కవి వేమన :

వేమన సమాజాభ్యుదయాన్ని ఆకాంక్షించాడు. వేమన జీవితంలోని వివిధ పార్శ్వాలను బాగా పరిశీలించాడు. జీవితంలోని ముఖ్య సంఘటనల్ని సమాజంలోని బలహీనతల్ని చిత్తుశుద్ధితో, సాహసంతో వివరిచాడు. నిజాయితి, వివేకం, సత్యం వీటినుంచే, సామాజిక చైతన్యం జనిస్తుందని వేమన పద్యాల సారాంశం.

"ఉర్వివారికెల్ల నొక్కికంచము చెట్టి
పొత్తు గుడిపి కులము పొలయ జేసి
తలను చెయ్యి బెట్టి తగనమ్మ జెప్పరా
"కులము కన్నుమి గులగుణమె ప్రధానంబు"
మాలవాని నేల మరిమరి నిందింప
బడలనున్న మాంస మొకటిగాదె
వానిలోన వెలుగు వానికులంబేది"
"మాట తిరుగువాడు మాలగాక"

ఈ విధంగా వర్ణ వ్యవస్థపైనా, అస్పృశ్యత పైనా మొట్ట మొదటగా పద్యాస్త్రం వదిలివాడు వేమన. మానవుల మధ్య బేధాలను శాశ్వతం చేసే కులపు గోడల్ని కూల ద్రొయ్యాలన్నది వేమన వేదం. సంసారంలో విశృంఖ లత్వం పనికిరాదు. సంఘానికి కట్టుబాటు అవసరమే విటజీవితం హానికరమని భోదించాడు. అజ్ఞానం వల్లనే మానవుడు హేతువాదాన్ని వదిలి, గానుగెద్దులా జీవి స్తున్నాడనీ, ప్రజల అజ్ఞానాన్ని మతబోధకులు, ప్రచార కులూ, గురువులూ స్వార్థానికి వాడుకుంటున్నారనీ వేమన తెగేసి చెప్పాడు."కట్ట మంచి రామలింగారెడ్డి వేమనని కారణ విమర్శన శక్తికి పట్టాభిషేకము చేసిన మహాత్ముడుగా" పేర్కొన్నాడు.

"పిండములను జేసి పితరుల దలపోసి
కాకులకును బెట్టు గాడ్డెలార
పియ్యిది నెడుకాకి పితురు డెట్లా యెరా"

అంటూ వేడిగా, వాడిగా నిలదీస్తాడు. ముహూర్తాలు, జాతకాలూ మొదలైనవి. మానవుడ్ని బలహీనపరుస్తాయి. చేతకాని వాడ్ని చేసి నిరాశ పరిచి ధు:ఖితుడ్ని చేస్తాయి. అంటూ సమాజాన్ని ప్రశ్నించాడు.

వేమన జీవిత సత్యాలు గురించి చెబుతూ మానవ స్వభావాన్ని, మానసిక ప్రవృత్తుల్ని, జీవన విధానాల్లోని మంచి చెడుల్ని లోతుగా పరీక్షించి పద్యాల ద్వారా మన మెదడుకి మేత నందిస్తాడు. జీవితంపై అవగాహన కలిగిస్తాడు. మత గ్రంథాలు, మతాధికారులు, మహార్షులు, సరళంగా చెప్పలేని జీవితపు పోకడల్నీ, సత్యాల్నీ నిష్కర్షగా, స్పష్టంగా వివరించి చెప్పిన మహా కవి వేమన.

"పుత్తడి గలవాని పుండు బాధైనను
వసుధలోక చాలవార్త కెక్కు
పేదవాని యింటి పెండ్లైను యెరుగరు"
విశ్వదాభిరామ వినరావేమ!

అంటూ నేటి సామాజిక వ్యవస్థని, ధన సామ్యవ్యవస్థని సైతం పట్టి చూపే పద్యం ఇది. వేమన మానవులంతా పైకి ఒకటిలాగానే కనిపిస్తారు. కాని వాళ్ళ చేష్టల్ని బట్టి, స్వభావాన్ని బట్టి మంచివాడా - చెడ్డవాడ అన్నది చక్కటి పద్యం ద్వారా తెలియజేశాడు.

"ఉప్పు కప్పురంబు నొక్కపోలిక నుండు
చూడు జూడ రుచుల జాడవేరు
పురుషులందు పుణ్యపురుషులు వేరయ "
విశ్వదాభిరామ వినురావేమ!

వేమన సమసమాజాన్ని కోరుకుంటున్న వేమన ఆ కాలంలో స్త్రీలకు, శూద్రలకు వేదాధికారం లేకపోవడాన్ని తప్పుపట్టాడు. తన దృష్టిలో వేదవిద్యలు వేశ్యలు పురాణాలు జబ్బులు, తల్లి శూద్రురాలైతే తాను బ్రహ్మణుడెట్లవుతాడని నిరసించాడు. వేద సమానంగా విప్రులతో పారయణం చేయ్యబడే రామయణాన్ని బోయ కులానికి చెందిన వాల్మీకి రచించాడు కదా అందుకే "కులము ఘనముగాదు గుణమే ఘనంబరా" అన్నాడు. సంఘంలో ఆధిపత్యాన్ని నిరూపించుకోవడానికి బ్రహ్మణులు చేసే ప్రయత్నాన్ని తన పద్యాల ద్వారా నిరసించాడు.

"ద్విజవరుండు చెడ్డ దిక్కు లేకయె భూమి
మనజులెల్ల చెడుదురనుట కేమి
కాలగతులు మార కలియు ధర్మము మార"

అనీ బ్రహ్మణులు లేనందువల్ల వచ్చే నష్టమేమీ లేదన్నాడు. ఈ అగ్రవర్ణ వ్యవస్థ మరాలని, ఒకే కులంలో ప్రపంచంనడవరాదని చాటాడు. కులతత్వాన్ని నిరసించిన సామాజికదృక్పథం గల కవి వేమన. వేమనబాట శతక కవులకు మార్గదర్శకమయింది. మానవుడు సంఘజీవి అతడు సంఘంలో గౌరవంగా జీవించాలంటే తన కర్తవ్యాన్ని పాలిస్తూ మన్ననలనులను అందుకోవాలంటే నీతివంతమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలి అంటాడు. వేమన అందకే సమాజానికి అడుగడుగున నీతి బోధ చేస్తూ సామాజిక దృక్పథాన్ని చాటుకున్నాడు.

"చంపదగినయట్టి శత్రువు తన చేత
చిక్కెనేని కీడు చేయరాదు
పొసగమేలు జేసి పొమ్మనుటే చాలు
విశ్వదాభిరామ వినరవేమ!

అంటూ మానవత్వాన్ని చూపించాడు. తనను ఆశ్రయించిన వారికి తగిన న్యాయం చేయడం వేమననీతి. గురువు యొక్క గొప్పతనాన్ని చెప్పుతూ సమాజంలో జనులను మేల్కొలపగలిగేది గురువు. గరువు స్థానం చాలా ఉన్నతమైంది. అత్యంత గౌరవాదరాభిమానాలు పొంద దగింది. గురువు సాయం లేకుండా బ్రహ్మజ్ఞానం లభించదు. గరువు యొక్క గొప్పతనాన్ని గురించి చెప్పిన ప్రజాకవి వేమన!

గురుని శిక్షలేక గరుతెట్లు గల్గునో
అజునికైన వాని యబ్బకైన
తాళపు చెవిలేక తలుపెట్టువాడునో"
విశ్వదాభిరామ వినురవేమ !

అంటూ గురువు యొక్క గొప్పదనాన్ని వివరిస్తాడు,

"విత్తంబు గురువు
విశ్వంబునకునెల్ల" అనడంలో ఈ లోకమంతటికీ జ్ఞానబోధ చేసే సామర్థ్యం గురువుకున్నదని తెలియ జేశారు. గురుశిష్య సంబంధాన్ని జీవాత్మ పరమాత్మ వలె ఉండవలెనని గొప్పంగా చెప్పాడు. ఆదర్శ గురువు యొక్క గుణాన్ని కస్తూరి అన్నాడు. గొప్పగురువుల గురించి ఈ విధంగా కీర్తించే వేమన ప్రవర్తన సరిలేని గురువులను క్షమించాలేదు. అతని కాలానికి గురువుస్థానం కొంత దిగజారిన మాట వాస్తవమే అలాంటి గురువులను తన దైన శైలిలో నిందించాడు.

రైతు కుటుంబంలో పుట్టిన వేమన శ్రమ గురించి బాగా తెలిసినవాడు. అతని దృష్టిలో శ్రమ దైవము. "పాటు లేని మగడ కూటి చేటు" అని పని చెయ్యని వాడు భుజింతగనివాడు. అన్నది అతని సిద్ధాంతం. చెమట కారినట్టు శ్రమ చేసిన లభించిన ఫలితాన్ని అనుభవించాలే గాని ఇతరుల నుండి లభించిన ధనంతో సౌఖ్యాలను అనుభవించడం తగదన్నాడు.

చెమటకారునట్లు శ్రమ జేసి దేహంబు
గడనసేసి కూడు గుడువవలయు
తల్లిదండ్రి సొమ్ము తాదింట కారాదు
విశ్వదాభి రామ వినుర వేమ!

అని శ్రమ యొక్క ఔనత్యాన్ని ధర్మసమ్మతముగాని తల్లిదండ్రుల నుండి లభించిన సొమ్ము అనుభవించడం ఉత్తములు చేసే పనికాదు అంటాడు. వారసత్వపు హక్కును కూడా నిరాకరించిన మొట్ట మొదటి కవి వేమన.

వేమన సమాజమనే మేడిపండు పొట్టవిచ్చి పురుగుల్ని చూపించాడు. సమాజంలోని అన్యాయాలకు దుర్మార్గాలకు కారణాలను అన్వేషించి తన పద్యాలు ద్వారా తెలియ జేశాడు. సామాజిక, ఆర్థిక, సంస్కృతిక రంగాలలో

విచ్చుకున్న ఎగుడు దిగుళ్ళు, దొంగభక్తి, డాంబిక జీవితం, కులాధిపత్యం, విగ్రహారాధన, కర్మ కాండలు మొదలైన అనేక సామాజిక రుగ్మగతలపై వేమన కవిత్వాన్ని ఆయుధంగా ప్రయోగించాడు.

**ముగింపు :**

వేమన పద్యాలు లోక నీతులు, సామాజిక , చైతన్యం వేమన పద్యాల లక్షణం. వేమన స్పృశించని అంశంలేదు. సమాజంలోని అన్ని సమస్యలు భిన్న కోణాల్లోంచి దర్శించి ఆదర్శన వైశిష్ట్యాన్ని వేమన పద్యాలలో ప్రదర్శించాడు. కుటుంబ వ్యవస్థలోని లొటు పాట్లు మతం పేరులో జరుగుతున్న దోపిడిలు, విగ్రహారాధనకు నిరసించాడు. కనిపించిన ప్రతి సామాజిక అస్థవ్యస్థత మీద వేమన తన కలంతో ఖండించాడు.

పద్యాలన్నీ ఆటవేలది చంధస్సులో చెప్పాడు. ఎంతో లోతైన భావాన్ని కూడా సరళమైన భాషలో చక్కటి ఉదాహరణలతో హృదయాలకు హత్తుకునేల చెప్పాడు. మేమన సాధారణంగా మొదటి రెండు పాదాల్లో నీతిని ప్రతిపాదించాడు. మూడోపాదంలో దానికి తగిన సామ్యం చూపిస్తాడు. విధంగా వేమన తన పద్యాలల్లో సామాజిక దృక్పథాన్ని తెలుసుకోవచ్చు.

**ఆధార గ్రంథాలు :**

1. వేమన శతకం - యోగి వేమన.
2. తెలుగు పెద్దలు - మల్లాది కృష్ణానంద్.

★★★

BHAVAVEENA
Vol. 22, Issue. 02, February 2025

భావవీణ

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# తెలుగులో స్త్రీవాద కథలు - సాహిత్య ధోరణులు

**- డా॥. కె. చిదానంద,** అతిథి ఉపన్యాసకులు, తెలుగు అధ్యయన శాఖ, బెంగళూరు విశ్వవిద్యాలయం, బెంగళూరు.

తెలుగు సాహిత్యంలో స్త్రీ జనాభ్యుదయం మొదట పురుషుల రచనల్లోనే కనిపిస్తుంది. సమాజంలో కష్ట నష్టాలు, ఆలోచనలు, అనుభవాలు, అనుమానాలు, ఇబ్బందులను సాహితీ ప్రపంచంలోకి తీసుకొనివచ్చి స్త్రీలలో ధైర్యం చైతన్యవంతం కావాలని తమ కథలలో ప్రబోధించారు.

స్త్రీలు పుట్టినప్పటి నుంచి చనిపోయేదాకా, ఈ సమాజంలో స్త్రీలు అనుభవిస్తున్న సామాజిక, ఆర్థిక రాజకీయంగా హింసా పూరితమైన అణచివేత, అవిద్య, సతీసహగమనం, వరకట్నం, శారీరకంగా, మానసికంగా నిర్బంధ వైధవ్యం పితృస్వామిక వ్యవస్థలో లింగ వివక్ష ద్వారా ఏర్పడిన లైంగిక, ఆర్థిక వేదన సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఒక ఎడతెగని సమస్యగా అనిపిస్తుంది.

ఆడవాళ్ళు సమాజంలో వేరుగా ఉండరు. మగవాళ్ళతో కలిసే జీవిస్తారు. ఆడవాళ్ళకి సమస్యలు మగవారి వల్ల వచ్చినా సమస్యల వల్ల ఏర్పడిన కష్టం కుటుంబంలోని మగవారికి కూడా ఏదో ఒక రూపంలో సోకుతుంది. కుటుంబాన్ని ఒక శరీరంగా భావిస్తే కుటుంబంలో ఆడ వాళ్ళకి వచ్చిన సమస్య శరీరంలోని ఒక భాగానికి వచ్చిన వ్యాధిగా అనుకోవాలి. శరీరంలో ఒక భాగం వ్యాధిగ్రస్తమైతే శరీరానికంతటికీ నష్టం కలుగుతుంది. కాబట్టి ఆడవారి వేదన వారిది మాత్రమే కాదు. కుటుంబమంతటిదీ అవుతుంది. తద్వారా సమాజమంతటిదీ అవుతుంది. ఈ సత్యాన్ని గుర్తించిన వారు ముందుగా మగవారే. ఆనాటికి ఆడవాళ్ళకి చదువుకొనేర ఆలోచించుకొనే అభిప్రాయం వ్యక్తం చేసే పరిస్థితి, అవకాశాలూ, సామాజికంగా లేకపోబట్టి మగవారే గుర్తించవల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాంటి వారిలో మార్క్స్, ఎంగిల్స్ లాంటి తత్త్వవేత్తలు ముందు వరుసలో నిలుస్తారు. కుటుంబంలో వ్యక్తిగత ఆస్థి, రాజ్యాంగాల పుట్టుక అనే గ్రంథంలో ఏంగిల్స్ కుటుంబ ఆవిర్భావాన్ని విశ్లేషిస్తూ కుటుంబ వ్యవస్థ గురించీ, దాని పునాదైన వివాహ వ్యవస్థ గురించి స్త్రీల స్థితి గురించీ కూడా చాలా శాస్త్రీయంగా వివరించారు.

## స్త్రీవాద కథలు :

తెలుగు సాహిత్యంలో స్త్రీల కథలు జీవన విధానం లోని అన్ని అంశాలను స్పృశించింది. అందువల్ల స్త్రీవాద భావజాలం ఉద్యమ రూపాన్ని దాల్చకముందే స్త్రీల సమస్యలు తెలుగు కథల వస్తువులయ్యాయి.

స్త్రీలు అనాదిగా ఎదుర్కొంటున్న సమస్యలు స్త్రీ అస్తిత్వానికే అడ్డుగోడలని గుర్తించి కొంతమంది స్త్రీవాదుల రచనల్లో చేయి తిరిగిన వారిలో ముప్పాళ్ళ రంగ నాయకమ్మ, ఓల్గా, ఆచంట శారదదేవి, కొండేపూడి నిర్మల, కుప్పిలి పద్మ, వాసిరెడ్డి సీతాదేవి, ఇల్లిందల సరస్వతీ దేవి, తెన్నేటి హేమంత మొదలైన రచయిత్రుల రచనల్లో స్త్రీల సమస్యల్ని ప్రధానంగా చిత్రించడం కన్పిస్తుంది. పురుషాధిపత్యం నుండి బయట పడాలను కొనే స్త్రీల మనస్తత్వాన్ని, బాధ్యతల పట్ల ఉండే తపనను కొమ్మూరి పద్మావతి, ఇల్లిందుల సరస్వతీదేవి మొదలైన రచయిత్రుల కథల్లో చూడవచ్చును.

ఓల్గా రాసిన కథల్లో 'భద్రత కథ' చాలా ప్రచారాన్ని పొందింది. ఈ కథలో ప్రధాన పాత్ర సుజాత. ప్రేమ ఇతర వ్యాపకాలతో 35 ఏండ్ల దాకా పెళ్లి చేసుకోకుండా కాలక్షేపం చేస్తుంటుంది. ఆ తర్వాత రాజారావు ఆమె జీవితంలోకి ప్రవేశిస్తాడు. అతని కప్పటికే భార్య, ఇద్దరు పిల్లలూ ఉన్నారు. అనాకారి భార్య ఉన్నప్పుడే పురుషుడు పరస్త్రీ వ్యామోహంలో పడతాడనుకున్న సుజాత అతన్ని పెళ్లి చేసుకుంటుంది. ఆ తర్వాత తెలుస్తుందామెకు. అతని భార్య ధనలక్ష్మి అనాకారి కాదని, చాలా అందగత్తె అని ఆశ్చర్యపడుతుంది. ఒక మగాడికి రెండో భార్యగా ఉండడంలోని క్షోభను అర్థం చేసుకొని ధనలక్ష్మితో చేయి కలుపుతుంది. ఇద్దరూ రాజారావును ఒంటరిగా వదిలేసి తమ జీవితాలకు తామే కర్తలం అనుకోవడం వల్ల వచ్చిన

భద్రతాభావంతో జీవితాన్ని సాగిస్తారు. ఇలా స్త్రీకి తన శరీరంలోని అవయవాలు తనకే పరాయి అయిపోయిన దుర్భరమైన స్థితిని ఎత్తిచూపుతాయి. ఓల్గా రాసిన మరొక కథ 'నోర్ముయ్'. ఈ కథళో ఆడపిల్లను మాట్లాడనివ్వక పోవడాన్ని ఎత్తిచూపింది. ముప్పాళ్ళ రంగనాయకమ్మ రచనల్లో స్త్రీలకు జరుగుతున్న అన్యాయాల పట్ల స్పష్టమైన అవగాహన, వాటిపై తిరుగుబాటు చేసే ధోరణి సంప్ర దాయాల్ని, మూఢ నమ్మకాల్ని ఎదిరించి తమ వ్యక్తిత్వాన్ని నిలుపుకోవాలన్న తపన, పురుషాధిపత్యాన్ని అడ్డుకొనే గుండె ధైర్యం రంగనాయకమ్మ రచించిన కథల్లో ఆర్త నాదం, మనిద్దరమే ఉందాం, విజయ మొదలైన కథల్లో చాలా స్పష్టంగా కన్పిస్తాయి. పి. సత్యవతి గారి మాఘ సూర్యకాంతి కథలు సెక్స్ జీవితానికి సమాజం విధించిన కట్టుబాట్లను ఎదిరించేవి. వరకట్నం ఇవ్వలేని స్థితిలో స్త్రీ కోల్పోయే జీవితాన్ని కళ్ళకు కట్టినట్టు చిత్రించింది. ఇంకొక కథలో స్త్రీకి ప్రత్యేకమైన గుర్తింపు ఎంత అవసరమో ప్రతిభావంతంగా చెప్పిన కథ "ఇల్లలకగానే" ఇందులో స్త్రీ కూతురిగా తల్లిగా, పక్కింటావిడగా మాత్రమే గుర్తింపు పొందడాన్ని ఈ కథలో శారద పాత్ర ద్వారా చెప్పిస్తుంది. అందువల్ల స్త్రీ తనకొక పేరుందని, అస్తిత్వం ఉందనే విషయాన్ని మర్చిపోతుంది. దాన్ని గుర్తించడమే ఇందు లోని ప్రధానాంశం.

పి. సత్యవతి ఎన్నో కథల్లో ప్రస్తుత సామాజిక పరిస్థితుల్లో స్త్రీలు ఎలాంటి మానసిక సంఘర్షణకు లోనవుతున్నారో ఎలాంటి అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారో, తమ జీవితాల్లో మార్పుని ఎందుకు ఆశిస్తున్నారో ఆమె చక్కగా విపులీకరించడమే కాకుండా మనల్ని ఆలోచింప చేస్తారు. ఆమె కథలు జీవం ఉట్టిపడేలా ఉంటాయి. "మాఘ సూర్యకాంతి"లో తల్లిపాత్ర అప్పటి వరకు భర్తనిగానీ, మరెవరినిగాని ఎదిరించి మాట్లాడి ఎరుగదు. కానీ కూతురి జీవితం నాశనం కావడం ఇష్టంలేక మొదటి సారిగా భర్తకు ఎదురుచెప్తుంది. అది కూడా చాలా సహజంగా, మృదువుగా అతనికి అర్థమయ్యే తీరులో. అలాగే కమల పెళ్ళికి ఇష్టపడక పోయినా తల్లిమాట విని తలవంచుతుంది. చివరికి భర్త రాక్షసత్వాన్ని ఎదిరించి అతన్ని విడిచిపెట్టడానికి నిర్ణయించుకుని తల్లి వత్తాసు కోరుతుంది. మామూలు మధ్య తరగతి కుటుంబంలో ఉండే కట్టుబాట్లు, బంధాలు, ఆచార వ్యవహారాల మధ్య పెరిగిన ఆ ఇద్దరు స్త్రీలకు అదే తొలి విజయం. అదే పెద్ద ముందడుగు. వారిలో ఈ తెగువ చాలా సహజంగా, పరిస్థితుల ప్రభావంతో ఉద్భవిస్తుంది. అందులో రచయిత్రి ప్రబోధం ఎక్కడా కనపడదు. కూతురిని కనే హక్కు ఉన్నప్పుడు ఆ కూతురి బాగుకోసం నిర్ణయాలు తీసుకునే హక్కు కూడా తల్లికి ఉండాలనే న్యాయాన్ని ఆమె తల్లి పాత్ర ద్వారా మనకు కళ్ళకు కట్టినట్టుగా చిత్రించడం సగటు స్త్రీ ఎలా ఎదగగలదో చూపిస్తుంది.

ఆచంట శారదాదేవి కథలు ప్రధానంగా మధ్యతరగతి స్త్రీల హృదయానుభూతులను తడిమి చూసే శారదాదేవి కొన్ని కథలలో గ్రామీణ జీవితాన్ని, కింది తరగతికి చెందిన జీవితపు లోతులనూ కూడా స్పృశిస్తారు. ఈమె కొన్ని కథలు స్త్రీల జీవితాలలోని అణచివేతను పదునుగా అదే సమయంలో సున్నితంగా చూపిస్తాయి. ఈ రెండు గుణా లనూ కలపటంలోనే కథకురాలిగా శారదాదేవి ప్రత్యేకత చెప్పవచ్చును.

"ఎప్పుడు విముక్తి" కథలో ఒక మధ్య తరగతి ఇల్లాలు తన ఇంట్లో పనిచేసే లక్ష్మినీ ఆమె కూతురు సీతనూ చూసి చలించిన ఆమె ఈ కథలో కనిపిస్తుంది. లక్ష్మి మొగుడు పగలంతా ఊరిలో తిరిగి సాయంత్రానికి తాగటానికి తయారవుతాడు. రోజా సినిమాలు షికార్లు తప్ప మరింకేమీ పట్టదు. వీళ్ళను పోషించాల్సింది లక్ష్మి. లక్ష్మి పాచి పట్లు చేస్తుంటే ఇంట్లో పనంతా పదేళ్ళ కూతురు సీత చేస్తుంది. కొన్నాళ్ళకు సీత పెద్దమనిషవు తుంది. ఇంట్లో తిండికి లేకపోయినా ఆ సంబరానికి యాభై రూపాయలు ఖర్చుపెట్టి గ్రామఫోను రికార్డు తెప్పించి పాటలు వాగించినందుకు యజమానురాలు బాధపడుతుంది. పెద్ద మనిషయిన మూడు నెలలలోనే సీతకు పెళ్లి చేస్తారు. తర్వాత సీతకు కడుపు, లక్ష్మి చచ్చిపోతుంది. పదమూడేళ్ళు నిండకుండానే సీత తల్లవటమే కాకుండా తండ్రినీ, అన్నను, మొగుడ్ని పోషించాల్సిన బాధ్యత నెత్తిమీద పడుతుంది.

కర్ణుడు కట్టిన అజ్ఞానం, మూర్ఖత్వం, సోమరితనం,

మూఢ నమ్మకాలు, మూర్ఖపు బ్రతుకు, ఆకలి, అలసట, అనారోగ్యం, బురదలోకి కూరుకుపోతున్న ఈ ప్రజలు ఎప్పుడు బయటపడేది ఎలా బయట పడేది అంటూ ఈ కథ ముగింపులో సరైన ప్రశ్నలు వేసే సాహసం కలుగుతుంది. ఆ మధ్య తరగతి ఇల్లాలికి. బహుశ ఆ జీవితం మారవలసిన జీవితం తనది కాకపోవటం వల్ల కావచ్చు.

మరో కథలో 'నిద్రలోని రాత్రి' కథలో భార్య కష్ట సుఖాలు బొత్తిగా పట్టించుకోని భర్త. ప్రతి విషయంలోనూ భార్యను కట్టడి చేసే భర్త. అతను అన్యాయంగా ప్రవర్తిస్తున్నాడని ఆమెకు తెలుసు. కానీ తనకు తెలుసుననే విషయం అతనికి తెలియనివ్వదు. రాత్రంతా నిద్రలేక వాడిన ముఖంతో కళ్ళతో ఉన్న భార్యను అలా ఉన్నావేమిటిని పరామర్శించటం అతనికి తెలియదు. తన కష్టం సుఖం చెప్పుకోవాలని ఆమెకీ తోచదు. ఎంతకూ అతనికనుగుణంగా మెలగటమే అప్పుడప్పుడూ నిద్రలేని రాత్రులనూ, ఆ ఆలోచనలనూ అనుభవించటం. వీరిని తన కళ్ళనీళ్ళు పెట్టుకోవటం తప్ప కోపమెరుగని కథ ఈమెవి.

ముప్పాళ్ళ రంగానాయకమ్మ కథల్లో స్త్రీలకు జరుగుతున్న అన్యాయాల పట్ల స్పష్టమైన అవగాహన, వాటిపై తిరుగుబాటు చేసే ధోరణి సంప్రదాయాల్ని మూఢ నమ్మకాల్ని ఎదిరించి తమ వ్యక్తిత్వాన్ని నిలుపుకోవాలన్న తపన, పురుషాధిపత్యాన్ని అడ్డుకొనే గుండె ధైర్యం రంగనాయకమ్మ రచించిన ఆర్తనాదం, మనిద్దరమే ఉందాం, విజయ మొదలైన కథల్లో స్పష్టంగా కన్పిస్తాయి.

కొండేపూడి నిర్మల శత్రుస్పర్శ కథ కూడా స్త్రీవాద దృక్పథానికి చెందిందే. ఇందులో స్త్రీల చరిత్ర, సమాజం, కుటుంబం, చట్టం ఆత్మీయ సంబంధాలనే భ్రమలో ముంచెత్తి స్త్రీని ఎన్ని రకాలుగా అణచివేస్తున్నాయో వాటిని బద్దలు కొట్టడం తన విధి అని, ప్రేమలో కన్పించే శత్రుస్పర్శలో లోపించిన మానవ సంబంధాల్ని ప్రశ్నించడం తన హక్కని అంటుంది రచయిత్రి.

కుప్పిలి పద్మ రాసిన కథలు 'మనసుకోదాయె', 'ముక్త' అనే రెండు కథల్లో పితృస్వామ్యం స్త్రీ స్వేచ్ఛ, ఇంటి చాకిరి, కుటుంబ హింస, జండర్ సమస్య మొదలైన విషయాలు వీటిలో చోటు చేసుకున్నాయి. స్త్రీ పురుష సంబంధాలు స్నేహపూర్వం ఉండాలని ఈ కథల ద్వారా చిత్రించారు రచయిత్రి.

వాస్తవ జీవితంలో తమకంటూ ఓ గుర్తు ఉండాలని ప్రబోధించిన కథలు వాసిరెడ్డి సీతాదేవి కథల్లో ఆధునిక స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలకు, పెళ్ళి విషయంలో ఉన్న సంప్రదాయకమైన ఆలోచనలే కారణాలు అన్న భావాన్ని వ్యక్తం చేసే కథలు. ఇంకా తెన్నేటి హేమలత స్త్రీలు ఎదుర్కొంటున్న లైంగిక కట్టుబాట్లను ఎదిరించే రచనలు చేశారు.

**ముగింపు :**

స్త్రీవాద ధోరణి కథల్లో సుసంపన్నంగా కన్పిస్తుంది. ఆడపిల్లల పెంపకంలోని వివక్ష, ఉద్యోగినులు ఎదుర్కొనే సమస్యలు, ఒంటరి స్త్రీ జీవితం, స్త్రీల ఆర్థిక స్థితిగతులు, శీలరక్షణకిచ్చే ప్రాధాన్యం మాతృత్వం భార్యాభర్తల మధ్య ఉన్న సంబంధాలు, గ్రామీణ స్త్రీ జీవితంలోని సమస్యలు మనకు స్త్రీ రచయిత్రులు కళ్ళకు కట్టినట్లు చిత్రించారు.

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగు కథ 1995 - పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.
2. ప్రయోగం - ఓల్గా.
3. రూపాంతరం జ్వవిత కథలు - జ్వవిత.
4. స్త్రీవాద సాహిత్యం ఒక పరిశీలన - డాక్టర్ నళిని.
5. తెలుగు కథ - డి. రామలింగం.

★★★

# Do We Need More Reforms in Administration of Criminal Justice System?

- ***Dr. P. K. V. S. Rama Rao*****,** Associate Professor, Christ University, Bangalore.

Criminal justice system is a social institution, which controls criminal activities thereby protecting the citizens from criminals. This is being done within limits prescribed by the procedural law. It is a complex process wherein the institution has to deal with conflicting issues and interests. The system is not designed to achieve a single goal. It has to protect the innocent persons from the arbitrary exercise of power by the authorities responsible with the criminal justice administration. It affords protection even to suspects of crime from arbitrary and inhuman treatment. The interest of the society should not be a casualty while dealing with the conflicting interests. In order to balance these interests the system developed institutions, processes, rules and values.

State has to ensure an atmosphere conducive to the exercise of freedom by individuals and is under an obligation to control violation of the freedom of one person by another. The criminal justice system of the State tries to achieve this objective by creating institutions and laying down practices, to regulate criminal behaviour. The system not only controls deviant behaviour but also ensure justness in that process.

All countries maintain criminal justice system, which reflects their cherished values. It is often said that the criminal justice administration prevalent in a society is the yardstick of the level of civilization, which it reached. To ensure security and peace to the citizens, which are the bounden duty of the government, an effective mechanism for the administration of criminal justice is inevitable.

A benevolent approach towards the accused is taken from the beginning of the investigation to the judgment of the case; while inquisitorial is inquiry centred because, the proceedings are strictly objective and procedure oriented with less discretion to the trial judge.

The English accusatorial system followed the Anglo-Saxon laws while the inquisitorial method derived their procedural laws from Roman law. The procedure used by the Anglo-Saxon adversary system and the continental inquisitorial systems are differing in scope and purpose. However, in general, both systems share the same goal for criminal process and procedure, to ensure procedural fairness by balancing the rights of the individual against the interest of the society as a whole. Though the end, which envisaged by both systems is one and the same the means they adopted are different.

**Adversary System :**

In common law system, an adversarial approach is used to investigate and adjudicate guilt or innocence. English procedure was for centuries organized on the principle that counsel at trial should not represent a person accused of having committed a serious crime. Though therewere complaints from the defendants, the judges never allowed the accused to be represented by another person. Hence, during the

sixteenth and seventeenth centuries, the criminal trial was a lawyer free contest between the accuser and the accused.

The adversary system has five main features, viz., conflict resolution, relatively passive and neutral role of the judge, active role of the counsels for each litigant, obligation of the accuser to establish the complaint beyond reasonable doubt and separate agency for investigation. These main features are the main differences between two systems.

***a. Conflict Resolution System***

The adversarial system is a conflict resolution mechanism. The principal actors of this system are two opposing parties, the accused and the prosecution, and an impartial umpire, the judge. Both litigants bring their dispute before the court. After hearing both sides the court resolves the dispute and the results are accepted.

***b. Passive Role of the Judges***

It is the pre-requisite of criminal proceeding that the judge should be impartial. This requirement has two elements: first, that the judge be free from personal involvement in or bias towards the case at issue, and secondly that they be institutionally impartial. The adversarial system places decision-making authority in the hands of neutral decision makers. The judge ascertains the applicable law and the jury determines the facts. In India, both law and fact will be analyzed and interpreted by the judiciary.

The system presupposes that the duty of the judge is to hear and determine the issues raised by the parties. It never expected the judge to conduct an investigation or an examination on behalf of the society. In Australia, generally, the judge has no power to call witness without the permission of the party or to direct the prosecution to call a witness. This is maintained just to promote the impartiality of the judge. Moreover the judge may not know the possible implications of calling a witness, since he does not take part in the investigation of the case.

The Indian criminal justice system clearly shows that the judge is not a spectator and a mere recording machine. But, he must show active interest by participating in the trial to find out truth and administer justice with fairness and impartiality. Courts administering justice cannot turn a blind eye to vexatious or oppressive conduct that has occurred in relation to the proceedings. However, while doing so he should not descend into the arena and should not give an impression that he assumed the **role** of the prosecutor. In Ramchander v. State of Haryana.

It is the duty of a judge to discover the truth and for that purpose he may any question, in any form, at any time, of any witness or of the parties, about any fact, relevant or irrelevant. But, this he must do, without unduly trespassing upon the functions of the public prosecutor and the defence counsel, without any hint of partnership and without appearing to frighten or bully witnesses. He must take the prosecution and the defence with him. The court, the prosecution and the defence must work as a team whose goal is justice, a team whose captain is the judge. The judge like the conductor of a choir must by force ofpersonality induce his team to work in harmony, subdue the raucous, encourage the timid, conspire with young, flatter the old.

***c. Competing Counsels***

During the last quarter of the eighteenth cen-

tury, the altercation trialwas replaced by a style of proceeding, the adversary criminal trial. The system developed into a lawyer dominated process. The Lawyers for the prosecution and defence assumed commanding roles at trial. Both counsels are conducting the trial by adducing facts examining and cross examining witnesses and raising matters of law. In the adversary system, counsels bear the burden of actively prosecuting client's cases before the judiciary. Counsels are to submit their case and to disprove the opponent's case. In fact, it is a legal battle between two interests and the contest focuses largely not on real evidence but on witnesses who testified in open court.

Using its investigative resources, and employing a competent prosecutor to prosecute the accused, who will appoint an equally competent lawyer to defend the prosecution case. Public has more confidence in the lawyers. The assumption is that, truth will emerge from the powerful statements of both sides on the question. Both parties aim is to win and winning will give the lawyer an image. Lawyer is expected to save the client by any means, legal and necessary.

### *d. Presumption of Innocence*

The presumption of innocence is one of the main safeguards offered to thesuspect/accused in the criminal justice system. Good men everywhere praise the presumption of innocence, and both accusatorial and inquisitorial system incorporates this principle. This doctrine contains two elements: one is high standard of proof and the second is the burden of the prosecution to prove the case. This principle comes from the maxim *nullapoena sine culpa* no man should be punished unless he is guilty.

It is fundamental to the adversary trial that the prosecution must prove its case beyond the shadow of doubt. Though these are attempts to take care, that miscarriage of justice does not take place by convicting innocent persons. The law relating to criminal procedure controls how the guilt of the accused is to be proved. In the accusatorial system, the object of trial is not to establish the truth but to verify whether there is sufficient evidence to establish that the accused is guilty of the offence. Hence, the trial is the quality control mechanism, which ensures that only the demonstrably guilty are convicted and punished.

As far as the common law is concerned, this is one of the valuable rights guaranteed to the accused. The burden of proof is described as the 'golden thread', which ran throughout criminal law. It was further observed that the principle that the prosecution must prove the guilt of the accused is part of the common law of England and no attempt to whittle it down can be entertained.

### *e. Investigation*

Investigation refers as pre-trial stage, which includes information to the police, arrest, search and seizure, interrogation of the accused and filing of final report. It is the initiation of criminal proceedings wherein the case is prepared for starting criminal trial before a judicial tribunal. Here the police enjoy wide discretion in prosecuting the offender. The entire investigation in the adversary system is being conducted by the police without judicial supervision. In the cases of indictable offences in England and cognizable offences in India, police conduct investigation, decide whether to prosecute and often conduct the prosecution itself in the trial court. The

police in India enjoy ample freedom to decide whether to prosecute the offender depending on the availability of the evidence against him.

Similarly, in India police have enough power to conduct further investigation also. Even after taking cognizance of the offence by the magistrate it is permissible to conduct further investigation.[56] In State of Andhra Pradesh v. A.S.Peter court stated that, the law does not mandate taking prior permission from the magistrate for further investigation. More over conducting further investigation even after filing the charge sheet is the statutory right of the police.

**Inquisitorial System: Characteristic Features :**

In inquisitorial system the investigating magistrate, juged'instruction, with a view to find out the truth, conducts the inquiry. The judicial officer is actively involved in the process of investigation. The whole investigation is an official inquiry to find out truth of the case. The philosophy of this system is that the people of the State, represented by its public institutions are the only group competent to search for truth and to make a just disposal of the case. The result of the official inquiry, in this system, is considered as true and the trial is conducted on this inquiry report, the 'dossier'.

***a. Active role of the judiciary***

In the continental system the State personified in the judiciary, takes an active role in pursuing State policies. Here the judiciary has an investigatory function. The judicial officer has to supervise the investigation and actively involve in the preparation of the 'dossier'. In the courtroom, the judge plays the role of both prosecutor and the decision maker. In this system, the juged'instruction continued to be their central.

